ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
17-7-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 168 పేజీలు: 10+4 వెల: 6.50

రేపు మళ్లీ తెరవనున్న పూరీ 'రత్న భండార్' 5లో

కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. నలుగురు జవాన్లు మృతి

# పంటల బీమాకు కమిటీ

ముగ్గురు సభ్యులతో ఏర్పాటు

22 నుంచి అసెంబ్లీ సమావేశాలు

ల్యాండ్ టైటిలింగ్ విధానం రద్దు

ధాన్యం బకాయిల చెల్లింపులకు రెండువేల కోట్ల రుణం

ఆగస్టులో 100 అన్నక్యాంటీన్లు ప్రారంభం

కేబినెట్ సమావేశంలో నిర్ణయాలు


మంగళవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశం

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పంటల బీమా పథకం అమలుకు ముగ్గురుతో కమిటీ వేస్తున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు.ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల22 నుంచి ఐదురోజుల పాటు నిర్వహిస్తామని తెలిపారు.వివిధ సంక్షేమ పథకాల కోసం ఏటా రూ.35వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు.ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని మంత్రిమండలిలో చర్చించి ఆమోదిస్తాం,తరువాత అసెంబ్లీలో ప్రవేశపెడతామన్నారు. మంత్రిమండలి సమావేశంలో ఈ అంశాలపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఏపీ మంత్రివర్గ సమావేశం సీఎం నారా చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలోని కేబినేట్ సమావేశ ప్రాంగణంలో జరిగింది.ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు బిల్లుకు మంత్రిమండలి సమావేశం ఆమోదం తెలిపింది.పేదల భూములను పెత్తందారులకు అప్పగించేందుకు ఈ యాక్ట్‌ద్వారా పన్నాగం పన్నారన్నారని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇదొక దుర్మార్గమైన చర్య అన్నారు. సమగ్ర భూమి సర్వే అనంతరం ఇచ్చిన భూమి హక్కు పత్రంపై అప్పటి సీఎం బొమ్మలు వేసారని. రాజముద్ర కన్పించకుండా జాగ్రత్త పడ్డారన్నారు.ఈ పత్రాలు చూస్తే హక్కు దారులకు తమ ల్యాండ్స్ వారివి కావన్నట్లుగా వ్యవహరించారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దును చేస్తున్నామన్నారు.దీంతో పాటు జరిగిన ల్యాండ్ సర్వేను రద్దు చేస్తున్నామని వివరించారు.గత ప్రభుత్వంలో ఇసుక విధానంలో భారీ దోపిడి జరిగిందన్నారు.ఈ విధానాన్ని తమ ప్రభుత్వం రద్దు చేసి, కచ్చితమైన మార్గదర్శకాలతో ఉచితం ఇసుకను అందిస్తున్నా మన్నారు. సీఎం చంద్రబాబు ప్రతిపాదించిన కొత్త ఇసుక విధానానికి మంత్రి మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందన్నారు. నూతన ఇసుకవిధానాలపై త్వరలో విధివిధానాలను రూపొందించ >>2


మంగళవారం అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి నారా లోకేష్

## పాత రీయింబర్స్‌మెంట్ అమలుకు చర్యలు

విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన మంత్రి లోకేష్

**అమరావతి, జూలై 16, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కళాశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు విద్యాదీవెన, వసతి దీవెన స్థానంలో పాతరీయింబర్స్‌మెంట్ విధానాన్ని అమలు చేసేందుకు అవసరమైన విధి,విధానాలను రూపొందించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్నతవిద్య పరిధిలో నెలకొన్న సమస్యలపై మంత్రి లోకేష్ మంగళవారం అధికారులతో సమీక్ష జరిపారు. ఈసందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడారు. 'విద్యాదీవెన', 'వసతి దీవెన'కు సంబంధించి గత ప్రభుత్వం రూ.3,480 కోట్ల బకాయిలు పెట్టటంతో విద్యార్థుల సర్టిఫికెట్లు ఆయావిద్యాసంస్థల్లో నిలిచిపోయాయని అన్నారు. గత ప్రభుత్వ అనాలోచిత విధానాల కారణంగా విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా తయారైందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కళాశాలల్లో డ్రగ్స్‌ను నిరోధించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిందిగా మంత్రి ఆదేశించారు. ఇందు కోసం ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్ల నియామకం అంశాన్ని పరిశీలించాలని అన్నారు. అదేవిధంగా, డ్రగ్స్ నిరోధంపై విద్యార్థులను చైతన్యం చేసేందుకు స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 3,220 లెక్చరర్ పోస్టుల భర్తీకి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చిం >>2

## రాష్ట్ర ప్రకృతి వ్యవసాయం ప్రపంచదేశాలకు ఆదర్శం

మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ, జూలై16, ప్రభాతవార్త ప్రతి నిధి:** రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాన్ని అమలుచేసేందుకు ఉత్సాహం చూపుతున్నా ఇండోనేషియా, శ్రీలంక జాంబియా, రూవాండ దేశాలకు ఛాంపియన్ రైతులను పంపించి తద్వారా సాంకేతిక మద్దతును సమకూర్చేందుకు ఆర్‌వైఎస్ఎస్ సంసిద్ధం అవుతోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. 45 దేశాల ప్రతినిధులు రాష్ట్రంలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను పరిశీలించడం గర్వకారణం అని అన్నారు. ప్రకృతి వ్యవసాయంలో నిగూడమై ఉన్న సైన్స్‌ను అర్థం చేసుకొనేందుకు వివిధ దేశాల ప్రతినిధులు రాష్ట్రంలో పర్యటించారని, ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

దేశంలోనే మొదటి సారిగా ఎపిసిఎన్ఎఫ్ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ష్టాత్మక గుల్బెంకియన్ ప్రైజ్ ఫర్ హ్యూమానిటీ అవార్డు అందుకొని పోర్చుగల్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చిన రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ప్రభుత్వ సలహాదారులు టి.విజయ్ కుమార్ రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్ మంత్రి అచ్చెన్నాయుడుని మంగళవారం అమరావతిలో మర్యాద పూర్వకంగా కలిశారు.

## అత్యాచార కేసులలో దోషులపై కఠిన చర్యలు

ఎంతటివారైనా వదిలేది లేదు..

అరాచక శక్తులకు అండగా నిలిచిన గత ప్రభుత్వం

రాష్ట్ర హోంమంత్రి అనిత హెచ్చరిక

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆడపిల్లల పట్ల అనుచితంగా ప్రవర్తించే వారు పట్టుబడితే వదిలిపెట్టమని,వారికి అదే చివరిరోజు అయ్యేలా కఠిన చర్యలు తీసుకుంటామని హోం మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. మహిళలపై అత్యాచారం కేసుల్లో నిందితులు ఎంతటి వారైనా చర్యలు తప్పవని అన్నారు. ఆమె విలేకరులతో మాట్లాడారు. 'గంజాయి, మద్యం మత్తులో ఆడబిడ్డలపై అత్యాచారాలకు పాల్పడుతున్నారు. నేరాలు చేస్తున్నారు. రోడ్లపై పడుతున్నారు. ఎన్నిసార్లు చెప్పినా వినడంలేదు. ఒక్కొక్కరూ ఉన్మాదుల్లా మారారు. గత ఐదేళ్లలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆకతాయిలను, అరాచక శక్తులకు అండగా నిలిచిందన్నారు. గంజాయి వంటి వాటిని విపరీతంగా ప్రోత్సహించిందన్నారు. దేశంలో ఎక్కడ మాదకద్రవ్యాలు పట్టుబడిన మూలాలు మన రాష్ట్రంలో దొరికేవన్నారు. అటువంటి పరిస్థితుల్లో రాష్ట్రం ఉండేదన్నారు.ఆ ప్రభుత్వం వ్యవస్థను భ్రష్టు పట్టించడమే ఇందుకు ప్రధాన కారణం. అసాంఘిక శక్తులందరినీ హెచ్చరిస్తున్నా. ఎక్కడ నేరం జరిగిన వదిలిపెట్టం. అవి అలవాటైనవాళ్లు మానుకోండి. మత్తు వదిలించుకోండి. లేకపోతే షాక్ ట్రీట్‌మెంట్ ఇస్తా' అని చంద్రబాబు హెచ్చరించారు. ముచ్చుమర్రి బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు, విజయనగరం చిన్నారి కుటుంబానికి రూ.5 లక్షలు ప్రభుత్వం నుంచి పరిహారం అందిస్తామని చెప్పారు. ఈ కేసుల విచారణకు స్పెషల్ కోర్టు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 'నంద్యాల జిల్లా ముచ్చుమర్రిలో బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనలో ఇప్పటికే ముగ్గురు మైనర్లు అరెస్టయ్యారు. మృతదేహం ఆచూకీ కనుగొనేందుకు ఎన్‌డీఆర్ఎఫ్, పోలీసులతో గాలింపు చర్యలు చేపట్టాం. నిందితులు రోజుకో >>2




మంగళవారంన్యూఢిల్లీలో కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

## హస్తినలో ముఖ్యమంత్రి

**విజయవాడ,జూలై 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ చేరుకున్నారు. మంగళవారం రాత్రి కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయ్యారు. రాష్ట్ర సమస్యలపై ఆయనతో చర్చించారు. రాష్ట్రానికి చాలా అవస రాలు ఉన్నాయని స్పష్టం చేశారు. కేంద్రం సహకారం ఎంతో ముఖ్యమని, కేంద్రం అండతో అన్నిసాకారం చేస్తామని పేర్కొన్నారు. అంతకుముందు, ఏపీ క్యాబినెట్ భేటీఅనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. >>2


స్పీకర్ అయ్యన్నపాత్రుడుని కలిసిన శాసనమండలి సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్

## కౌన్సిల్ సెక్రటరీ జనరల్‌గా సూర్యదేవర ప్రసన్న కుమార్

**విజయవాడ,.జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సెక్రటరీ జనరల్‌గా సూర్యదేవర ప్రసన్నకుమార్‌ను నియమిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. కాంట్రాక్ట్ ప్రాతిపదికన >>2

## ప్రజలను భయపెట్టిన గత ప్రభుత్వం

నీతిఆయోగ్ చట్టానికి, లాండ్ టైటిలింగ్ చట్టానికి సంబంధంలేదు

ఆ చట్టం రద్దు చేయడం సబబే: మంత్రి పార్థసారథి




**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా గత ప్రభుత్వం అనేక చట్టాలను అమలు చేసిందని ఏపీ సమాచార,పౌరసంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు.నీతి ఆయోగ్ ప్రతిపాదించిన చట్టానికి,గత ప్రభుత్వం తీసుకుని వచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టానికి సంబంధంలేదని స్పష్టం చేసారు. మంగళవారం మధ్యాహ్నం ఐఅండ్‌పీఆర్ సమావేశ ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై పలు సందేహాలున్నాయన్నారు.గత ప్రభుత్వం ఎవరితోను చర్చించకుండానే, హడా విడిగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకుని వచ్చిందన్నారు.ఈ చట్టంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురైందన్నారు.తమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధ్యతలను స్వీకరించిన రోజునే ఈ యాక్ట్‌ను రద్దు చేసారన్నారు,ఈ యాక్ట్‌లో భూమి టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారిగా ఎవరినైనా నియమించవచ్చనే అంశం దారుణమన్నారు. అధికారిని నియమిస్తారా? నామినేటెడ్ వ్యక్తిని నియమిస్తారా అనేది స్పష్టత లేదన్నారు. ఈ టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరు అపరిమిత అధికారాలు ఇవ్వడం, ఆయన తీసుకున్న నిర్ణయమే అంతిమం అన్నారు. పాత ఇసుక విధానం రద్దు అయిందన్నారు.వీటితో పాటు పలు ఒప్పందాలు కూడా రద్దవుతాయన్నారు. ఈ రోజున మంత్రివర్గ సమావేశంలో ఈ యాక్ట్ రద్దును ఆమోదించడం జరిగిందన్నారు. ఆడపిల్లలపై లైంగికదాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలుంటాయన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలపై చర్చించామన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో అనేక కీలకంశాలు ప్రస్తావనకు వస్తాయన్నారు.




మంగళవారం సూక్ష్మ చిన్న,మధ్యతరహాశాఖపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

## చిన్న పరిశ్రమల పురోగతికి చర్యలు: మంత్రి శ్రీనివాస్

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** సూక్ష్మ చిన్న,మధ్యతరహా శాఖపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కీలక సమీక్షను నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ యంయస్‌యం ఈ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశాన్ని ఆదర్శ రాజేంద్రన్, వివిధ విభాగాల అధిపతులు >>2

## భారత్ ఆర్థికవృద్ధి 7 % ఐఎంఎఫ్ అంచనా



**న్యూఢిల్లీ,జులై 16:** అంతర్జాయతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)భారత్ ఆర్థికవృద్ధిని 2024-25 ఆర్థికసంవత్సరానికిగాను ఏడుశాతంగా ఉంటుందని అంచనావేసింది. అదేవిధంగా 2025-26 ఆర్థికసంవత్సరానికిగాను 6.5శాతం ఆర్థికవృద్ధి నమోదవుతుందని వెల్లడించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలపై నివేదిక విడుదలచేసిన ఐఎంఎఫ్ అంతకుముందు 6.8శాతం మాత్రమే వృద్ధిసాధిస్తుందని వెల్లడించిన అంచనాలను సవరించి ఏడుశాతం వరకూ పెరుగుతుందని తెలిపింది. ప్రైవేటురంగంలో వినియోగం పెరుగుతుండటం అందులోనే గ్రామీణుల్లో వ్యయసామర్థ్యం పెరగడంవల్లనే ఆర్థికవృద్ధికూడా పెరుగుతుందని వెల్లడించింది. ఏప్రిల్‌లో ఐఎంఎఫ్ భారత జీడిపి వృద్ధిని కూడా 6.5 శాతం నుంచి 6.8శాతంగా ఉంటుందని ఐఎంఎఫ్ తెలిపింది.2024 ఆర్థికసంవత్సరంలో జీడిపి 8.2శాతానికి పెరిగిందని, 2023లో నమోదయిన ఏడుశాతం కంటే గణనీయంగా వృద్ధి నమోదు చేసినట్లు విశ్లేషించింది. నాలుగోత్రైమాసికంలో 7.8శాతం వృద్ధినమోదుచేస్తుదన్న ఎన్ఎస్ఓ అంచనాలను సైతం అధిగమించి 8.2 శాతం నమోదుచేసిందని ఐఎంఎఫ్ వివరించింది. రిజర్వుబ్యాంకు ఆర్థికవృద్ధి >>2

## మరో ఐదురోజులు వర్ష సూచన

కృష్ణా జిల్లా కృత్తివెన్నులో అత్యధికంగా 65.75 మి.మీ వర్షపాతం

విజయవాడలో లోతట్టు ప్రాంతాలు జలమయం

19న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం



**విజయవాడ.జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:**బంగాళఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి.రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో రెండు రోజులుగా ముసురు వాతావరణం కొనసాగుతోంది. కృష్ణా, అనకాపల్లి, నంద్యాల, విజయనగరం, కర్నూలు, ఎన్టీఆర్, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, విశాఖపట్నం తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. అత్యధికంగా కృష్ణా జిల్లా కృత్తివెన్నులో 65.75 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. విజయవాడలో రోజంతా వర్షం కురవడంతో రహదారులపై వరదనీరు నిలిచింది. పలు కాలనీలు జలమయమయ్యాయి. మంగళవారం పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసాయి. ఈ నెల 19న పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో మరో అప్పపీడనం ఏర్పడే అవకాశముంది. దీని ప్రభావంతో రాబోయే ఐదు రోజుల్లో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి ఓ మోస్తారు, బుధవారం కోస్తా జిల్లాల్లో భారీవర్షాలకు అవకాశముందని తెలిపింది. గురు, శుక్రవా >>2



మంగళవారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో పాల్గొన్న డిప్యూటి సిఎం పవన్, అచ్చెన్నాయుడు

# పంటల బీమాకు కమిటీ

నున్నారు. ఉచిత ఇసుక మెకానిజం–2024 ఏర్పాటు అయ్యేంత వరకు ఉచిత పాలసీని అమలు చేయాలని మంత్రిమండలి నిర్ణయించింది, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు నిమిత్తం ఎన్సీడీసీ నుంచి రూ.3200కోట్లు రుణానికి వ్యవసాయ,సహకార కార్పొరేషన్‌కు ప్రభుత్వ గ్యారంటీకి మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. పౌర సరఫరాలశాఖ రూ.2వేల కోట్లు రుణానికి ప్రభుత్వ గ్యారంటీకి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. రబీ సీజన్‌లో కొనుగోలు చేసిన ధాన్యానికి బకాయిపడ్డ రైతుల కోసం రూ.1000కోట్లు చెల్లించిన విషయం సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. ప్రకృతి వ్యవసాయంలో అత్యంత ప్రతిష్టాత్మక గుల్బెంకియన్ అవార్డు రావడంపట్ల మంత్రివర్గ సమావేశం అభినందన తెలిపింది. టేబుల్ అజెండాగా మరికొన్ని అంశాలపైనా చర్చించారు. అధికారం లోకి వచ్చి నెల రోజులైన దృష్ట్యా పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నెల రోజుల పనితీరుపై చర్చించారు.ప్రభుత్వం పూర్తిగా లోటు బడ్జెట్‌లో ఉందని గ్రహించి మసులుకోవాలని మంత్రులకు కీలక సూచనలు చేసారు. హెచ్‌వోడిలతో సహా శాఖలకు సంబంధించిన అంశాలపై నెల,నెల సమీక్షలు చేపట్టాలని మంత్రులకు ఆదేశాలు జారీ చేసారు. తమ,తమ శాఖలకు చెందిన పరిస్థితిని ప్రజలకు వివరించాలని మంత్రులకు సూచించారు. మంత్రులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉం డాల్సిందేనని స్పష్టం చేసారు. సమావేశంలో పలు అంశాలను ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రస్తావించారు.కీలకంగా కాలుష్యం, తరుణ వ్యాధులు,పర్యావరణ పరిరక్షణ అంశాలపై ఆయన చేసిన పలు సూచనలతో సీఎం చంద్రబాబు,మంత్రిమండలి సహచరులు ఏకీభవించారు. మంత్రివర్గ సమావేశంలో ఏపీ అసెంబ్లీ సమావేశాలపై చర్చను నిర్వహించారు.ఈ నెల 22వ తేది నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు కేబినేట్ ఆమోదం తెలిపింది. మొత్తం 5 రోజులు పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే అవకాశంపై మంత్రిమండలి కీలకంగా చర్చించింది.ఈ సమావేశాల్లో తొలిరోజున గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.ఈ సమావేశాల్లోనే ప్రభుత్వం అమరావతి,పోలవరం, ఇంధనం, ఆర్థికశాఖ,రెవెన్యూ,సహజవనరులు తది తరశాలపై విడుదల చేసిన ఏడు శ్వేత పత్రాలపైనా అసెంబ్లీలో చర్చించాలని మంత్రి మండలి సమా వేశం నిర్ణయం తీసుకుంది.గత ప్రభుత్వం పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కాల వ్యవధి ఈ నెలాఖరుకు ముగుస్తున్నందున,తిరిగి మరో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పెట్టాలా ? ఆర్డినెన్స్ ద్వారా పెట్టాలా ! అనే అంశంపైన మంత్రి మండలిలో కీలకంగా చర్చించారు. ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన విధానాల్లో కీలకం ఇసుక పాలసీలో మంత్రులు, ఎంఎల్ఏలు జోక్యం చేసుకుని చెడ్డపేరు తెచ్చుకోవద్దని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీ వెళ్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు.పంటల బీమా విషయంలో గత ప్రభుత్వం ప్రీమియం కట్టకుండా రైతులను మోసగించిందని చంద్రబాబు ఆరోపిం చారు.ఈ అంశంపై కమిటీ వేస్తున్నందున రైతులందరికి న్యాయం జరుగుతుందన్నారు. కాకినాడలో ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి బియ్యం అక్రమాలపై మంత్రిమండలిలో చర్చజరిగింది.తండ్రి పౌరసరఫరా కార్పొరేషన్ చైర్మన్,కొడుకు ఎంఎల్‌ఏ,ఇంకో కొడుకు రైస్ మిల్లర్ల అసోషియేషన్ చైర్మన్ ఉన్నారని,ఈ ముగ్గురు కలిసి బియ్యం రీసైక్లింగ్ చేసి కిలో రూ.43కి ఎగుమతి చేసారని పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ మంత్రిమండలి ప్రస్తావించారు. గనులు,భూకబ్జాల అంశంపై కమిటీ వేయాలనే అంశంపై మంత్రి మండలిలో చర్చ జరిగింది. ఆగస్టులో 100 అన్న క్యాంటీన్లు ప్రారంభించాలని మంత్రి మండలి సమావేశం నిర్ణయించింది. ఇందుకు మంత్రిమండలి అంగీకరించింది. వచ్చే మంత్రిమండలి సమావేశానికి తాజా విధి, విధానాలతో రావాలని కేబినేట్‌లో నిర్ణయించారు.



అమరావతి నిర్మాణానికి సీఎం చంద్రబాబుకు రూ.రెండు లక్షల విరాళం అందిస్తున్న పెన్షనర్లు

# హస్తినలో ముఖ్యమంత్రి

వైసీపీ ప్రచారంచేసే ఫేక్ న్యూస్‌లతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో స్కిల్ సెన్సస్(నైపుణ్య గణన) ప్రారంభించామని చంద్రబాబ వెల్లడించారు.

**అమరావతి నిర్మాణానికి పెన్షనర్లు వితరణ**

ఏపీ ప్రభుత్వ పెన్షనర్లు సంఘం నాయకులు సీఎం చంద్రబాబును నేడు కలుసుకున్నారు. ఆయనకు తమ సంఘం తరపున అమరావతి నిర్మాణానికి రూ.,రెండు లక్షలను అందించారు. వారిని చంద్రబాబు అభినందించారు.రాష్ట్ర పునర్ నిర్మాణంలో తనకు అండగా నిలిచిన పెన్షనర్లు ఆయన ధన్యవాదాలు తెలిపారు,బృహత్తర కార్యక్రమం తలపెట్టిన చంద్రబాబుకు పెన్షనరు లంతా ఎప్పుడు అండగా ఉంటా మన్నారు.తమ సమస్యలను పరిష్కరించాలని వారు సీఎం చంద్రబాబును అభ్యర్ధించారు. పరిష్కరిస్తామని వారికి చంద్రబాబు వాగ్దానం చేసారు.

# మరో ఐదురోజులు వర్షసూచన

రాల్లో కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేసింది. వర్షాలు కారణంగా తరుణ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యఆరోగ్యశాఖ హెచ్చరిస్తోంది.అయితే పలు గ్రామాల్లోను,నగరాల్లోను స్థానిక సంస్థలు వానలతో మురుగుకాల్వలు పొంగడం,చెత్తాచెదారం రోడ్లుపైకి పట్టించుకుని వచ్చినా పట్టించుకోవడంలేదు.ఎక్కడా చూసిన దోమలు,ఈగలు ముసురుకుని ఉంటున్నాయి.

# దోషులపై కఠిన చర్యలు

మాట మార్చడంతో ఆచూకి లభించడం లేదు. గంజాయి, మద్యం, డ్రగ్స్ మత్తులో విచక్షణ కోల్పోయి అత్యాచారాలు చేస్తున్నారు. నిందితులపై తాము చెప్పినట్టే ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి శిక్షలు పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. మద్యం మత్తులో ఆరు నెలల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షిస్తాం. మైనర్ల పట్ల ఎక్కువగా అత్యాచారాలు జరగడం బాధాకరం. ఇందుకు కారణమైన గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ట్యాబ్‌లు, మొబైల్ ఫోన్ల వినియోగంపైనా దృష్టి పెట్టాలి. పాఠశాలల స్థాయి నుంచే పిల్లలకూ వాటి వినియోగంపైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది ' అని హోం మంత్రి అనిత అన్నారు.

## భారత్ ఆర్థికవృద్ధి 7%

2025లో 7.2శాతంగా ఉంటుందని వివరించింది. వార్షిక జిడిపి వృద్ధి 8శాతం నమోదుకావడం సుస్థిర అభివృద్ధికి నిదర్శనమని ఆర్బీఐ గవర్నర్‌శక్తికాంతదాస్ అన్నారు.



శివలింగంకు చుట్టుకున్న నాగదేవత

## శివలింగంపై నాగుపాము

**శ్రీశైలంప్రాజెక్టు,జులై16,ప్రభాతవార్త:** ఇల కైలాసంగా పేరొందిన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో శివుని లింగంపై నాగదేవత ప్రత్యక్ష దర్శనంతో శ్రీశైల మల్లన్న భక్తులు ఆద్యాత్మికతతో మురిసారు.ఈ అరుదైన చిత్రం శ్రీశైలంలో పాతళగంగవెళ్లే రోడ్డు మార్గంలోని వజ్రాల గంగమ్మ ఆలయం వెనుక గల చంద్రలింగేశ్వర స్వామి ఆలయంలో చోటు చేసుకుంది.ఈ ఆలయంలో ప్రతిరోజు భక్తులు పూజలు నిర్వహిస్తారు.ఈ నేపథ్యంలోనే భక్తుల ఆలయంలోని స్వామివారి దర్శనంకు వెళ్లినప్పుడు చంద్రలింగానికి చుట్టుకోని నాగదేవత భక్తులకు దర్శనమిచ్చింది.ఈ దృశ్యాన్ని వీక్షించిన భక్తులు మల్లికారు ్జనుని వద్దకు వాసుకి స్వయంగా వచ్చిందని పులకించారు.ఆ పరమ దేవదేవుని చెంతకు వస్తే తమకు ఇంతటి మహాభాగ్యం దక్కడం ఎంతో అదృష్టంగా భక్తులు భావించి తమ చరవాణిల్లో బంధించుకున్నారు.ఈ నేపథ్యంలోనే విడియే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఈ నాగదేవత చాల రోజుల నుండి ఇలా అదే శివలింగానికి చుట్టుకోని పలుమార్లు భక్తులకు దర్శనం ఇచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు.

## కౌన్సిల్ సెక్రటరీ జనరల్‌గా సూర్యదేవర ప్రసన్న కుమార్

ఆయనను నియమిస్తూ ఏపీ శాసనమండలి నోటిఫికేషన్ జారీ చేసింది. రామాచార్యులు రాజీనామాతో ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తూ ప్రసన్న కుమార్‌ను నియమించింది. గతంలో ఆయన సుప్రీంకోర్టు రిజిస్ట్రార్‌గా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సెక్రటరీ జనరల్‌గా సూర్యదేవర ప్రసన్నకుమార్ ఏపీ శాసనసభ స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడిని కలుసుకున్నారు. స్పీకరుతో ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సెక్రటరీ జనరల్‌గా సూర్యదేవర ప్రసన్నకుమార్ పలు అంశాలపై చర్చించారు. నిష్పక్షపాతంగా బాధ్యతలను నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సెక్రటరీ జనరల్‌గా సూర్యదేవర ప్రసన్న కుమార్‌కు స్పీకరు సూచించారు.

## పాత రీయింబర్స్‌మెంట్ అమలుకు చర్యలు

చారు. న్యాయపరమైన చిక్కులను తొలగించి, సాధ్యమైనంత త్వరగా పోస్టులను భర్తీచేసేందుకు కసరత్తు చేపట్లాని అన్నారు. రాజీకయ ప్రమేయం లేకుండా పూర్తి పారదర్శకంగా, ప్రతిభ ఆధారంగా పోస్టుల భర్తీ ప్రక్రియ ఉండాలని స్పష్టం చేశారు. యూనివర్సిటీలకు సంబంధించి అకడమిక్, ఎగ్జామినేషన్ షెడ్యూల్ క్యాలెండర్ తయారుచేసి, నిర్ణీత సమయంలో పరీక్షల నిర్వహణ, ఫలితాల ప్రకటనకు చర్యలు చేపట్టాలని మంత్రి లోకేష్ అన్నారు.
రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో గత అయిదేళ్లుగా ప్రవేశాలు తగ్గిపోవటంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేవారు. ఈ విషయమై సీరియస్‌గా దృష్టిసారించి, అడ్మిషన్ల పెంపుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉన్నత విద్యా సంస్థల వివరాలు, మౌలిక సదుపాయాలు, అడ్మిషన్లు, కోర్టు కోసుల వివరాలు తదితర అంశాలన్నింటినీ డ్యాష్ బోర్డులో పొందుపర్చాలన్నారు. ఇంజనీరింగ్ కళాశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ, ఫీజులు ఏమేరకు ఉండాలి, రాష్ట్రంలో ప్రైవేటు యూనివర్సిటీల పనితీరు, అప్రెంటీస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్‌కు కళాశాలల ఎంపిక, రాష్ట్రంలోన శ్రీ పొట్టి శ్రీరాములు , అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల ఏర్పాటు చేసే అంశాలపై సమావేశంలో సమీక్షించారు. సమావేశంలో ఉన్నత విద్య కార్యదర్శి సౌరబ్‌గౌర్, కాలేజ్ ఎడ్యుకేసన్ కమిషనర్ పోలా భాస్కర్, ఉన్నత విద్యాశాఖ ఇన్‌చార్జి చైర్మన్ రామ్మోహన్‌రావు, టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ బి.నవ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పరిశ్రమల పురోగతికి చర్యలు: మంత్రి శ్రీనివాస్

హాజరయ్యారు. చిన్న పరిశ్రమలు శాఖలో అమలవుతున్నటువంటి కేంద్ర రాష్ట్ర వివిధ పథకాలలు,వాటి పురోగతిపై వివరాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ పథకాల అమలు తీరును పరిశీలించారు. వాటికి సంబంధించి శాఖ పరంగా ప్రభుత్వం దృష్టికి ఏ ఏ అంశాలను నివేదించాలో అధికారులు మంత్రిగారికి వివరించారు. ఎం ఎస్ ఎం ఈ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం రైసింగ్ అండ్ ఆక్సిలరేటింగ్ ఆఫ్ ఎం ఎస్ ఎం ఈ ప్రోగ్రామ్ ప్రోగ్రాం పిఎంఈజీపీ ప్రోగ్రాం, క్రెడిట్ గ్యారెంటీ పథకం, ఎం ఎస్ ఎం ఈ టెక్నాలజీ సెంటర్స్, సీఎం విశ్వకర్మ మరియు ఎమ్మెస్ ఎం ఈ పార్కుల పురోగతి పై మంత్రివర్యులు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అధికారులకు వివిధ పథకాలపై తగిన సూచనలు అందించారు. ప్రభుత్వ పరంగా తీసుకోవలసిన చర్యలపై కూడా ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలని వాటిపై గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యలకు పరిష్కారం చూపిస్తాను అని అన్నారు. ఈ సమీక్షా సమావేశానికి జి సుదర్శన బాబు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎం శ్రీనివాసులు రెడ్డి అసిస్టెంట్ డైరెక్టర్ ఎంఎస్ఎమ్ఈ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఎం శ్రీనివాసరావు జాయింట్ డైరెక్టర్ కమిషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ మరియు వివిధ శాఖలు అధికారులు హాజరయ్యారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 925759
2nd Prize Rs.7000/- 91022
3rd Prize Rs.3500/-
06152 13775 22125 30153 32261
38396 57896 57956 64308 73066
4th Prize Rs.200/-
0065 0159 1071 1094 1926
3119 3673 4389 5535 8438
5th Prize Rs.100/-
0566 2315 3227 3241 5093
5778 6174 6271 8774 9202
6th Prize Rs.50/-
0080 1866 3326 4888 6946 8567
0424 1912 3411 4998 7010 8597
0466 2091 3416 5020 7076 8732
0504 2160 3440 5347 7223 8794
0713 2227 3636 5435 7335 8872
1122 2238 3643 5459 7399 8898
1165 2453 3702 5500 7443 9102
1259 2539 3958 5647 7636 9127
1283 2654 4039 5744 7639 9183
1354 2693 4222 5747 7642 9361
1457 2694 4238 5770 7725 9569
1494 2941 4447 5996 7798 9751
1553 3148 4465 6032 8076 9912
1563 3195 4477 6281 8361 9920
1629 3199 4580 6500 8390 9991
1767 3209 4644 6833 8513
1807 3272 4761 6849 8540

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 341002
2nd Prize Rs.7000/- 60179
3rd Prize Rs.3500/-
13372 27664 38515 52082 57281
72660 85143 92906 94327 95382
4th Prize Rs.200/-
0843 1918 4071 4126 5031
5819 6441 7276 8725 8887
5th Prize Rs.100/-
0231 0816 1940 3949 6559
7261 8346 8998 9094 9464
6th Prize Rs.50/-
0006 1336 3535 5461 7041 8536
0094 1500 3566 5463 7071 8538
0141 1618 3843 5474 7114 8684
0148 1619 3910 5848 7424 8698
0266 1710 4043 5872 7437 8715
0403 1848 4095 5909 7641 8803
0587 1877 4201 5910 7842 9053
0646 1946 4455 6014 7854 9104
0652 2182 4683 6058 7919 9480
0662 2738 4785 6108 7952 9497
0688 2772 4869 6395 8060 9548
0689 2825 5012 6492 8226 9595
0778 3073 5090 6530 8258 9692
0896 3207 5133 6633 8407 9824
0982 3402 5218 6743 8464 9915
1121 3421 5303 6806 8490
1181 3485 5361 6928 8510

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 215927
2nd Prize Rs.7000/- 38676
3rd Prize Rs.3500/-
15807 20205 41227 45155 47520
52586 60073 64167 67238 90897
4th Prize Rs.200/-
0232 1399 2028 4892 5331
6247 7343 8474 9131 9441
5th Prize Rs.100/-
0099 1022 1619 2656 3414
3644 4161 4179 4354 4906
6th Prize Rs.50/-
0057 1589 3369 6021 7230 8970
0131 1671 3860 6070 7288 8989
0136 1728 3945 6122 7488 9177
0225 1743 3978 6454 7615 9295
0384 1867 4032 6555 7680 9304
0473 1966 4563 6650 7780 9390
0510 2116 4563 6653 7820 9416
0568 2269 4762 6664 7842 9439
0681 2294 4847 6680 7942 9518
0758 2435 5075 6939 8167 9752
0822 2628 5115 7003 8366 9764
0884 2648 5120 7005 8368 9834
0964 2683 5487 7062 8605 9887
1120 2872 5699 7069 8815 9929
1122 2927 5772 7129 8822 9964
1345 2952 5943 7135 8842
1445 3074 6018 7155 8891

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 819325
2nd Prize Rs.7000/- 77548
3rd Prize Rs.3500/-
52492 55669 56926 60226 68267
74758 85672 96106 97769 99842
4th Prize Rs.200/-
0428 2974 3759 4131 5402
5673 5932 6229 7393 8919
5th Prize Rs.100/-
1553 1647 1984 2669 4074
4325 5781 6500 9053 9448
6th Prize Rs.50/-
0001 1524 3246 5368 6974 8637
0066 1607 3386 5497 7086 8702
0145 1730 3423 5631 7238 8708
0186 2007 3471 5694 7370 8817
0207 2038 3666 5823 7398 8961
0338 2075 3699 5883 7399 9101
0674 2216 3805 6024 7489 9446
0692 2456 3990 6044 7513 9479
0805 2639 4263 6092 7592 9562
0817 2785 4264 6240 7643 9657
0983 2885 4306 6246 7736 9819
1015 2920 4394 6439 7767 9828
1059 2924 4470 6483 7861 9836
1110 2987 4698 6569 7995 9850
1209 2989 4972 6647 8437 9955
1424 3148 5276 6778 8545
1441 3189 5321 6914 8561

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 783614
2nd Prize Rs.7000/- 89457
3rd Prize Rs.3500/-
03088 06271 24566 28761 30870
33359 38882 40346 46981 47743
4th Prize Rs.200/-
0838 2542 2765 4067 4902
7053 8529 8770 9366 9978
5th Prize Rs.100/-
0803 2346 4104 5040 6762
7674 7994 8273 8934 9500
6th Prize Rs.50/-
0066 1658 3615 5370 7012 8605
0106 1715 3884 5488 7018 8610
0142 1930 4110 5513 7054 8727
0220 1990 4114 5679 7060 8810
0363 2153 4235 5683 7082 8819
0484 2214 4324 5817 7177 8895
0586 2379 4326 5966 7182 9060
0644 2410 4328 6112 7215 9097
0664 2739 4405 6217 7433 9347
0771 2804 4439 6275 7439 9449
0847 2817 4468 6363 7451 9456
0860 2868 4614 6489 7720 9518
0865 2924 4624 6744 8082 9529
1099 3114 4705 6601 8133 9639
1133 3301 4944 6670 8406 9877
1526 3307 5098 6817 8417
1655 3384 5367 6961 8554

NALLANERAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 927143
2nd Prize Rs.7000/- 73848
3rd Prize Rs.3500/-
01394 03851 14042 20360 21370
49244 54994 59197 61632 67922
4th Prize Rs.200/-
0957 1345 4666 5193 6310
7012 8012 8578 9273 9588
5th Prize Rs.100/-
2696 3202 4328 6258 6635
8321 8816 8835 8897 9028
6th Prize Rs.50/-
0200 1937 3958 6082 7848 9046
0492 2173 4012 6246 7942 9070
0596 2209 4044 6265 7953 9143
0615 2268 4357 6303 7980 9148
0674 2595 4395 6447 8043 9195
0769 2634 4417 6687 8136 9267
0970 2952 4440 6735 8357 9283
1005 2991 4568 6774 8474 9450
1075 2997 4786 6800 8490 9578
1083 3117 4789 6874 8524 9593
1271 3233 4844 7272 8567 9700
1508 3268 5231 7449 8670 9793
1569 3332 5440 7485 8738 9809
1582 3553 5599 7545 8798 9856
1663 3623 5726 7567 8898 9970
1733 3922 5824 7753 9004
1797 3950 6055 7821 9029

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 629879
2nd Prize Rs.7000/- 42865
3rd Prize Rs.3500/-
26973 33388 45647 47590 49452
56841 60594 76949 78740 96617
4th Prize Rs.200/-
0317 1834 3179 3530 4387
4426 4465 5907 7713 9564
5th Prize Rs.100/-
0134 2003 2534 4679 6508
6970 7671 8380 9125 9361
6th Prize Rs.50/-
0060 1483 3365 5428 6730 8518
0265 1492 3394 5449 6744 8565
0312 1658 3521 5653 6754 8631
0385 1743 3712 5757 6842 8705
0413 1798 3769 5807 6999 8793
0601 2087 3865 5824 7526 8815
0828 2112 3978 5890 7539 8831
0867 2327 4058 5969 7551 8860
0914 2829 4297 6070 7574 8872
0999 3013 4334 6072 7583 9064
1009 3020 4377 6116 7605 9118
1062 3134 4614 6117 7647 9156
1102 3198 4669 6199 7674 9418
1245 3219 4779 6413 7737 9557
1257 3284 5056 6483 8247 9946
1286 3291 5157 6530 8398
1411 3306 5193 6546 8515

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 234830
2nd Prize Rs.7000/- 75670
3rd Prize Rs.3500/-
12624 30172 31140 34073 44916
50995 54501 61055 81999 90700
4th Prize Rs.200/-
0934 1310 1455 3224 4691
6726 7125 7237 7484 9926
5th Prize Rs.100/-
0085 0582 0920 1608 3852
3919 4679 4769 6127 7510
6th Prize Rs.50/-
0079 1213 2909 4963 6424 8684
0092 1226 3263 5152 6485 8691
0110 1482 3339 5310 6488 8873
0133 1654 3603 5352 7174 8939
0153 1799 4035 5392 7263 9024
0326 1843 4053 5393 7377 9136
0419 1980 4108 5412 7637 9141
0446 2009 4242 5455 7786 9418
0462 2040 4262 5499 8089 9533
0463 2276 4321 5626 8202 9719
0477 2349 4584 5636 8208 9786
0530 2387 4607 5995 8246 9812
0638 2508 4687 6134 8303 9840
0717 2567 4728 6145 8432 9862
0986 2675 4868 6170 8597 9880
1125 2764 4923 6284 8628
1197 2901 4957 6339 8654

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 351625
2nd Prize Rs.7000/- 84200
3rd Prize Rs.3500/-
16633 27273 27815 49182 49622
49949 62272 73865 84480 95620
4th Prize Rs.200/-
0540 0596 0737 3567 6087
6108 6972 7227 7937 8138
5th Prize Rs.100/-
0909 1468 4207 4440 5781
7489 8832 8924 9752 9906
6th Prize Rs.50/-
0060 1665 2932 4834 6052 7976
0076 1669 2981 4854 6058 8036
0120 1701 3067 4858 6127 8082
0164 1946 3558 4920 6129 8508
0302 1970 3767 5081 6162 8703
0331 1974 3872 5181 6228 8766
0363 2147 3873 5259 6232 8842
0770 2228 4051 5291 6349 8933
0809 2332 4054 5309 6420 9008
0838 2370 4449 5361 6466 9088
0957 2446 4497 5401 6874 9303
1013 2580 4504 5545 7185 9480
1096 2672 4651 5648 7310 9677
1183 2674 4661 5823 7467 9687
1220 2744 4751 5836 7574 9734
1305 2760 4758 5887 7622
1502 2929 4808 5921 7726

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 237478
2nd Prize Rs.7000/- 94179
3rd Prize Rs.3500/-
15601 26611 37735 48491 59438
61354 61864 72351 83548 83866
4th Prize Rs.200/-
1280 2517 2689 3440 5189
5812 6015 6497 7258 7986
5th Prize Rs.100/-
0027 0585 1406 2013 5333
5914 7431 7879 9465 9740
6th Prize Rs.50/-
0058 1759 3504 5772 7697 8522
0066 1770 3763 5841 7716 8572
0225 1898 4315 5859 7864 8698
0244 1981 4330 6044 8021 8700
0718 2037 4348 6416 8140 8818
0889 2040 4513 6473 8219 9108
0923 2194 4559 6500 8295 9281
0947 2291 4597 6778 8317 9333
0982 2379 4787 7035 8359 9344
1016 2385 4830 7062 8413 9626
1035 2574 4996 7111 8450 9761
1176 2616 5037 7188 8462 9806
1219 2860 5071 7290 8472 9812
1331 2870 5267 7425 8476 9850
1658 3094 5355 7470 8487 9969
1673 3253 5658 7540 8489
1745 3399 5701 7671 8519

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:16/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- N 371685
2nd Prize Rs.1000000/- 224570
3rd Prize Rs.7000/- 31700
4th Prize Rs.3500/-
03708 15928 29744 32636 37435
44229 68290 74033 90575 97476
5th Prize Rs.200/-
0727 0952 2662 3784 6294
6537 7467 8019 8949 9293
6th Prize Rs.100/-
0104 2188 2218 2708 2776
3305 3659 5594 7738 8038
7th Prize Rs.50/-
089 127 274 301 465
510 630 741 826 922
8st Prize Rs.100000/- 371685
9st Prize Rs. 50000/- 71685
10st Prize Rs. 30000/- 1685
11st Prize Rs. 1000/- 685
12st Prize Rs. 100/- 85
13st Prize Rs. 10/- 5

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- F 743244
2nd Prize Rs.1000000/- 663988
3rd Prize Rs.7000/- 14406
4th Prize Rs.3500/-
05590 14221 22245 23411 31861
33794 44698 88012 95230 96982
5th Prize Rs.200/-
0877 2173 5336 5504 5529
7799 8046 8765 9749 9808
6th Prize Rs.100/-
0038 0451 2486 4723 5434
5622 6946 7149 8080 8408
7th Prize Rs.50/-
060 196 293 347 465
520 634 766 840 900
8st Prize Rs.100000/- 743244
9st Prize Rs. 50000/- 43244
10st Prize Rs. 30000/- 3244
11st Prize Rs. 1000/- 244
12st Prize Rs. 100/- 44
13st Prize Rs. 10/- 4

## శ్రీశైలం,సాగర్‌నుంచి నీరు విడుదల

**విజయవాడ.జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాలకు నీటి విడుదల కోసం కృష్ణా నదీ యాజమాన్య బోర్డు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీశైలం,సాగర్‌లో ఉన్న 9.914 టీఎంసీలు తెలంగాణా,ఏపీకి కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. త్రిసభ్య కమిటీ నిర్ణయం మేరకు ఏపీకి 4,500ల టీఎంసీలు. తెలంగాణాకు 5,414 టీఎంసీల నీటిని కేటాయించింది. శ్రీశైలం నుంచి పవర్ హౌసెస్ ద్వారానే నీరు విడుదల చేయాలని బోర్డు పేర్కొంది. బుధవారం నుంచి నీటి విడుదల కృష్ణానదీ యాజమాన్య బోర్డు అనుమతినిచ్చింది. మంచినీటి అవసరాలకే ఈ వాటర్‌ను వినియోగించాలని కేఆర్ఎంబీ స్పష్టం చేసింది.

## సీఎంఒ చీఫ్ సెక్యూరిటీ అధికారిగా డీఎస్పీ యశ్వంత్ నియామకం

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం చీఫ్ సెక్యూరిటీ అధికారిగా జమ్మలమడుగు డీఎస్పీ యశ్వంత్‌ను ప్రభుత్వం నియమించింది. సార్వత్రిక ఎన్నికల ముందు జమ్మలమడుగు డీఎస్పీగా యశ్వంత్ బాధ్యతలు చేపట్టారు.ఎన్నికల నిక్కచ్చి జరిపారని యశ్వంత్‌పేరు పొందారు. నిజాయితీగా విధులు నిర్వహించడంతో ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం చీఫ్ సెక్యూరిటీ అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.యశ్వంత్‌కు డీఎస్పీగా పలు ప్రాంతాల్లో బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించారు.పూత్తురు డీఎస్పీగా పనిచేసిన సమయంలో ఎర్రచందనం స్మగర్లను చాకచక్యంగా పట్టుకుని అరెస్ట్ చేసారు.రాష్ట్రంలో సమస్యాత్మకంగా పేరొందిన జమ్మలమడుగు సబ్ డివిజన్‌లో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా సమర్ధవంతంగా బాధ్యతలను నిర్వర్తించారు.దీంతో ఆయన పోలీసు ఉన్నతాధికారులు నుండి ప్రశంసలు అందుకున్నారు. సీఎం చంద్రబాబు స్వయంగా తన కార్యాలయం అంతరంగిక ముఖ్యరక్షణాధికారిగా డీఎస్పీ యశ్వంత్‌ను నియమించాలని డీజీపీని కోరినట్లు ప్రచారం జరుగుతుంది.

## నీట్ యుజి పేపర్ లీక్ కేసు.. మరో ఇద్దరిని అరెస్టు చేసిన సిబిఐ

**న్యూఢిల్లీ, జులై 16:** దేశవ్యాప్తంగా ఎంబిబిఎస్, బిడిఎస్ తదితర మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష నీట్ యుజి 2024 పేపర్ లీకేజీ అంశం ప్రస్తుతం దేశవ్యాప్తంగా దుమారం రేపుతోంది. ఈ అంశంపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) ముమ్మరంగా దర్యాప్తు చేపడుతోంది. ఇప్పటికే కేసుతో సంబంధం ఉన్న పలువురిని అరెస్ట్ చేసి విచారిస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా మరో ఇద్దరిని సిబిఐ అరెస్టు చేసింది.

## రాజధానిని జాతీయ రహదారితో అనుసంధానం దిశలో ప్రణాళిక

**విజయవాడ.జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధానికి జాతీయ రహదారిని అనుసంధానం చేయాలని సీఆర్డీఏ(క్రడా) కీలక నిర్ణయం తీసుకుంది.ఇందుకు ప్రభుత్వం కుడా సమ్మతించింది. జాతీయరహదారితో సీడ్ యాక్సిస్ రోడ్డు తరహాలో మరో రెండు రోడ్ల నిర్మాణానికి సీఆర్డీఏ ప్రణాళికలు రూపొందిస్తుంది. ప్రస్తుతం ఉన్న సీడ్ యాక్సిస్ రోడ్డుతో అదనంగా రాజధానిలోని ఈ -11,ఈ-13 రోడ్లను కుడా 16వ జాతీయ రహదారికి లింక్ చేసేలా చర్యలు తీసుకుంటుంది. ఈ రెండు రోడ్లను చెన్నయి- కోల్‌కత్తా జాతీయ రహదారికి అనుసంధానం చేసేలా ప్లాన్లు చేస్తోంది.మంగళగిరి ఎయిమ్స్ కోసం అబివృద్ధి చేసిన రోడ్ల మాదిరిగా కొండ అంచు నుంచి రహదారిని నిర్మించేలా సీఆర్డీఏ ప్రణాళిక సిద్ధం చేస్తోంది.

## 21న పార్లమెంటు అఖిలపక్ష సమావేశం

**న్యూఢిల్లీ,జులై 16:** పార్లమెంటు వర్షాకాల సమావేశాల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఈనెల 21వ తేదీ నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతిపక్ష నేతగా ఎంపి రాహుల్‌గాంధీ మొట్టమొదటిసారిగా ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. అన్ని పార్టీల నేతలను ఆయన కలుసుకునేందుకు ఇదొక అవకాశం అని పార్టీ భావిస్తోంది. ఈనెల 22వ తేదీనుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలుప్రారంభం అవుతాయి. ఆగస్టు 12వ తేదీ ముగుస్తాయి. కేంద్ర బడ్జెట్‌ను ఈనెల 23వ తేదీ ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులోప్రవేశపెడతారు. అలాగే 21వ తేదీని పార్టీ అమరవీరుల దినోత్సవంగా కూడా పాటిస్తోంది. 13 మంది కాంగ్రెస్ మద్దతుదారులను 1993జులై 21వ తేదీ కోల్‌కత్తా పోలీసులు కాల్పుల్లో మరణించారు. రాష్ట్ర సచివాలయం రైటర్స్ బిల్డింగ్స్‌కు మార్చ్‌గా వెళుతున్న సందర్భంగా ఈ కాల్పులుజరిగాయి. సిపిఎం ఆధ్వర్యంలోని వామపక్ష ఫ్రంట్ ఆనాడు అధికారంలో ఉంది. మమతా బెనర్జీ ఆనాడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 17-07-2024, బుధవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
ఏకాదశి రా.9.03
అనూరాధా రా.3.12
వర్జ్యం ఉ.6.23-8.03
దు.ఉ.11.55-12.47
శుభసమయం : ఉ.9.00-9.30,
సా.5.30-6.20
రాహుకాలం - మ.12.00-1.30

### వార్తాఫలం

**మేషం :** కొత్త పనులు ప్రారంభిస్తారు. వస్తు కొనుగోలు చేస్తారు. ప్రముఖుల కలయిక.

**వృషభం :** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుతుంది. ఇంటా బయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**మిథునం:** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆప్తుల నుండి అరుదైన ఆహ్వానాలు అందును.

**కర్కాటకం:** ఇంటర్వ్యూలు అందుతాయి. పనుల్లో పురోగతి సాధిస్తారు. ఇంటా బయటా ప్రోత్సాహం పొందుతారు.

**సింహం:** కొత్త పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కన్య :** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు.

**తుల :** దూర ప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు. ఆర్థిక పరిస్థితి మెరుగపడుతుంది.

**వృశ్చికం:** నూతన పరిచయాలు పెరుగుతాయి. నిరుద్యోగులకు కొత్త అవకాశాలు పొందుతారు.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్త అవసరం.

**మకరం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. జీవితభాగస్వామి నుండి ధనలాభం పొందుతారు.

**కుంభం:** కొత్త వ్యక్తులు పరిచయమై నూతన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మీనం :** సన్నిహితుల సాయంతో ముందుకు సాగుతారు. తగాదాలకు దూరంగా వుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సీమ మీదుగా బెంగళూరు-గుల్బర్గా మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జులై 16 ప్రభాతవార్త** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, యాత్రికుల సౌకర్యార్థం రైల్వే శాఖ బెంగుళూరు-గుల్బర్గా-బెంగుళూరు మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగుళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 06533 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19న, శుక్రవారం రాత్రి 8:00 గంటలకు బెంగుళూరు నుంచి బయల్దేరి, శనివారం ఉదయం 7:45 గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 06534 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ ఈ నెల 20న శనివారం ఉదయం 9:30 గంటలకు గుల్బర్గా నుంచి బయల్దేరి, అదే రోజు 8:30 గంటలకు బెంగుళూరు చేరుకుంటుంది. ఈ రైళ్ల మార్గ మధ్యంలో యలహాకం, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆధోని, మంత్రాలయంరోడ్, రాయచూర్, యాద్గీర్, షాహాబాద్ స్టేషన్‌లలో నిలుస్తాయి.

# ఉగ్రవాదుల దాడిలో సంతబొమ్మాళి మండల వాసి మృతి



**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), జూలై 16 ప్రభాతవార్త** జమ్మూ కాశ్మీర్‌లో దోడా జిల్లాలో ఉగ్రవాదులు జరిపిన కాల్పులలో చెట్లతాండ్ర గ్రామానికి చెందిన డొక్కరి రాజేష్ (25) జవాన్ వీరమరణం పొందారు. మృతుడు రాజేష్‌కు తల్లి దండ్రులు పార్వతి, చిట్టివాడు, డిగ్రీ పూర్తి చేసిన తమ్ముడు మధుసూదనరావు ఉన్నారు. అందరితో కలివిడిగా ఉండే రాజేష్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. దేశ రక్షణ కోసం ఉగ్రవాదుల కాల్పులలో హోరాహోరీగా పోరాడి అసువులు బాసిన రాజేష్ మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. అలాగే చెట్లతాండ్ర పంచాయతీ సర్పంచ్ పంగ అసిరినాయుడు రాజేష్ కుటుంబ సభ్యులను కలిసి ప్రగాడ సానుభూతి తెలిపారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ టెక్కలి నియోజకవర్గంలో నందిగాం మండలానికి చెందిన సనపల జగదీశ్వరరావు రాజేష్ కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఎసిబి దాడులతో అవినీతి అధికారుల గుండెల్లో గుబులు!

- సాంకేతికతను వినియోగించుకొని నేరుగా ఖాతాల్లోకి లంచం డబ్బుల మళ్లింపులు
- అవినీతిపై ఎబిసి అధికారులు సుమోటాగా స్పందించి దాడులు చేయాలంటున్న ప్రజలు

**ఉరవకొండ, జూలై 16 ప్రభాతవార్త** అవినీతి నిరోధకశాఖ అధికారులు దాడిచేసి (ఏసీబీ) వజ్రకరూరు మండల తహశీల్దార్ మహమ్మద్ రఫీను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడంతో ఉరవకొండ ప్రాంతంలోని అవినీతి అధికారుల గుండెల్లో గుబులు మొదలైంది. ప్రతి పనికీ ప్రజలను జలగల్లా పట్టి పీడిస్తున్న కొందరు అధికారులకు ఏసీబీ భయం పట్టుకుంది. తమపైన ఎవరైనా పిర్యాదు చేస్తారేమోనని, ఇదివరకే చేశారమోనని లోలోన మదనపడుతున్నట్లు తెలుస్తోంది. అయితే కొందరు అవినీతి అధికారులు మాత్రం ఏసీబీ అధికారులు తమను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడానికి వీలు లేనివిధంగా జాగ్రత్తలను ముమ్మరం చేసినట్లు సమాచారం. సాంకేతిక కొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో అధికారులు దాన్ని ఆసరాగా చేసుకొని తమ చేతికి అవినీతి మరకలు అంటకుండా జాగ్రత్తగా లక్షలాది రూపాయలను అక్రమంగా సంపాదించుకొంటున్నట్లు తెలుస్తోంది. పని చేయడం కోసం లంచాన్ని కార్యాలయంలోని కిందస్థాయి సిబ్బందితో డిమాండ్ చేయించి వారి ద్వారానే మొత్తం లావాదేవీలు జరిపి చేతులు దులుపుకొంటున్నట్లు తెలుస్తోంది. ఎప్పుడైనా ఏసీబీ అధికారులు దాడులు చేసినా మాకేమీ సంబంధంలేదని నెపాన్ని సిబ్బందిపై నెట్టేలా చాకచక్యంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. లంచం డబ్బును నేరుగా తీసుకోకుండా డిజిటల్ మనీగా వివిధ అకౌంట్లకు జమ చేయించడం ఇటీవలి కాలంలో అధికమైందని తెలుస్తోంది. వజ్రకరూరు తహశీల్దార్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్న క్రమంలో లంచం డబ్బులు ఫోన్ పే ద్వారా సన్నిహితుడి ఖాతాకు మళ్లించుకున్న విషయం వెలుగులోకి వచ్చింది. నిత్యం ప్రజలతో సంబంధాలు కల్గిన విద్యుత్, రెవిన్యూ, రిజిస్ట్రేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, డ్వామా, పోలీస్ తదితర కార్యాలయాల్లో లంచావతారాలు అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. మిగిలిన కొన్ని కార్యాలయాల్లో సీజన్లకు తగ్గట్టు కొందరు అధికారుల వసూళ్ళు కొనసాగుతున్నట్లు సమాచారం. కొందరు అధికారులు లంచం డబ్బుల వసూళ్ళకు కిందిస్థాయి సిబ్బందితోపాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కొందరు ది్వతీయ, తృతీయ శ్రేణి నాయకులను మధ్య వర్తులుగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఉరవకొండ ప్రాంతంలో పనిచేసిన, పని చేస్తున్నటు వంటి అధికారులు బినామీల పేరుతో కోట్లాది రూపాయల ఆస్తులను కూడగట్టుకున్నట్లు తెలుస్తోంది. ఏసీబీ అధికారులు ఉరవకొండ ప్రాంతంలో నిర్వహించిన దాడులను ఒకసారి పరిశీలిస్తే బాధితులు పిర్యాదులకు మాత్రమే స్పందించినట్లు తెలుస్తోంది.

ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, అక్రమాలు, ప్రభుత్వ ఆస్తులు, కోట్లాది రూపాయలు విలువచేసే భూములు, సహజ వనరులు ఇసుక, మట్టి, ఖనిజ సందప దోపిడీలకు గురవు తున్నాయని పత్రికల్లో కథనాలు వచ్చినపుడు వాటిని సుమోటోగా తీసుకొని లోతుగా విచారించి అవినీతి అధికారులను పట్టుకున్న దాఖలాలు లేవనే చెప్పాలి. కొందరు అవినీతి అధికారులు ఏసీబీ కదలికపై కూడా ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తున్నారంటే వారి నెట్‌వర్క్ ఎంతవరకు ఉందో అర్థమవుతోంది. అవినీతి అధికారులు చట్టబద్ధంగా చేయాల్సిన పనులు చేయడానికి కూడా డబ్బులివ్వాలని పీడిస్తున్నా ఎవరికి పిర్యాదు చేయాలో, ఏసీబీ అధికారులను ఎలా సంప్రదించాలో తెలియని సామాన్యులు గత్యంతరంలేని పరిస్థితుల్లో వారడిగిన డబ్బులను ముట్టజెప్పి పనులు చేయించు కొంటున్నారు.

# రేపు శ్రీవారి ఆర్జితసేవా టిక్కెట్లు, అక్టోబర్ కోటా విడుదల

- 22న వర్చువల్ ఆర్జితసేవా టిక్కెట్లు,23న అంగప్రదక్షణ

**తిరుమల,జులై 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి రోజువారీగా ,వారాంతపుసేవలుగా నిర్వహించే సేవాటిక్కెట్లు రానున్న అక్టోబర్‌నెలకు సంబంధించిఆన్‌లైన్‌లో 18వతేదీ గురువారం ఉదయం తిరుమల తిరుపతి దేవస్థానం విడుదల చేస్తోంది. ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ డిప్ విధానంలో,కొన్నిసేవలు భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పిస్తున్నారు. 18వతేదీ గురువారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో టిటిడి టిక్కెట్లు విడుదల చేస్తోంది. 20వతేదీ ఉదయం 10గంటల నుండి22వతేదీ సోమవారం మధ్యాహ్నం 12గంటల లోపుసొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టిక్కెట్లు మంజూరవుతాయి భక్తులు అన్ని రకాల ఆర్జిత సేవాటిక్కెట్లు ఆన్‌లైన్‌లోహెచ్‌టిటిపిఎస్://టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్"వెబ్‌సైట్ ద్వారా బుక్‌చేసుకోవాల్సి ఉంటుంది.

**- ఆర్జితసేవల టిక్కెట్లు బుకింగ్ ఇలా:** తిరుమల ఆలయంలో శ్రీవారికి జరిగే సుప్రభాతం,తోమాల,అర్చన,అష్టదళపాదపద్మారాధన, నిజపాదదర్శనం టిక్కెట్లను ఆన్‌లైన్ డిప్ విధానంలో కేటాయిస్తారు. ఈ సేవలను బుక్‌చేసుకునేందుకు 18వతేదీ ఉదయం 10గంటల నుంచి 20వతేదీ ఉదయం 10గంటలవరకు గృహస్థులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. డిప్ విధానంలో గృహస్థులకు టిక్కెట్ల కేటాయింపు జరుగుతుంది. టిక్కెట్లు పొందినవారి జాబితాను 22వతేదీ మధ్యాహ్నం 12గంటల లోపు నగదు చెల్లించి టిక్కెట్లు ఖరారుచేసుకోవాలి. గృహస్థులకు ఎస్‌ఎంఎస్,ఈ మెయిల్ ద్వారా తెలియజేస్తారు. ఇక కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సహస్ర దీపాలంకరణసేవ టిక్కెట్లను భక్తులు ఈనెల 22వతేదీ సోమవారం ఉదయం 10గంటలకు గృహస్థభక్తులు బుక్‌చేసుకోవచ్చు. వర్చువల్ సేవా టిక్కెట్లు 22న మధ్యాహ్నం 3గంటలకు విడుదలచేస్తారు. 23న ఉదయం 10గంటలకు అంగప్రదక్షణ టోకెన్లు, ఉదయం 11గంటలకు శ్రీవాణి ట్రస్టు దాతల టిక్కెట్లు, గదుల కోటాను విడుదల చేస్తారు. 23న మధ్యాహ్నం 3గంటలకు దివ్యాంగులు ,వృద్ధుల దర్శనం టిక్కెట్ల కోటాను విడుదల చేస్తారు. 24వతేదీ ఉదయం 10గంటలకు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్ల కోటా విడుదలవుతుంది. ఇక అక్టోబర్ నెలకు సంబంధించి శ్రీవారిసేవా కోటా, నవనీతసేవ, పరకామణి సేవ టోకెన్ల కోటాను 27వతేదీ ఉదయం 11గంటలకు, మధ్యాహ్నం 12గంటలకు, పరకామణి సేవమధ్యాహ్నం 1గంటకు విడుదల చేస్తారు.

# తిరుమల సమాచారం

## కన్నులపండువగా సాగిన పురుషోత్తముని పుష్పపల్లకీసేవ



**తిరుమల,జులై 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి భక్తులు సమర్పించే నిలువుదోపిడీ మొక్కులేకాదు.....గోవింద నామస్మరణంతోబాటు సువాసనల పుష్పాలు అంటే మహాప్రీతి. అలాంటిది ఆణివార ఆస్థానం రోజు వార్షిక ఆదాయం లెక్కలు చూసుకున్న తరువాత సాయంత్రం చల్లటిగాలులు వీస్తుండగా శ్రీదేవిభూదేవి సమేతుడై మలయప్పస్వామి విశేషాభరణాల అలంకృతుడై వాహనమండపం వద్దనుండి పుష్పపల్లకిని అధిరోహించారు. మంగళవారం సాయంత్రం రకరకాల సువాసనల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిన పుష్పపల్లకిపై ఉభయ దేవేరులతో స్వామివారిని వేంచేపు చేశారు. అక్కడ ఆలయ అర్చకులు, జీయంగార్లు భక్తుల గోవిందనామస్మరణల నడుమ కర్పూర హారతులిచ్చారు. అక్కడ నుండి చల్లటిగాలులు వీస్తుండగా మలయప్పస్వామి దేవేరులతో కలసి ఆలయం ముందుకు వచ్చి సర్కార్ హారతిని అందుకున్నారు. అక్కడ నుండి భక్తులు పుష్పపల్లకిని లాగుతుండగా ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. తనను శరణుజొచ్చిన భక్తులకు తాను ఎల్లవేళలా తోడుంటానని వరదహస్తం చూపుతూ కర్పూర హారతులు అందుకున్నారు.

మాఢవీధుల్లో ఊరేగిన పుష్పపల్లకి అనంతరం వాహనమండపం వద్దకు చేరుకుంది. ఆణివార ఆస్థానాన స్వామివారి వాహనసేవ వీక్షణం వేయికళ్ళం ఐనా చాలవన్నట్లు అనుభూతి మిగిలింది. పుష్పపల్లకి ముందు శ్రీమహావిష్ణువు, మహా లక్ష్మి, దశావతారాలు అలంకరణలు పుష్పాలతో రూపుదిద్దారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ జె. శ్యామలరావు దంపతులు, జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోక నాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణు గోపాలదీక్షితులు, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, అదనపు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సునీల్‌రెడ్డి, అర్చకులు ,భక్తులు పాల్గొన్నారు.

## మంత్రి అనగానిని కలిసిన అధికారులు

**విజయవాడ.జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ గారిని మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో మంగళవారం భూ పరిపాలన ప్రధాన కమీషనర్ (సిసిఎల్ఏ) జి.జయలక్ష్మి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. భూ చట్టాల అమలు తీరుపై జయలక్ష్మితో ఆయన చర్చించారు. ఆమెకు పలు సూచనలు, సలహాలు మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ ఇచ్చారు విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు, ఏపీ సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్‌లు కలుసుకుని అభినందించారు.



# వైద్య పరీక్షల అనంతరంకర్నూలు ఎసిబి కోర్టుకు తహాశీల్దార్

- కార్యాలయంతోపాటు నంద్యాలలో తహశీల్దార్ ఇంట్లోనూ సోదాలు



తహశీల్దార్ మహమ్మద్ రఫీను వైద్య పరీక్షల నిమిత్తం తరలిస్తున్న ఏసీబీ అధికారుల బృందం

**ఉరవకొండ, జూలై 16 ప్రభాతవార్త** మ్యుటేషన్ కోసం 65వేల రూపాయలు లంచం తీసుకొంటూ పట్టుబడిన వజ్రకరూరు తహశీల్దార్ మహమ్మద్ రఫీను ఏసీబీ అధికారులు మంగళవారం కర్నూల్ ఏసీబీ కోర్టుకు తరలించారు. సోమవారం సాయంత్రం తహశీల్దార్ కార్యాలయంపై దాడులు నిర్వహించి తహశీల్దార్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ డీఎస్పీ జెస్సీ ప్రశాంతి నేతృత్వంలోని బృందం రాత్రంగా కార్యాలయంలో ఉండి ఉదయాన్నే మరోమారు తనిఖీలు నిర్వహించారు. మార్టిగేజ్, రిజిస్ట్రేషన్ చేసిన రైతు ఆదినారాయణరెడ్డిను పిలిపించి సమగ్ర వివరాలు సేకరించినట్లు సమాచారం. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో మ్యుటేషన్‌కు వచ్చిన దరఖాస్తులు, ఇతరత్రా రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం తహశీల్దార్‌ను వైద్య పరీక్షల నిమిత్తం గుంతకల్లు ఏరియా ఆసుపత్రికి తరలించి తిరిగి తహశీల్దార్ కార్యాలయం చేరుకొని మధ్యాన్నం ఏసీబీ కోర్టులో హాజరుపర్చడానికి కర్నూల్‌కు తరలించారు. కాగా లంచం తీసుకొంటూ ఏసీబీకు పట్టుబడిన తహశీల్దార్ మహమ్మద్ రఫీకు చెందిన నంద్యాలలోగల నివాసగృహంలోనూ ఏబీసీ అధికారులు తనిఖీ చేసినట్లు సమాచారం.

# తిరుమల వెంకన్నకు శ్రీరంగం నుండి పట్టువస్త్రాలు

## తమిళనాడు ఆలయ అధికారులు సమర్పణ



**తిరుమల,జులై 16ప్రభాతవార్తప్రతినిధి:** సౌర మానాన్ని అనుసరించి తమిళుల కాల మానం ప్రకారం ఆణిమాసం చివరిరోజు నిర్వహించే కొలువుకావడంతో ఆణివార ఆస్థానంగా పేరు వచ్చింది. ఈ సందర్భంగా తిరుమల ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైభవంగా జరిపించే ఈ ఆస్థానం రోజు తమిళ నాడు శ్రీరంగం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం రంగనాథస్వామి నుండి శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మంగళవారం ఉదయం తమిళనాడు దేవాదాయశాఖా మంత్రి శేఖర్‌బాబు, ప్రభుత్వ దేవాదాయశాఖ ప్రత్యేక కార్యదర్శి కుమార గురుబాలన్, శ్రీరంగం ఆలయ ఆలయ జాయింట్ కమిషనర్ మారియప్పన్ ఆరు పట్టువస్త్రాలను భక్తితో తీసుకువచ్చారు. తిరుమలలోని పెద్దజీయం స్వామి మఠంలో ఉంచి ఈ సారెకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ పెద్దజీయం గారికి పట్టువస్త్రాలను అందజేయడంతో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, జీయంగార్లు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారికి సమర్పించారు. అనంతరం ఆస్థానం ముగియడంతో తమిళనాడు దేవాదాయశాఖ అధి కారులకు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.


ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్
అన్సారీ నగర్, న్యూఢిల్లీ-110608
పరీక్షా విభాగం
ప్రవేశ ప్రకటన నం.72/2024

AIIMS-Ph.D. ప్రోగ్రాం - జులై 2024 సెషన్

మెడికల్ సైన్సెస్ యొక్క అఖిల భారత సంస్థ న్యూఢిల్లీ, Ph.D. ప్రోగ్రాం జులై 2024 సెషన్‌లో ప్రవేశం కొరకు ఆన్‌లైన్ (CBT) పద్ధతి ద్వారా ప్రవేశ పరీక్ష నిమిత్తం ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతోంది. వివరాలు ఈ క్రింది విధంగా:

దరఖాస్తు యొక్క ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు తేది

| కోర్స్ పేరు | ప్రారంభం | ముగింపు |
|---|---|---|
| Ph.D. ప్రోగ్రాం | 12.07.2024 | 26.07.2024న సా.05.00 గం. వద్ద |

ప్రవేశ పరీక్ష యొక్క తేది

| కోర్స్ పేరు | పరీక్ష తేది | పరీక్ష యొక్క కాలం |
|---|---|---|
| Ph.D. ప్రోగ్రాం | 13.08.2024 (మంగళవారం) | ఉ.10.00 గం.నుండి ఉ.11.30 గం.కు |

ముఖ్యాంశం: ప్రోస్పెక్టస్, సవివర సమాచారం వగైరాకు వెబ్‌సైట్ www.aiimsexams.ac.in దయచేసి దర్శించండి. దరఖాస్తుదారులు అందరూ ఆపై సవరణ/చేర్పు/తాజా సమాచారం వెబ్‌సైట్‌పై మాత్రమే అప్‌లోడెడ్ చేయబడతాయి. కాబట్టి క్రమం తప్పకుండా వెబ్‌సైట్‌ను దర్శించవలసి ఉంటుంది.

AIIMS Exams

CBC 17112/11/0018/2425

సం/-
అసిస్టెంట్ కంట్రోలర్ (పరీక్షలు)


# ఘనంగా ప్రముఖ కవి గుంటూరు శేషేంద్ర శర్మ చిత్రపటం ఆవిష్కరణ



**తోటపల్లిగూడూరు,(నెల్లూరు) జులై 16, ప్రభాతవార్త** ప్రముఖ కవి అంతర్జాతీయ కీర్తి గడించిన గుంటూరు శేషేంద్ర శర్మ చిత్రపటాన్ని తోటపల్లి గూడూరు గ్రంథాలయంలో ఆవిష్కరించారు. మంగళవారం రచయితలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ శాఖ కార్యదర్శి కుమార్ రాజా ఈ చిత్రపటాన్ని ఆవిష్కరించి ఉపన్యసించారు. ముందుగా స్థానిక ఎంపిడిఓ చిత్తూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పలమనేరు బాలాజీ చిత్రపటాన్ని వారికి అందజేసారు. అనంతరం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ స్వగ్రామమైన తోటపల్లి గూడూరులో వారి చిత్రపటాన్ని ఆవిష్కరించడం అరుదైన సంఘటన అని అన్నారు. అంతే కాకుండా గ్రంథాలయంకు శేషేంద్ర పేరు పెట్టేందుకు కూడా కృషి చేస్తానని అన్నారు. జిల్లాలోని రచయితలు దాదాపు 150 పుస్తకాలు గ్రంథాలయంకి బహుమానంగా అందజేయడం కూడా అభినందనీయమన్నారు. పలమనేరు బాలాజీ మాట్లాడుతూ ప్రఖ్యాతి గాంచిన శేషేంద్ర స్వగ్రామంలో ఈ కార్యక్ర మం నిర్వ హించడం చాలా ఆనంద దాయక మన్నారు. ఇలాగే వారి సాహిత్యాన్ని కూడా ప్రజ ల్లోకి, ముఖ్యంగా యువకు తీసుకెళ్లేందుకు జిల్లా రచం యితలు కృషి చేయాలని కూడా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథా లయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా, చిత్తూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు తోటపల్లి గూడూరు ఎంపిడిఓ పలమనేరు బాలాజీతో పాటు కవులు ఈతకోట సుబ్బారావు, పాతూరి అన్నపూర్ణ, గోవిందరాజులు సుభద్రాదేవి, పెరుగు రామకృష్ణ, అవ్వారు శ్రీధర్ బాబు, పాయసం సుబ్రమణ్యం, గుండాల నరేంద్ర బాబు, బి. శ్రీమన్నారాయణ టేకుమళ్ళ వెంకటప్పయ్య, గ్రంథాలయం అధికారి మానస, శేషేంద్ర శర్మ, కుటుంబ సభ్యులు గుంటూరు సుబ్రమణ్యం, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ సమాధిని సందర్శించిన పలువురు ఎమ్మెల్యేలు

**అనంతపురం, జులై 16 ప్రభాతవార్త బ్యూరో** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ షమాధి నాగపూర్‌లో ఉంది. అంబేద్కర్ సమాధిని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజుతో పాటు పలువురు ఎమ్మెల్యేలు మంగళవారం సందర్శించి నివాళులు అర్పించారు. అదే విధంగా మీ దయవల్లే మేము రాష్ట్రంలోనూ, దేశంలోనూ ఎమ్మెల్యేలుగా, ఎంపిలుగా ఉన్నావ ంటే మీరు పెట్టిన బిక్ష అని అభిప్రాయపడ్డారు. బడుగు బలహీన వర్గాల ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన వ్యక్తి దళితులుగా ఎమ్మెల్యేలుగా ఎంపిలుగా ఉన్నారంటే ఆ రోజు అంబేద్కర్ చేసిన కృషి అని చెబుతూ అంబేద్కర్ సమాధిని సందర్శించారు.


pnb Housing Finance Limited

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 కె.జి. మార్గ్, న్యూఢిల్లీ-110001.
ఫోన్లు: 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్: www.pnbhousing.com
విజయవాడ బ్రాంచి: #39-3-1, 2వ అంతస్తు, ఆంజనేయులు జూయెల్లర్స్ పైన, MG రోడ్, విజయవాడ-520010

తేదీనాటికి సవరించిన విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క ఛాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("PNBHFL" గా ఇటుపై రిఫరు చేయబడును) డిమాండు నోటీసును జారీ చేసినారు. ఇన్‌స్టాల్‌మెంట్లు/వడ్డీ తిరిగి చెల్లించని కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/నేషనల్ హౌసింగ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం మీ అకౌంట్ నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడిన కారణంగా, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహరుణగ్రహీతలు/హామీదారులందరికీ మా అధీకృత అధికారి ద్వారా సదరు డిమాండు నోటీసు జారీ చేయబడినది. ప్రిన్సిపల్, వడ్డీ వగైరాల యొక్క ఇన్‌స్టాల్‌మెంట్ల చెల్లింపులో మీ ద్వారా విషయాల్లో విఫలమైనారు. రావలసిన బకాయి మొత్తం దిగువ పేర్కొనబడినది. తదుపరి కారణాల వలన మేము భావించునది ఏమనగా, డిమాండు నోటీసు సర్వీసును అతిక్రమించినారు మరియు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద అవసరమైన విధంగా ఈ డిమాండు నోటీసు ప్రచురించబడినది. అప్ టు డేట్ వడ్డీ మరియు ఛార్జీలతోపాటు పైన తెలిపిన మొత్తం ఈ డిమాండు నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా PNBHFL కు చెల్లించవలెనని మీకు ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది, లేనిచో రుణగ్రహీతలు మరియు హామీదారుల యొక్క సెక్యూర్ ఆస్తుల స్వాధీనం చేసుకొనుటతోపాటు సెక్యూర్ ఆస్తులు అన్ని లేదా ఏదైనా ఒకటి లేదా అంతకు మించి దానిపై సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) యొక్క ఏర్పాట్లు అన్ని లేదా ఏదైనా దాని క్రింద PNBHFL ద్వారా అవసరమైన చర్య తీసుకొనబడును. పబ్లిక్ లేదా ప్రైవేటు ట్రీటీ నుండి టెండర్లు, కొటేషన్లు కోరుట ద్వారా బహిరంగ వేలం ద్వారా సెక్యూర్ ఆస్తుల అమ్మకం కొరకు నోటీసు ప్రచురణ తేదీ వరకు మాత్రమే PNBHFL ద్వారా సంభవించు అన్ని ధరలు, ఛార్జీలు మరియు ఖర్చులతోపాటు రావలసిన మొత్తం బకాయి చెల్లింపు/టెండరు క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) యొక్క ఏర్పాట్లను మీరు గమనించగలరు. పబ్లిక్ లేదా ప్రైవేటు ట్రీటీ నుండి టెండరు, కొటేషన్లను పిలుపుట ద్వారా బహిరంగ వేలం ద్వారా సెక్యూర్ అసెట్ల అమ్మకం కొరకు నోటీసు ప్రచురణ తేదీలోగా PNBHFL ద్వారా సంభవించే ఖర్చులు మరియు ఛార్జీలు, ధరలతోపాటు రావలసిన మొత్తం బకాయిలను టెండరు చేయనిచో అటుపై సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి రాబట్టుటకు మీకు అవకాశం లేదు. పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులు ఏదైనా ఇతర విధంగా లేదా అమ్మకం, లీజు ద్వారా గానీ బదిలీ చేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రిందే తదుపరి మీరు నిషేధించబడుదురు.

| క్ర. సం. | రుణ అకౌంట్ నంబరు | రుణగ్రహీత & సహరుణగ్రహీత పేరు/చిరునామా | హామీదారు(లు) పేరు/ చిరునామా | తనఖా పెట్టిన ఆస్తి(లు) | డిమాండు నోటీసు తేదీ | డిమాండు నోటీసు తేదీ నాటికి O/s మొత్తం |
|---|---|---|---|---|---|---|
| 1. | HOU/ VJWD/ 0422/ 984451 B.O.: విజయవాడ | శ్రీ అలమండ వీర సత్యనారాయణ S/o తాతారావు అలమండ ఫ్లాట్ నం.70 పార్ట్, RS నం.822, బ్లాక్ నం.2, వినాయక్‌నగర్, వెంకటాపురం, ఏలూరు LP నం.2/2006, ఇ.నం.6-20 దగ్గర, ఏలూరు, ఆంధ్రప్రదేశ్-534001. వద్ద కూడా అందుబాటులో: 6-308/12, శివ కామాక్షి కాలనీ, చాటపర్రు రోడ్, ఏలూరు, పశ్చిమగోదావరి, ఆంధ్రప్రదేశ్-534002, వద్ద కూడా అందుబాటులో: 7-173, వినాయక్‌నగర్, చాటపర్రు రోడ్, వెంకటాపురం పంచాయతీ, పశ్చిమగోదావరి, ఆంధ్రప్రదేశ్-534002, శ్రీమతి అలమండ పార్వతి W/o అలమండ వీర సత్యనారాయణ, ఫ్లాట్ నం.70 పార్ట్, RS నం.822, బ్లాక్ నం.2, వినాయక్‌నగర్, వెంకటాపురం, ఏలూరు LP నం.2/2006, ఇ.నం.6-20 దగ్గర, ఏలూరు, ఆంధ్రప్రదేశ్-5340001, వద్ద కూడా అందుబాటులో: 6-308/12, శివ కామాక్షి కాలనీ, చాటపర్రు రోడ్, ఏలూరు, పశ్చిమగోదావరి, ఆంధ్రప్రదేశ్-534002, వద్ద కూడా అందుబాటులో: 7-173, వినాయక్‌నగర్, చాటపర్రు రోడ్, వెంకటాపురం పంచాయతీ, పశ్చిమగోదావరి, ఆంధ్రప్రదేశ్-534002, M/S వెంకటేశ్వర ఆయిల్ అండ్ ఫ్లోర్ మిల్. దాని యజమాని అలమండ వీర సత్యనారాయణచే ప్రాతినిధ్యం 6-308/12, శివ కామాక్షి కాలనీ, చాటపర్రు రోడ్, ఏలూరు, పశ్చిమగోదావరి, AP-534002, వద్ద కూడా అందుబాటులో: 7-173, వినాయక్‌నగర్, చాటపర్రు రోడ్, వెంకటాపురం పంచాయతీ, పశ్చిమగోదావరి, ఆంధ్రప్రదేశ్-534002. | N.A. | సెక్యూర్డ్ ఆస్తి వివరాలు: ఆస్తి యొక్క షెడ్యూల్: పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు సబ్-రిజిస్ట్రీ ఏలూరు మండలం, ఏలూరు మునిసిపల్ ప్రాంతం, వెంకటాపురం పంచాయతీ యొక్క RS నం.822, బ్లాక్ నం.2, LP నం.2/2006, ఫ్లాట్ నం.70లో ఉన్న అందులోని RCC భవనంతోసహా స్థలం యొక్క 212 చ.గజాలు యొక్క ఉత్తరం వైపు పైన స్థలం యొక్క 141.33 చ.గజాలు (118.17 చ.మీటర్లు) యొక్క విస్తీర్ణం ఆస్తి యొక్క షెడ్యూల్, సరిహద్దులు: తూర్పు: 33 అడుగుల వెడల్పు రోడ్, దక్షిణం: ఫ్లాట్ నం.70, పడమర: ఫ్లాట్ నం.53, ఉత్తరం: ఫ్లాట్ నం.71. | 05.06.2024 | రూ.35,96,920/- (రూపాయలు ముప్పై ఐదు లక్షల తొంభై ఆరు వేల తొమ్మిది వందల ఇరవై మాత్రమే) 04-06-2024 నాటికి |

ప్రదేశం: హైదరాబాద్, తేది: 17.07.2024

సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.



pnb Housing Finance Limited Ghar Ki Baat

అనుబంధం-IV-A- ఇ-వేలం- స్థిరాస్తి/IES యొక్క బహిరంగ అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ద్వారా చదువబడు రూల్ 8(6) నిర్దేశిత ఇ-వేలం-స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన

నమోదిత కార్యాలయం : 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22, K.G. మార్గ్, న్యూఢిల్లీ-110001, ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్ :-www.pnbhousing.com

బ్రాంచి కార్యాలయం : సవిత ఎడిఫైస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక టెంపుల్ రోడ్, అలెన్ సోల్లీ షోరూమ్ పైన, విశాఖపట్నం-530003

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ప్రత్యేకించి కాలమ్ నెం.A యందు పేర్కొనబడిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు నోటీసు జారీ చేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన కాలమ్ నెం.D యందు తెలుపబడిన స్థిరాస్తు(ల)ను, (కాలమ్ నెం.C యందు పేర్కొనబడిన) వానిని M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటార్, నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనం చేసికొని యున్నారు మరియు దిగువ తెలుపబడిన వివరముల ప్రకారం "ఏది ఎక్కడ" ఉందో అక్కడే, ఏది ఎలాగుందో అలాగే, మరియు ఏదైతే ఉందో దానిని ప్రాతిపదికన అధీకృత అధికారిచే వేలం ద్వారా విక్రయించబడును. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యందు ఇట్టి తేదీ నాటికి సవరింపబడిన విధంగా గల రూల్ 8(6) మరియు 9 ప్రకారం కాలమ్ నెం.A యందు తెలిపిన విధంగా కేసును బట్టి రుణగ్రహీతలు/తనఖాదారులు (మృతి చెంది ఉన్నట్లయితే) వారి యొక్క రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/చట్టబద్ధవారసులు, చట్టబద్ధ ప్రతినిధులు (తెలిసినవారు లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్లు, పాలనాధికారులు, సక్సెసర్లు, అసైనీలకు నోటీసులు ఇవ్వబడుచున్నవి. మరిన్ని సవివరమైన నియమ నిబంధనల కోసం వేలానికి సంబంధించిన M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటార్ ఇవ్వబడిన లింకును, వెబ్‌సైటును అనగా www.pnbhousing.com చూడవచ్చును.

| రుణం నెం, /రుణగ్రహీత పేరు/ సహ-రుణగ్రహీత /హామీదారు(లు) /చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ చేయబడుచున్న మొత్తం & తేది (B) | స్వాధీనత తరహా (C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D) | రిజర్వు వెల (RP) (E) | EMD (RP యొక్క 10%) (F) | బిడ్ సమర్పణకు చివరి తేది (G) | బిడ్ ఇంక్రిమెంటల్ రేట్ (H) | ఇన్‌స్పెక్షన్ తేది మరియు సమయం (I) | వేలం తేది మరియు సమయం (J) | తెలిసిన అభ్యంతరాలు/ కోర్టుకేసులు ఉన్నట్లయితే (K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/VSKP/1217/465956 ప్రదీప్ కుమార్ శర్మ /పూనం శర్మ B.O.: విశాఖపట్నం | రూ. 6,83,873.08 11.10.2022 తేదీ నాటికి | (భౌతికంగా) | ఆంధ్రప్రదేశ్ -530035, విశాఖపట్నం, పద్మనాభం మండలం, బుడ్డి వలస గ్రామం వద్ద ఉన్న సర్వే నం. 57P, 58P, 59P, 60P, 63P, LP నం.97 2017, పేరమ్మ ఆదిత్యలవారి బ్లాక్-సి, పేరమ్మ ఆదిత్యలవారి బ్లాక్-సి, ఓపెన్ ప్లాట్ 10. | రూ. 8,34,000/- | రూ. 83,400/- | 05.08.2024 | రూ. 10,000/- | 22.07.2024 ఉ.11.00గం.ల నుండి సా.5.00 గం.కు మధ్య | 06.08.2024 మ.01.00గం.ల నుండి మ.02.00 గం.కు మధ్య | *లేవు/ తెలియవు |

* దీనికి తదుపరి వడ్డీ, @ 18% P.A వర్తించే తగు వ్యయములు, ఖర్చులు మొ॥నవి చెల్లింపు తేదీ వరకు మరియు/లేదా రియలైజేషన్ వరకు. **PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి యొక్క ఎరుక మరియు సమాచారం మేరకు పైన తెలుపబడిన స్థిరాస్తి పై కాలమ్ నెం. K యందు తెలుపబడినవి తప్పించి మరెటువంటి ఇతర అభ్యంతరములు/క్లెయిమ్‌లు గానీ లేవు. తదుపరి అట్టి అభ్యంతరములు ఉన్నచో, అట్టి వానిని సఫలీకృతులైన కొనుగోలుదారు/బిడ్డరు చెల్లించవలసి యుంటుంది. ఆసక్తి గల కొనుగోలుదారు/ బిడ్డర్లు తెలుపబడిన విధంగా ఏవైనా అభ్యంతరములు ఉన్నచో వాటిని తామే స్వయంగా తెలుసుకోవలసి యుంటుంది.

1. పైన తెలుపబడిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై ఈ తేదీ వరకు PNBHFL యొక్క అధీకృత అధికారి సదరు ఆస్తి విక్రయించేందుకు, కేటాయించేందుకు, మరియు/లేదా అమ్మివేయుటకు ఎటువంటి ఆటంకపరిచే ఆర్డరుగానీ, మరియు కోర్టువారి ఇంజెక్షన్ గానీ లేదు. 2. కాలమ్ నెం.Kలో తెలిపిన విధంగా ఆసక్తి గల కొనుగోలుదారు/బిడ్డరు మరియు ఆసక్తిగల పార్టీలు స్వతంత్రంగా ఏవేని అభ్యర్థనలు వగైరాలు ఉన్నచో, వానిని పర్యవేక్షించుకొనగలరు. కాని టైటిల్‌యొక్క డాక్యుమెంట్ల పరిమితిలో కాదు ఇందుకు సంబంధించిన టైటిల్ PNBHFL కార్యాలయం యందు బిడ్డింగ్‌లో పాల్గొనే ముందు టెండరు/బిడ్ దరఖాస్తునకు ముందు లేదా ఆఫర్లు ఇచ్చే మునుపు అన్ని విధాలుగా పరిశీలించి సంతృప్తి చెందేందుకుగాను లభ్యంగా గలదు. బిడ్డరు బిడ్ ఫారముతోపాటుగా ఈ వేలానికి సంబంధించిన అన్ని నియమ నిబంధనలపై సంతకం చేయవలసి ఉంటుంది. 3. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 9(3) ప్రకారం, బిడ్డర్(లు)/కొనుగోలుదారు అమ్మకపు మొత్తం (బయానాతో కలిపి) అమ్మకపు ధర మొత్తం 25% మొత్తాన్ని చట్ట బద్ధంగా జమచేయవలసి వుంటుంది. దానిని అదే రోజున లేదా మరొక పని రోజున జమ చేయవలెను. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002 యొక్క నిబంధన 9(2)తో ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్‌చే అమ్మకపు ధర యొక్క 25% జమ తర్వాత మాత్రమే బిడ్డర్(లు), అనుకూలంగా విక్రయం నిర్ధారించబడుతుంది మిగిలిన విక్రయపరిగణనకు సంబంధించిన 75% మొత్తం కొనుగోలుదారునిచే, విక్రయ నిర్ధారణ పత్రం మరియు అక్నాలెడ్జ్‌మెంట్ తేదీ నుండి 15 రోజులలోపు జమ చేయవలసి వుంటుంది. ఆ డిపాజిట్ విఫలమయితే, అధీకృత అధికారి విక్రయ పరిగణన పార్ట్‌పేమెంట్ మొత్తాన్ని కోల్పోవలసివుంటుంది. తప్పనిసరి కాలంగా విక్రయ నిర్ధారణ పత్రంలో పేర్కొనబడిన 15 రోజుల యొక్క గడువు తేది 15 రోజులలోగా అమలు చేయవలసి యుంటుంది. మరియు సర్ఫాసి చట్టం యొక్క ఏర్పాటు ప్రకారం సెక్యూర్డ్ ఆస్తి/ఆస్తి పునర్ విక్రయించబడుతుంది. 4. ఇట్టి ఇ-వేలం ద్వారా అమ్మకం విషయంలో తన కార్పొరేట్ కార్యాలయం ప్లాట్ నం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గుర్‌గావ్, హర్యానా 122003 యందు గల M/s. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధీకృత అధికారికి సహాయం చేస్తోంది. వెబ్‌సైట్: www.bankeauctions.com ఆస్తి యొక్క పరిశీలనకు సంబంధించి ఎటువంటి సహాయం కోసమైనా లేదా బిడ్ డాక్యుమెంట్లను పొందేందుకైనా మరియు ఏదైనా ఇతర సందేహా నివృత్తి లేదా రిజిస్ట్రేషన్ కొరకైనా, PNBHFL యొక్క అధీకృత అధికారి అయిన Mr. వల్లూర్ ఉదయ్ భాస్కర్/విజయ్ సుంద్రియాల్ మొబైల్ నం.9703801419/7428193765, ఇ-మెయిల్: auction@pnbhousing.com లేదా www.pnbhousing.com ను సంప్రదించగలరు.

ప్రదేశము: విశాఖపట్నం, తేది: 16.07.2024

సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

ఈ ప్రపంచం మార్పును ద్వేషిస్తుంది. కాని మార్పు మాత్రమే అభివృద్ధిని కనపరచగల ఏకైక సాధనం.

-ఛార్లెస్ కాథరింగ్

# పశుప్రవృత్తికి పగ్గాలెప్పుడు?

చదువుసంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. మంచేదో చెడేదో తెలుసుకునే విచక్షణాజ్ఞానం పెరగాలి. సభ్యతా సంస్కారం వృద్ధి చెందాలి. కానీ దురదృష్టవశాత్తు ఇందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. జరిగిన జరుగుతున్న సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి.మహిళల రక్షణ కొరకు పాలకులెన్ని చట్టాలు చేసినా,మరెన్ని నిబంధనలు విధించినా ఎంతమంది అధికారులను నియమించినా, నేరస్తులపై చర్యలు తీసుకొని కోర్టుల ముందునిలబెట్టి రుజువులు చేసి శిక్షలు విధించినా ఇవేమీ ఆగడం లేదు. ఇందుకు చట్టమన్నా, అది అమలు చేసే అధికారులన్నా భయభక్తులు లేకపోవడమే ఒక కారణం కాగా మద్యం మాదకద్రవ్యాలు కూడా మరొక కారణం.ఆ మత్తులో ఉన్నప్పుడు వారు ఏంచేస్తున్నారో వారికే తెలియకుండాపోతున్నది. భార్యను మద్యంమత్తులో మట్టుపెట్టిన వారెందరో ఉన్నారు. అన్నింటికంటే ముక్కుపచ్చలారని పసికందులను కామంతో కళ్లుమూసుకుపోయి అత్యాచారానికి పాల్పడడం, హత్యచేయడం లాంటి పాశవిక చర్యలకు పాల్పడుతున్నారు. భార్యతోసహా ఇద్దరు పిల్లలను ఉన్నత విద్య అభ్యసించిన ఒక డాక్టరే ఒక వ్యూహం ప్రకారం మట్టుపెట్టిన సంఘటన అందరిని కలచివేస్తున్నది. భార్యకు మత్తు ఇంజక్షన్ఇచ్చి ఆ తర్వాత కన్నబిడ్డలను ఇద్దరిని ముక్కు,నోరు మూసి ఊపిరాడకుండా చేసి హత్యచేసి ఆపై అది రోడ్డుప్రమాదంగా చిత్రీకరించేందుకు చేసిన ప్రయత్నం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దాదాపు సంఘటన జరిగిన నలభై ఎనిమిది రోజుల తర్వాత ఈ దుర్మార్గం వెలుగు చూసింది. మరొక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్న ఆ ప్రబుద్ధుడు తన సౌఖ్యానికి భార్యాబిడ్డలు అడ్డువస్తున్నారని భావించి ఈ ఘోరానికి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఆ డాక్టర్ హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో అనస్తీషియ వైద్యుడిగా పని చేస్తున్నాడు. ఆయనకు ఐదేళ్లలోపు ఉన్న ఇద్దరు ఆడపిల్లలున్నారు. తన ప్రియురాలి కోసం కుటుంబాన్ని మట్టుపెట్టాలని వ్యూహం పన్ని సొంత ఊరికి వెళ్లి తిరిగివస్తూ మార్గమధ్యంలో అధికమోతాదులో భార్యకు మత్తు ఇంజక్షన్ ఇచ్చి మట్టుపెట్టాడు. ఆ తర్వాత ఇద్దరు పిల్లలకు ముక్కు,నోరు మూసిశ్వాస ఆడకుండా చేసి హత్యచేశాడు. కారును ఒకచెట్టుకు బలంగాగుద్ది యాక్సిడెంట్‌గా నమ్మించాడు. అయితే పిల్లలపై కానీ, భార్య శరీరంపై కానీ ఎలాంటి దెబ్బలు లేకపోవడంతో ఆమె తల్లిదండ్రులకు అనుమానాలు వ్యక్తం చేశారు. దర్యాప్తు అధికారులు పోస్టుమార్టం నివేదిక కోసం ఎదురుచూశారు. దాదాపు నలభై ఎనిమిది రోజుల తర్వాత మత్తు ఇంజక్షన్ వల్లనే ఆమె మరణించిందని, పిల్లలు ఇద్దరు ఊపిరాడకపోవడం వల్ల అసువులు కోల్పోయారని నివేదిక రావడంతో డాక్టర్‌ను అరెస్టు చేశారు. ఇలాంటి సంఘటనలు తరచూగా జరుగుతూనే ఉన్నాయి. ఇకహైదరాబాద్ నడిబొడ్డులో పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఇంటికి వస్తున్న ఒక మహిళ సామూహిక అత్యాచారానికి గురైంది. బలవంతంగా కారులో ఎక్కించుకొని ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమె తెల్లవారుజామున వారి నుంచి తప్పించుకొని రోడ్డుపైకి వచ్చి కాపాడండి అంటూ కేకలు వేసింది. సమాచారం అందడంతో బాధితురాలిని పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లి కేసు నమోదు చేశారు. నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇలా మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాల పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. మహిళలపై హింసకు చరమగీతం పాడాలన్న ఉద్దేశ్యంతో ఎంతో కృషి జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ఎన్నోదేశాలు చట్టాలు చేస్తున్నాయి. మరెన్నో పథకాలు ప్రవేశపెడుతున్నాయి. ఇప్పటికే సమాజంలో లక్షలాదిమంది బాలికలు, మహిళలు, రకరకాల హింసకు గురవుతున్నారు. ఇది మానవ హక్కుల తీవ్ర ఉల్లంఘనే. ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఇలాంటి నేరాలకు పాల్పడడం దురదృష్టకరం. కాలేజీల్లో, పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు వేధింపులు అంతకంతకు పెరుగుతున్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన షీ టీమ్స్ లాంటివి కొంతవరకు ఫలితాలు సాధిస్తున్నా తెలుగు రాష్ట్రాల్లో వేధింపుల పర్వం కొనసాగుతూనే ఉంది. కొన్ని సందర్భాల్లో వేధింపులు భరించలేక, అటు పెద్దలకు చెప్పుకోలేక ఆత్మహత్యలకుపాల్పడిన సంఘటనలు ఎన్నోఉన్నాయి. గతవారంలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రేమోన్మాది ఒకరు ప్రేమించిన యువతి తల్లిదండ్రులను దారుణంగా హతమార్చాడు. ఈ విషసంస్కృతి అంతకంతకు పెరిగిపోతుందనేందుకు ఈ సంఘటనలు అద్దం పడుతున్నాయి. పోలీసు రికార్డులు కూడా ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నాయి. ఎందరో ప్రతిభావంతులైన యువతీయువకులు అహర్నిశలు కష్టపడి విదేశాల్లో సైతం గుర్తింపు తెస్తున్నారు. తెలుగు రాష్ట్రాల గౌరవ ప్రతిష్టలను ప్రపంచ పటంలో ప్రత్యేకస్థానాన్ని సంపాదించిపెడుతున్నారు. మరొకపక్క పాశ్చాత్య మోజులోపడి మన సంస్కృతి, సంప్రదాయాలను, మంచిచెడులను పట్టించుకోకుండా మద్యం, మాదకద్రవ్యాల మత్తులో తూగుతూ ఏం చేస్తున్నారో దిక్కుతెలియని పరిస్థితుల్లో కొట్టుకుమిట్టాడుతున్నారు. ఆ సంఖ్యే అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. వీటిని నిరోధించడంలో పోలీసుశాఖ విఫలమవుతున్నదనే చెప్పొచ్చు. ఫలితంగా రకరకాల నేరాలు చోటు చేసుకుంటున్నాయి. ఇందులో భాగంగానే మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. చట్టాలు చేయడంతో సరిపోదు. రాజకీయాలకు అతీతంగా త్రికరణశుద్ధిగా మహిళా రక్షణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన తరుణమిది.

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంత వరకూ విజయం సాధించలేరు.



ఎమర్సన్

ఎక్కువగా చదవడం కాదు. ఉపయోగకరమైన పుస్తకాలు చదవడం ద్వారానే మనిషి శ్రేష్టతను సాధించగలడు.



వర్డ్స్‌వర్త్

## ప్రజావాక్కు



### వ్యవసాయరంగానికి తోడ్పాటు ఇవ్వాలి

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయ రంగం వెన్నెముక వంటిది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందినట్లయితే దేశ ఆర్థిక వ్యవస్థ మూడు పువ్వులు, ఆరు కాయలుగా ముందుకు సాగుతుంది.దేశజనాభాలో 45శాతం మందికి పైగా ప్రజానీకం నేటికి జీవనోపాధి కోసం వ్యవసాయం పైనే ఆధారపడుతున్నారు. అందుకు భిన్నంగా దేశంలో వ్యవసాయరంగం సంక్షోభంలోకూరుకుపోయింది. ఇందుకోసం దేశంలో రైతు రాజ్యం నెలకొల్పేందుకు చిత్తశుద్ధితో కృషిజరగాలి.ఇందుకోసం అందుకుకేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయశాస్త్ర నిపుణులతో సమాలోచనలు చేసి, రైతు ప్రయోజనాలను పరిరక్షించే, వ్యవసాయాన్ని లాభసాటి చేసే నిర్దిష్ట కార్యక్రమాన్ని రూపొందించాలి. దాన్ని చిత్తశుద్ధితో అమలుచేయడానికి జిల్లావారీ యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాలి. నీటి పారుదల సౌకర్యాలు అందుబాటులోకితేవడం,నిరంతర విద్యుత్‌సరఫరా, ఎరువులు, పురుగు మందులు అందుబాటు ధరలకు లభ్యం కావాలి. కాంట్రీబ్యూటరీ క్రాప్ ఇన్సూరెన్స్ స్కీమ్ క్రమబద్ధీకరణ, గ్రామీణ గిడ్డంగులు, కొన్ని గ్రామాల సమూహంగా శీతల గిడ్డంగులు ఏర్పాటు చేయడంవంటి చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### భాషపై పట్టు ఉండాలి

కెజీ టు పీజీ అనేది ప్రభుత్వాలు నిత్యం చెప్పే ప్రాస పదం. భారతదేశం అంతటా రాష్ట్రప్రభుత్వాలు నిర్వహించే కాన్వెంట్లు ఏమీలేవు.తల్లిదండ్రులు తమ పిల్లలు చిన్న వయసులో చక్కని ఇంగ్లీషు శబ్దాలు మాట్లాడాలని, కోరుకుంటారు. అంగన్‌వాడీ కేంద్రాలకు బదులు ఎల్‌కెజి, యుకెజి వరకు ఐదో తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో కాన్వెంట్లను ప్రవేశపెట్టడం మంచిది. ఇంటర్మీడియేట్ విద్యను కార్పొరేట్, ప్రైవేట్ రంగాలనుండి కాపాడాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### పొరుగుదేశాలతో మైత్రి అవసరం

పొరుగు దేశాలతో మైత్రి చాలా అవసరం. ఎక్కడో ఉన్న అమెరికా, రష్యా దేశాలతో మైత్రితో మెలగి మన పొరుగు దేశాలతోశత్రుత్వంఎందుకు?మనదేశం విభిన్న సంస్కృతుల సమ్మేళనం. పశ్చిమాసియాలో ఇజ్రాయిల్‌కు అమెరికా మద్దతునిస్తూ యుద్ధాలకు కారణమవుతుంది.

-ఎస్.ప్రకాశ్, సూర్యాపేట జిల్లా

### మీడియాపై విమర్శలు తగవు

ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియాపై అర్థరహిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సబబో రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి, మాజీ సలహాదారు జుపూడి ప్రభాకర్ ఆలోచించాలి. విజయసాయిరెడ్డి తనపై వచ్చిన ఆరోపణల గురించి ప్రస్తావించకుండా దాన్ని టెలికాస్ట్ చేసిన ముగ్గురుమీడియా ప్రతినిధులపై ఏకపక్షంగా విమర్శ చేయడం సమంజసమా. మీడియా చేసే విశ్లేషణల్లో మీ వ్యక్తిత్వానికి నష్టం వాటిల్లితే పరువునష్టం దావా వేయండి లేదంటే ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేసి న్యాయపరంగా వెళ్లండి. అంతేకానీ నేనేంటో చూపిస్తా పలానా వ్యక్తిని సంవత్సరం కాలం ఎంతగానో వేధించా, నేనూ ఛానెల్ పెడుతా లాంటి మాటలు వాడారు. మీరు ఛానెల్ పెడితే ఆరోపణలు ఉన్న వార్తలు ప్రసారం చేయరా? అర్థరహిత వ్యాఖ్యలు, విమర్శలు చేసేవారిని ఖండిస్తూ వారికి తగిన రీతిలో సమాధానం ఇవ్వాల్సి ఉంది.

-మణిదీప్ పద్మనాభుని, ఊటుకూరు

### మొక్కలను నాటాలి

వనమహోత్సవ కార్యక్రమంలో ప్రజలు పౌరులు స్వచ్ఛందంగా మొక్కలు నాటాలి.వర్షాలు సరైనసమయానికి పడాలని, ఉష్ణోగ్రతలు తగ్గాలని, మన పర్యావరణాన్ని ఓజోన్ పొరను మనం కాపాడుకోవాలని,దీనికోసం మొక్కలపెంపకం చాలా కీలకమని, కలుషితమైన వాతావరణం నిర్మూలించడం చాలా కీలకమని, దీనికోసం చెట్లు చాలా అవసరమని విద్యార్థులకు ప్రజలకు పౌరులను చైతన్యం చేయాలి. వారిని వన మహోత్సవ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలి.ప్రతి పౌరుడు బాధ్యతగా పచ్చదనాన్నిపెంచాలి. భవిష్యత్తు తరాలకు మంచి పర్యావరణాన్ని అందించడం మనందరి బాధ్యత.

-సింగు లక్ష్మీనారాయణ, చింతకుంట, కరీంనగర్‌జిల్లా

### కల్తీ మద్యం

గత రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన నాసిరకం మద్యంతో మద్యానికి బానిసలైన పేదవర్గాలవారు ప్రాణాలు పోగొట్టుకోవడం, తీవ్ర అనారోగ్యానికి గురవ్వడం జరిగింది. అయిదు సంవత్సరాల్లో ఒక్కసారి కూడా ఆ మద్యం నాణ్యతా ప్రమాణాలు పరీక్షించిన దాఖలాలు లేవు. సరఫరాలో,అమ్మకాల్లో పారదర్శకత లేదు. ఆపైన మద్యం వ్యాపారానికి వేల కోట్ల రూపాయలు అప్పు తీసుకువచ్చారు. ఈ మద్యం వ్యాపారంలో చోటు చేసుకున్న అవకతవకలపై విచారణ జరిపించాలి.

-జి. రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# సంపన్నుల సభలో సామాన్యుల కలలు నెరవేరుతాయా?

**పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ సంస్థగా ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా తన విధులను నిర్వర్తించినప్పుడే రాజకీయాలను సేవగా భావించే మధ్యతరగతి, దిగువ మధ్యతరగతితోపాటు సామాన్యులు సైతం చేతిలో చిల్లిగవ్వలేకున్నా చట్టసభకు సభ్యులుగా ఎంపికయ్యే అవకాశాలు సృష్టించబడతాయని అంగీకరించక తప్పదు. ఇది సాధ్యం కావాలంటే ఎన్నికల వ్యయాన్ని ప్రభుత్వమే భరించాలి. ఇవన్నీ జరిగినప్పుడే లోక్‌సభ దేశంలోని మెజార్టీ ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సిసలైన సామాన్యుల సభగా సార్థకత పొంది ప్రజాస్వామ్యవ్యవస్థ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేస్తుందనే మేధావుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు.**



డాక్టర్ నీలం సంపత్

పద్దెనిమిదవ లోక్‌సభకు అధికార విపక్షాల మధ్య నువ్వానేనా అన్నట్లు జరిగిన సార్వత్రిక ఎన్నికల సమరంలో నేడు దేశ పురోభివృద్ధికి అవరోధంగా మారిన పేదరికం,ధరల పెరుగుదల,నిరుద్యోగ,ఆకలి చావులు, విద్యార్థులు, రైతుల ఆత్మహత్యలు, ఉచిత విద్య, వైద్యం, ప్రైవేటీకరణ కబంధహస్తాల్లో చిక్కి అంతర్థానానికి అత్యంత చేరువవుతున్న ప్రభుత్వ రంగసంస్థ ఉనికి శరవేగంతో కొనసాగుతున్న పర్యావరణ విధ్వంసం, మానవాళికి ఊపిరాడకుండా చేస్తున్న కాలుష్యం,మహిళల హక్కుల,మానవ హక్కుల ఉల్లంఘనలు ప్రశ్నార్థకంగా మారుతున్న పత్రికా స్వేచ్ఛ ఇవేవీ రాజకీయ పార్టీల ఎన్నికల ఎజెండాలో కనపడకపోవడం గమనార్హం.సదరు ప్రాధాన్యతాంశాలను తోసిరాజని దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ప్రభుత్వ బొక్కసంపై పెనుభారం మోపే వేల కోట్ల రూపాయల ఖర్చుతో కూడిన ఉచితాలను తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చడం తెలిసినదే. అదే విధంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా కొన్ని రాజకీయ పార్టీలు మత విద్వేషాలను రెచ్చగొట్టేలా మాట్లాడడం, మైనార్టీలు మెజార్టీ ప్రజల మంగళ సూత్రాలను సైతం దోచుకునే ప్రమాదం ముంచుకొస్తుందనీ,వారిసంపదను సైతం మైనార్టీ ప్రజలకే దోచిపెడతారనే ప్రచారం చేయడం బహిరంగ రహస్యమే.మరికొన్ని రాజకీయ పార్టీలు రాజ్యాంగాన్ని రద్దుచేస్తారనీ, రిజర్వేషన్లు ఆగిపోతాయనీ, మైనార్టీలతోపాటు వెనుకబడిన తరగతులకు చెందిన ప్రజలకు రాజ్యాంగపరమైన రక్షణ, ఉద్యోగ అవకాశాలు లేకుండాపోతాయంటూ చేసిన ప్రచారం సైతం హోరెత్తింది. అయితే ఎన్నికల నియమావళిననుసరించి ఇలాంటి ఘటనలలో కొన్ని ఎన్నికల నియమాల ఉల్లంఘనల పరిధిలోకి వచ్చినా వాటిని నియంత్రించాల్సిన చట్టబద్ధమైన బాధ్యత గల ఎన్నికల యంత్రాంగం ఎంత ప్రయత్నించినా ఆశించినస్థాయిలో వాటిని నియంత్రించి ఎన్నికలను సజావుగా నిర్వర్తించిందనే మెప్పును పొందలేకపోవడం బహిరంగ రహస్యమే.భారత ఎన్నికల కమిషన్ డేగ కళ్ల నుండి తప్పించుకుంటూ రాజకీయ పార్టీలు విచ్చలవిడిగా మద్యం పంపిణీ,నగదు పంపిణీతోపాటు ఇతర విలువైన వస్తువులు పంపిణీ లాంటి రకరకాల ఎన్నికల ప్రలోభాలతో ఓటర్లను మభ్యపెట్టడం మామూలుగానే కొనసాగిందని ఎన్నికల పరిశీలకులూ బుద్ధిజీవుల నిశ్చితాభిప్రాయం.అయినప్పటికీ ప్రజాస్వామ్య ప్రియులైన దేశ ప్రజలు ఓటింగ్ ప్రక్రియలో పాలుపంచుకుని అన్ని రాజకీయ పార్టీల అంచనాలను తలకిందులు చేస్తూ ఆశ్చర్యకరమైన తీర్పునివ్వడం గమనార్హం. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రైట్స్ సంస్థ నివేదిక ప్రకారం అధికార, విపక్షమనే తేడా లేకుండా దేశంలో అన్ని రాజకీయ పార్టీల నుండి లోక్‌సభకు ఎన్నికైన వారిలో 93 శాతం మంది కోటీశ్వరులే ఉన్న నేపథ్యంలో సామాన్యుల సభ కాస్త ఆచరణలో సంపన్నుల సభగా మారిందనే సత్యాన్ని జీర్ణించుకోకతప్పదు. ఈ నేపథ్యంలో చేతిలో పైసా లేకున్నా నిష్కల్మషమైన సేవా దృక్పథంతో ప్రజలసంక్షేమం, అభివృద్ధికి కృషి చేయాలనే ఆలోచన ఉన్న మధ్యతరగతి, నిరుపేద వర్గాల ప్రజలు చట్టసభల్లోకి ప్రవేశించడందాదాపు అసాధ్యమనే సత్యాన్ని ఈ ఎన్నికల ఫలితాలు కరాకండీగా తేల్చి చెప్పినట్లయింది. పార్లమెంట్‌లో రాజ్యాంగ బద్ధమైన రిజర్వేషన్లు కలిగిన 126ఎస్సీ, ఎస్టీ పార్లమెంట్ నియోజకవర్గాల్లో సైతం పార్టీలకతీతంగా 67శాతంమంది కోటీశ్వరులే గెలవడం, మిగతావారు కూడా లక్షాధికారులే కావడం మన దేశంలో చట్టసభల్లోకి సభ్యులుగా ఎన్నికవ్వడానికి డబ్బులు అవసరం ఎంతుందో చెప్పకనే చెప్తుండడంగమనార్హం. ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలననుసరించి తొలి విభాగమైన



శాసనసభల కూర్పు సమగ్రంగా ఉన్నప్పుడే సదరు చట్టసభల్లో ప్రజల ప్రయోజనాల పరిరక్షణతోపాటు వారి సమగ్ర అభివృద్ధికవసరమైన చట్టాల రూపకల్పన జరుగుతుంది. నూట నలభై కోట్ల పైచిలుకు జనాభా కలిగిన మనదేశంలో సింగిల్ డిజిట్‌కే పరిమితమవుతున్న ఈ కోటీశ్వరులకు దేశ జనాభాలో సింహభాగంగా కొనసాగుతున్న మధ్యతరగతి, నిరుపేద ప్రజల సమస్యల రుచి ప్రత్యక్ష అనుభవరీత్యా తెలియక పోయినా వారి సమస్యల పరిష్కారం పట్ల ఏ రకమైన ఆసక్తిని ప్రదర్శిస్తారో, అందులో విజయం సాధించడం ద్వారా మెజార్టీ ప్రజల మనస్సులను ఏ మేరకు గెలుచుకుంటారోనంటూ సమాజం ఆతృతగా ఎదురుచూస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఐదుసంవత్సరాల కాలం లో అధికార, విపక్ష హోదాలో కొనసాగబోయే సదరు ప్రజా ప్రతినిధులే తమపై వచ్చిన నేరారోపణలను పటాపంచలు చేస్తూ నూటనలభై కోట్ల మంది ఈ దేశ ప్రజలను, మరీ ముఖ్యంగా బడుగు,బలహీన వర్గాల ప్రజలనూ, మహిళలనూ అన్నిరకాల హింస నుండి కాపాడి వారు సురక్షితమైన ఆనందకరమైన జీవితాన్ని గడపడానికి అవసరమైన చట్టాల రూపకల్పనతోపాటు వాటిని త్రికరణశుద్ధిగా అమలు చేయడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి కృషి చేయాలని పౌర సమాజం ఆశిస్తోంది.మనదేశపు అత్యున్నత చట్టసభయైన లోక్‌సభ ఎన్నికల్లో పార్లమెంట్ సభ్యులుగా పోటీ చేసే అర్హత ప్రామాణికాల ప్రకారం కుల,మత, వర్ణ, వర్గ, ప్రాంత, వివక్ష లేకుండా, అక్షరాస్యత, విద్యార్హతలతో నిమిత్తం లేకుండా ధనిక,పేద, బేధంలేకుండా, వయోజనులైన భారతీయులంతా అర్హులే అయినందునే పద్దెనిమిదవ లోక్‌సభకు 93శాతం మంది కోటీశ్వరులే ఎన్నికైనాఎలాంటి భేషజాలు లేకుండా ప్రజాస్వామ్య ప్రియులంతా దానిని స్వాగతించడం గమనార్హం. ప్రజాస్వామ్యంలో చట్టసభల్లో మెజార్టీ ప్రజలకు సరైన ప్రాతినిధ్యం లభించినప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. మరీముఖ్యంగా బహుళజాతుల సమాహారమైన మనదేశంలో మెజార్టీకులాలకు చెందినవ్యక్తులతోపాటు దేశ జనాభాలో మెజార్టీగాఉంటూ దేశ సంపదను అనుభవించే వీల్లేక మధ్యతరగతి నిరుపేద జీవితాన్ని కొనసాగిస్తున్న ప్రజలకు సదరు చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం లేకపోవడం దురదృష్టకరమే.ఎందుకంటే దశాబ్దాలుగా వారు సమకాలీన సమాజంలో ఎదుర్కొంటున్న అనేక సామాజిక, ఆర్థిక సమస్యలను చట్టసభల్లో వారి ప్రతినిధులుంటేనే స్వానుభవంతో సమగ్రంగా అధ్యయనం చేసి పరిష్కారం పట్ల తగు చొరవతీసుకునే వీలుంటుందని పాలనా నిపుణుల నిశ్చితాభిప్రాయం. ఇందుకేవో అద్భుతాలు జరగాల్సిన పనిలేదు. చైతన్యవంతులైన ఓటర్లే ఎలాంటి ఎన్నికల ప్రలోభాలకు తాయిలాలకు లొంగకుండా తమ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలను తమప్రతినిధులుగా చట్టసభలకు పంపాలి.మరోవైపు దాదాపు సగంమంది పార్లమెంటు నేర చరిత్ర కలిగిన వారున్న నేపథ్యంలో అవిసదరు సభ్యులపై చట్టరీత్యానమోదైన ఆరోపణలు మాత్రమే అయినప్పటికీ అత్యున్నత చట్టసభలోకి ఎలాంటి మచ్చలేని సచ్ఛీలురైన వ్యక్తులు మాత్రమే ప్రవేశించే వెసులుబాటు ఉన్నప్పుడు సదరుచట్టసభనుఆదర్శసభగామారి నేరరహిత సమాజ నిర్మాణంకోసం త్రికరణశుద్ధిగా కృషి చేయగలుగుతుంది. ఇది సాధ్యం కావాలంటే నేర చరిత్ర కలిగిన అభ్యర్థులను ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులుగా ప్రకటించాలి. ఎన్నికల నిర్వహణలో రాజకీయ జోక్యం తగ్గాలంటే గతంలో ఉన్నట్లు ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తిరిగి చేర్చాల్సిన అవసరమెంతైనా ఉంది. అదే విధంగా అవసరమైన ఎన్నికల సంస్కరణలను తీసుకురావడంద్వారా ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినప్పటి నుండి ఎన్నికల ఫలితాలను ప్రకటించేంతవరకు మొత్తం ఎన్నికల ప్రక్రియను ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా నిష్పక్షపాతంగా నిర్వహించాలి. ఈ మొత్తం ఎన్నికల ప్రక్రియన్ ఫోర్త్ ఎస్టేట్‌గా భావించే పత్రికలు, ప్రసార సాధనాలు అనుక్షణం డేగకళ్లతో పర్యవేక్షిస్తూ ప్రతి ఘటనను నిష్పక్షపాతంగా ప్రజల ముందుంచాలి. ఈనేపథ్యంలో పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ సంస్థగా ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా తన విధులను నిర్వర్తించినప్పుడే రాజకీయాలను సేవగా భావించే మధ్యతరగతి, దిగువ మధ్యతరగతితోపాటు సామాన్యులు సైతం చేతిలో చిల్లిగవ్వలేకున్నా చట్టసభకు సభ్యులుగా ఎంపికయ్యే అవకాశాలు సృష్టించబడతాయని అంగీకరించక తప్పదు. ఇది సాధ్యం కావాలంటే ఎన్నికల వ్యయాన్ని ప్రభుత్వమే భరించాలి. ఇవన్నీ జరిగినప్పుడే లోక్‌సభ దేశంలోని మెజార్టీ ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సిసలైన సామాన్యుల సభగా సార్థకత పొంది ప్రజాస్వామ్యవ్యవస్థ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేస్తుందనే మేధావుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. •

# దళితులకు భూపంపిణీ మాటల్లోనేనా?

గుర్రం రాంమోహన్ రెడ్డి

దళితుల జీవన స్థితిగతుల్లో మార్పు తేచ్చేందుకు మెరుగైన జీవనం సాగించేందుకు ప్రవేశపెట్టిన మూడు ఎకరాల భూ పంపిణీ పథకం ఏమైయిందన్నా ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఉపాధి లేక బతుకు బండిలాగుతున్న దళిత వర్గాలకు ఊతమిచ్చేందుకు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం మూణ్నాళ్ల ముచ్చటగా మారింది. భూమిని జాతీయ చేసినప్పుడే నవసమాజం ఆవిష్కరం అవుతుంది. అభివృద్ధి సాధిస్తారని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏనాడో భాసించిన పాలకులు గమనంలోకి తీసుకున్న దాఖలాలు లేవు. మూడు ఎకరాల భూమి ఇచ్చి విద్యుత్, బోరు బావులు, ఏర్పాటు చేసి నిమ్నవర్గాల ఆత్మగౌరవాన్ని పెంచుతామని ప్రకటించిన పథకం అటకెక్కింది. మూడు ఎకరాల భూ పంపిణీపై ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వ వైఖరిని ప్రకటించలేదు. తెలంగాణ 10 జిల్లాలు ప్రస్తుతం 33 జిల్లాల్లో మొత్తం దళితుల జనాభా 80లక్షలపైమాటే. ఎస్సీ జాబితాల్లో 59కులాలుండగా ఇటీవల బుద్దిస్టులను కూడా జాబితాలో చేర్చడంతో 60కి జాబితా పెరిగింది. మొత్తం రాష్ట్ర జనాభాలో దళితుల జనాభా 23 శాతం. 60 కులాలకు 15 శాతం రిజర్వేషన్లు అమలు అవుతోంది.కొన్ని కులాల వారు అభివృద్ధిలో ఆర్థికప్రగతిలో ఇంకా వెనుకబడిఉన్నారు. గత ప్రభుత్వం సదుద్దేశంతో మూడు ఎకరాల భూపంపిణీకి అంకురార్పణ చేసినప్పటికీ పథకం అమలులో సంకల్పం లోపించిందన్న భావన దళితవర్గాల్లో వ్యక్తం అవుతుంది. 2014 ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ ఎన్నికల ప్రణాళికలో పెట్టి, ఆగస్టు 15న నాటి ముఖ్యమంత్రి మూడు ఎకరాలు భూమి పంపిణీ చేస్తామని భరోసా ఇచ్చారు. మరో అడుగు ముందుకేసి 2015 మార్చి 17న అసెంబ్లీలో భూమి లేని




దళితులకు మూడు ఎకరాలు భూమి పంపిణీ చేస్తామని గులాబి దళపతి ప్రకటించారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 6వేల242 కుటుంబాలకు 15వేల 571 ఎకరాల భూమిని మాత్రమే పంపిణీ చేసినట్లు గణాంకాలను బట్టితెలుస్తోంది. ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల్లో సాగుకు యోగ్యమైన భూమి కొనుగోలు చేసిఇవ్వాలని ఉన్నప్పటికీ అందుకు భిన్నంగా సగానికి పైగా సాగుకు అనుకూలంగా లేని రప్పలు, రాళ్లు, బీడు భూములు పంపిణీ చేశారు. సాగుకు అనుకూలంగా లేకపోవడం, పంటవేసుకోవడానికి పెట్టుబడి లేకపోవడంతో దళితులకు కేటాయించిన భూమిని సాగుచేసుకోలేని పరిస్థితి నెలకొంది. కొన్నిచోట్ల భూస్వాములకు చెందినభూమిని పంపిణీ చేయడంతో వివాదాస్పదంగా మారినఘటనలు కూడా లేకపోలేదు. శిఖం, రాళ్లు,రప్పలు ఉన్న భూములు ఇవ్వడంతో సాగుచేయలేమని దళితులు దిగ్భ్రాంతితో మునిగిపోయారు. విభజనతో 10జిల్లాలు కాస్త33జిల్లాలు ఏర్పాటు కావడంతో అమాంతం భూముల ధరలుఅనూహ్యంగా పెరిగినక్రమంలో దళితులకోసం భూములు కొనుగోలు చేయలేమని తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ ప్రకటించింది. అట్టహాసంగా ప్రారంభించిన దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ అర్థాంతరంగా ఆగిపోయింది.అసైన్డ్ భూములు అన్యాక్రాంతంకాగా, వేలాది ఎకరాల భూమిని ప్రభుత్వం లాకున్నట్లుఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అసైన్డ్ భూములు 1977చట్టం ప్రకారం భూములు అమ్మకంగాని, కొనుగోలు చేయడం గాని చెల్లదు. అయినప్పటికీ అసైన్డ్ భూములకు గతప్రభుత్వం పట్టాలు ఇచ్చినట్లు దళిత వర్గాలు ఆరోపిస్తున్నారు.అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీపై కాంగ్రెస్ ప్రభుత్వం విధాన ప్రకటన చేసి దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడుతామని అభయహస్తం ఇవ్వాల్సిన నైతిక బాధ్యత ఉంది. •

# అంతర్జాతీయ కోర్టు లక్ష్యం నెరవేరుతున్నదా?

రామ కిష్టయ్య సంగనభట్ల

ఒక్క అమాయకుడికి కూడా అన్యాయం జరగకూడదన్న సూత్రం న్యాయవ్యవస్థకు పునాది. అంతర్జాతీయ న్యాయ దినోత్సవం, అనేది 'అంతర్జాతీయ క్రిమినల్ జస్టిస్ దినోత్సవం' అని కూడా పిలువబడుతుంది. దీనిని ప్రపంచ వ్యాప్తంగా జులై 17న జరుపుకుంటారు.యుద్ధ నేరాల ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజకీయ నేతలపై విచారణ జరిపేందుకు ఒక అంతర్జాతీయ న్యాయస్థానం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను మొట్టమొదటిసారి 1919లో జరిగిన పారిస్ శాంతి సదస్సులో కమిషన్ ఆఫ్ రెస్పాన్సిబిలిటీస్ తెరపైకి తీసుకొచ్చింది. లీగ్ ఆఫ్ నేషన్స్ఆధ్వర్యంలో నవంబరు 1-16, 1937 మధ్య జెనీవాలో జరిగిన సదస్సులో ఈ అంశాన్ని మరోసారి ప్రస్తావించారు. రెండో ప్రపంచ యుద్ధం సందర్భంగా చోటు చేసుకున్న దురాగతాలపై విచారణ జరిపేందుకు ఒక శాశ్వత అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఏర్పాటుచేయాల్సిన అవసరాన్ని 1948లో మొదటిసారి ఐక్యరాజ్యసమితి సాధారణసభలో గుర్తించారు.రెండోప్రపంచ యుద్ధం తరువాత నాజీ యుద్ధ నేరాలపై దర్యాప్తు జరిపిన ఒక పరిశోధకుడు,న్యూరెంబర్గ్‌లో అమెరికా అధికారిక యంత్రాంగం జరిపిన పన్నెండు సైనిక విచారణల్లో ఒకటైన ఐన్‌శాట్జ్‌గ్రూపెన్ విచారణలో అమెరికా సంయుక్త రాష్ట్రాల ఆర్మీ ప్రధాన న్యాయవాదిగా వ్యవహరించిన బెంజమిన్ బి ఫెరెంజ్ ఒక అంతర్జాతీయ చట్ట పాలన, ఒక అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం ఏర్పాటుకు ప్రధాన మద్దతుదారుగా మారారు. 1975లో ప్రచురించిన 'డిఫైనింగ్ ఇంటర్నేషనల్ అగ్రెషన్ - ది సెర్చ్ ఫర్ వరల్డ్ పీస్' అనే తన మొదటి పుస్తకంలో ఒక అంతర్జాతీయ న్యాయస్థానం ఏర్పాటు కోసం వాదించారు. అలా ఒక శాశ్వత అంతర్జాతీయ న్యాయస్థానాన్ని సృష్టించాలని ప్రతిపాదన రావడంతో 1989లో ఈ ఆలోచనకు రూపకల్పన చేసేందుకు, ముసాయిదాను తయారు చేసేందుకు నడుం బిగించబడింది. యుగోస్లావియా, రువాండాల్లో యుద్ధ నేరాలపై విచారణజరిపేందుకు న్యాయస్థానాలు తొలుత ఏర్పడ్డాయి. దీంతో ఒక శాశ్వత అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం ఏర్పాటు అవసరం మరింత ప్రాధాన్యత పొందింది. ఇందుకు సంబంధించి ఒక ఒప్పందాన్ని ఖరారు చేసే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి సాధారణ సభ జూన్ 1998లో రోమ్ నగరంలో ఒక సదస్సును ఏర్పాటు చేసింది. 21 దేశాలు ఈ ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. ఒప్పందానికి చైనా,ఇరాక్, ఇజ్రాయెల్, లిబియా, ఖతార్, యునైటెడ్ స్టేట్స్, యెమెన్ ఏడు దేశాలు వ్యతిరేకంగా ఓటు వేశాయి. జులై 17, 1998న అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం రోమ్ శాసనం, 120-7 ఓట్ల



తేడాతో ఆమోదించబడింది. ఇదే రోజున అంతర్జాతీయ న్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. ఏప్రిల్ 11, 2002న రోమ్ శాసనం సభ్య దేశాల ఆమోదంతో ఒక బంధన ఒప్పందంగా మారింది. శాసనం న్యాయబద్ధంగా జులై 1,2002 నుంచి అమల్లోకి వచ్చింది. ఐసీసీ (ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు)కు ఆ రోజు తరువాత జరిగిన నేరాలపై మాత్రమేవిచారణ జరిపేఅధికారాన్ని కల్పించారు.18 మంది న్యాయమూర్తులతో కూడిన మొదటి ధర్మాసనాన్ని సభ్యదేశాల సభలో ఫిబ్రవరి 2003లో ఎన్నుకోవడం జరిగింది. ఈ న్యాయమూర్తులు మార్చి 1, 2003న న్యాయస్థాన ప్రారంభ సెషన్‌లో ప్రమాణస్వీకారం చేశారు. అంతర్జాతీయ న్యాయస్థానం అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు రెండూ వేరు వేరు సంస్థలు. వీటి రెండింటికి పరిధి ఉంది. అంతర్జాతీయ న్యాయస్థానం లేదా ప్రపంచ న్యాయస్థానం ఐక్యరాజ్యసమితి ప్రాథమిక న్యాయ అంగంగా నెదర్లాండ్‌లోని హేగ్ నగరంలో గల శాంతిసౌధంలో యున్నది. దీని ప్రధాన కార్యక్రమం, సభ్యదేశాల ద్వారా సమర్పించబడిన 'న్యాయపరవాదనలు' ఆలకించడం, తీర్పుచెప్పడం. అయితే దీని విచారణలు ఎక్కడైనా జరగవచ్చు.ఆగస్టు 2010నాటికి 113దేశాలు న్యాయస్థానంలో సభ్యదేశాలయ్యాయి. దాదాపుగా అన్ని ఐరోపా, దక్షిణఅమెరికా దేశాలు,ఆఫ్రికాలోని సగం దేశాలు ఇప్పుడు దీనిలో సభ్యదేశాలుగా ఉన్నాయి. మానవాళి చరిత్రలో మొట్టమొదటిసారి,ఒక అంతర్జాతీయ న్యాయస్థానానికి ఒక వ్యక్తికి నష్టపరిహారాన్ని మరోవ్యక్తి చెల్లించాలని ఆదేశించే అధికారాన్ని కల్పించారు. ఒక అంతర్జాతీయ న్యాయస్థానానికి ఇటువంటి అధికారం కల్పించడం కూడా ఇదే మొదటిసారి.కనీసం 139 దేశాల్లో అనుమానిత నేరాల గురించి న్యాయస్థానానికి ఫిర్యాదులు అందాయి. ఉత్తర ఉగాండా, డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, దార్ఫూర్ (సూడాన్) రిపబ్లిక్ ఆఫ్ కెన్యా కేసులపై ఈ న్యాయస్థానం విచారణలు చేపట్టింది. న్యాయస్థానం పదహారు మంది వ్యక్తులను దోషులుగా నిర్ధారించింది. వీరిలో ఏడుగురు పరారీలో ఉండగా, ఇద్దరు మరణించారు. (లేదా మరణించినట్లు విశ్వసిస్తున్నారు), నలుగురు నిర్బంధంలో ఉన్నారు. ముగ్గురు స్వచ్ఛందంగా న్యాయస్థానం ఎదుట లొంగిపోయారు. 2007అక్టోబరు 4 నాటికి కనీసం 139 దేశాల్లో అనుమానిత నేరాలకు సంబంధించి విచారణ కర్తకు 2889 సమాచారాలు వచ్చాయి. అయితే ప్రాథమిక సమీక్ష తరువాత, ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులను న్యాయస్థానం అధికారపరిధికి వెలుపలఉన్న పరిస్థితులుగా గుర్తించి తోసిపుచ్చడం జరిగింది. ఐసిసికి 123 సభ్యదేశాల మద్దతు ఉంది.అమెరికా ఆంక్షలనీడలు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు 'ఐసిసి' మీద కూడా పడడం సభ్య దేశాల సహకార లోపం తదితర కారణాలతో ఆశించిన ఫలితం రావడం లేదు. •

# అధ్యక్ష పదవికి ట్రంప్‌ను ఖరారు చేసిన రిపబ్లికన్ పార్టీ

## అమెరికా ఉపాధ్యక్ష పదవికి ఓహాయో సెనేటర్ జెడివాన్ ఎంపిక

**మిల్వాకీ,(అమెరికా), జులై 16:** అమెరికా అధ్యక్ష పదవికి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్ పేరు అధికారికంగా ఖరారు చేసారు. మిల్వాకీలో జరిగిన పార్టీజాతీయ సదస్సులో ప్రతినిధులంతా ఆయన అభ్యర్థిత్వానికి ఆమోదం తెలిపారు. అదే సమయంలో ఉపాధ్యక్ష అభ్యర్థిగా ఒహాయో సెనేటర్ జెడివాన్స్ పేరును ట్రంప్ ప్రకటించారు. మిడిల్‌టన్‌లో జన్మించిన జెడివాన్స్ మెరైన్ విభాగంలో అమెరికాకు సేవలందించారు. కఠినమైన ఆర్థికపరిస్థితుల మధ్య పెరిగారు. వాన్స్ తండ్రి చిన్నప్పుడే వారిని వదిలివెళ్లిపోయారు. వాన్స్ తాతయ్యదగ్గర పెరిగారు. ఓహాయో స్టేట్ యూనివర్సిటీ, యేల్ లా విశ్వవిద్యాలయంనుంచి పట్టభద్రుడయ్యారు. యేల్ లాజర్నల్ సంపాదకుడిగా ఉన్నారు. ఆయన రచించిన హిల్‌బిల్లీ ఎలెజీ పుస్తకం అత్యధికంగా అమ్ముడుకావడంతోపాటు సినిమాగా రూపొందింది. సాంకేతికత ఆర్థికరంగాల్లో ఆయన విజయవంతమైన వ్యాపారవేత్త కూడా. 39 ఏళ్ల వాన్స్ 2022లో అమెరికా సెనేట్‌కు ఎన్నికయ్యారు. మొదట్లో ట్రంప్ విధానాలు విమర్శించిన ఆయన చివరకు విధేయుడిగా మారారు.

**వాన్స్ సతీమణి ఉషా చిలుకూరి:** జెడివాన్స్ సతీమణి తెలుగు మూలాలున్న వ్యక్తి కావడం విశేషం. ఆమె పేరు ఉషా చిలుకూరి వాన్స్. ఆమె తల్లితండ్రులు ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లి అమెరికాలో స్థిరపడ్డారు. ఉషా చిలుకూరి యేల్ యూనివర్సిటీనుంచి చరిత్రలో బ్యాచిలర్ డిగ్రీ పొందారు. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి తత్వశాస్త్రంలో మాస్టర్స్ పూర్తిచేసారు. న్యాయసంబంధమైన విభాగాల్లో సుదీర్ఘంగా పనిచేసారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు జస్టిస్ జాన్ రాబర్ట్స్, జస్టిస్ బ్రెట్ కెవానా వద్ద విధులు నిర్వర్తించారు. కాలిఫోర్నియాలోని శాండియాగో ప్రాంతంలో ఉషా చిలుకూరి పుట్టిపెరిగారు. పటిష్టమైన విద్యానేపథ్యం ఉన్న ఆమె యేల్ యూనివర్సిటీలో లా అండ్ టెక్ జర్నల్‌కు మేనేజింగ్ ఎడిటర్‌గాను, యేల్ లాజర్నల్‌కు ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ ఎడిటర్‌గా పనిచేసారు. నాలుగేళ్లపాటు అదే యూనివర్సిటీలో ఆమె అనేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. అనంతరం కేంబ్రిడ్జి యూనివర్సిటీకి గేట్స్ ఫెలోగా వెళ్లారు. అక్కడ ఆమె లెఫ్ట్‌వింగ్ లిబరల్ గ్రూప్స్‌తో కలిసి పనిచేసారు. 2014లో ఆమె డెమొక్రటిక్ పార్టీకార్యకర్తగా నమోదయ్యాఆరు. యేల్ లా స్కూలులోనే ఉషా, జెడివాన్స్ తొలిసారి కలుసుకున్నారు. 2014లో కెంటకీలో వారు వివాహం చేసుకున్నారు. ప్రత్యేకించి హిందూ సాంప్రదాయంలో కూడా పెళ్లిచేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం. భర్త విజయంలో ఉష కీలకపాత్ర పోషించారు. రాజకీయంగా ఆయనకు అనేక అంశాల్లో అండగా నిలిచారు. హిల్ బిల్లీ ఎలెజీ రచనలో ఆయనకు సాయంగా ఉన్నారు. ఒహాయో సెనేటర్‌గా పోటీచేస్తున్న సమయంలో ప్రచారంలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తన భర్త ప్రజాకర్షక విధానాలతో ముందుకెళుతున్నారని వచ్చిన విమర్శలను ధీటుగా తప్పికొట్టారు. గతనెల ఫాక్స్ అండ్‌ఫ్రెండ్స్‌తో జరిగిన ఇంటర్వ్యూలో భర్త ఉపాధ్యక్ష అభ్యర్థిత్వంపై సందిగ్ధత నెలకొన్నట్లు వెల్లడించారు. 2015నుంచి ఆమె న్యాయసంబంధిత వ్యవస్థలు సంస్థలు, ముంగర్, టోల్స్, ఓస్లాన్‌లో కార్పొరేట్ లిటిగేటర్‌గా కొనసాగుతున్నారు.



# చెవికి బ్యాండేజ్‌తోనే పార్టీ సదస్సుకు హాజరైన ట్రంప్

## ఘనస్వాగతం పలికిన సభ్యులు

**వాషింగ్టన్, జులై 16:** అమెరికా అధ్యక్ష పదవికి రిపబ్లిక్ పార్టీ అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్ పేరుకు ఆమోదం లభించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే పార్టీ జాతీయ సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనస్వాగతం లభించింది. రెండో రోజుల క్రితం ట్రంప్ మృత్యువు నుంచి రెప్పపాటులో తప్పించుకున్న సంగతి తెలిసిందే. ప్రాణాపాయం నుంచి బయటపడిన ఆయన ఈ సమావేశంలో పాల్గొన్నారు. అప్పుడు ఆయన చెవికి బ్యాండేజ్‌తో కనిపించారు. సదస్సు జరుగుతోన్న గదిలోని స్క్రీన్‌పై ట్రంప్ కనిపించగానే సభ్యులంతా హర్షధ్వానాలు చేశారు. ఆయన పేరుతో ఉన్న ప్లకార్డులు ప్రదర్శిస్తూ అనుకూలంగా నినాదాదు చేశారు. ఆయన ఆ గదిలోకి ప్రవేశించగానే 'గాడ్ బ్లెస్ ద యూఎస్ఎ' అని గాయకుడు లీ గ్రీన్‌వుడ్ ఆలపించారు. ఆయన ఆ పాట వింటూ చిరునవ్వులు చిందిస్తూ కనిపించారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా ఎంపికైన ఆయన తన ఆమోదాన్ని తెలుపుతూ ప్రసంగించనున్నారు. ఇదిలా ఉంటే తన ఉపాధ్యక్ష అభ్యర్థిగా ఒహాయో సెనేటర్ జెడి.వాన్స్ పేరును ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. పెన్సిల్వేనియా సభలో కాల్పుల ఘటన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ అసలు నేను మీ ముందు ఇలా ఉండేవాడిని కాదు. కాల్పుల ఘటనలో చనిపోవాల్సి వాడినే. ఇదొక చిత్రమైన పరిస్థితి అని వ్యాఖ్యానించారు. చెవిపై రక్తమోడుతూ పిడికిలి బిగించి నినదిస్తున్నట్లున్న తన ఫొటో గురించి ట్రంప్ మాట్లాడుతూ అది ఎన్నడూ చూడని అద్భుతమైన చిత్రమని అన్నారు. ప్రస్తుత తరుణంలో పార్టీ శ్రేణులు, ప్రజలు మరింత ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. నిజమైన అమెరికా పౌరుల స్వభావాన్ని చాటుకునేలా బలంగా, కట్టుబాటుతో ఉండాలని, దుష్టశక్తులది పైచేయి కానివ్వకూడదని అన్నారు. ట్రంప్ ఏ మాత్రం స్థైర్యం కోల్పోలేదని ఆయన అనుచరులు చెబుతున్నారు.



# ట్రంప్ కోసం ప్రతినెలా రూ.376 కోట్లు

## టెస్లా సంస్థ అధినేత ఎలాన్ మస్క్ భారీ సాయం!



**వాషింగ్టన్, జులై 16:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు పూర్తి మద్దతు ప్రకటించారు స్పేస్‌ఎక్స్, టెస్లా సంస్థ అధినేత ఎలాన్ మస్క్. ఈ క్రమంలోనే ట్రంప్ కోసం భారీ ఎత్తున నిధులు సమకూర్చేందుకు ఆయన సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రతినెలా దాదాపు 45 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు 376 కోట్లు) ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నానని మస్క్ చెప్పినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం వెల్లడించింది. ఈ అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌నకు గానీ, బైడెన్‌కు గానీ తనవైపు నుంచి ఆర్థిక సహకారం ఉండబోదంటూ గతంలో మస్క్ ప్రక టించారు. అయితే, మనసు మార్చుకున్న టెస్లా అధినేత.. ఇప్పటికే మాజీ అధ్యక్షుడి తరఫున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్న పొలిటికల్ యాక్షన్ కమిటీ (పిఎసి)కి పెద్ద మొత్తంలో విరాళం అందించారు. అయితే, ఎంత ఇచ్చార న్నది ఇంకా వెల్లడి కాలేదు. తాజాగా ట్రంప్‌పై కాల్పుల ఘటనతో ఆయనకు పూర్తి మద్దతు ప్రకటించిన మస్క్ ఇప్పుడు మరోసారి విరాళాలు అందించేందుకు ముందుకొచ్చినట్లు తెలుస్తోంది. ట్రంప్‌నకు మద్దతుగా ఏర్పాటైన కొత్త సూపర్ పొలిటికల్ యాక్షన్ కమిటీకి (సూపర్ ప్యాక్) జులై మొదలుకొని ప్రతినెలా 45 మిలియన్ డాలర్లు ఇవ్వాలని యోచిస్తున్నట్లు సదరు కథనం పేర్కొంది. అదే నిజమైతే ట్రంప్‌నకు దక్కే అతిపెద్ద విరాళం మస్క్‌దే కానుంది. ఇప్పటివరకు ఈ సూపర్ ప్యాక్‌కు ప్రముఖ బ్యాంకర్ థామస్ మెలాన్ మునిమనవడు అత్యధికంగా 50మిలియన్ డాలర్ల విరాళం అందించారు. అటు మస్క్ స్నేహితులు కూడా నిధులు సమకూరుస్తున్నారు. ఆ వివరాలన్నీ త్వరలోనే వెల్లడికానున్నాయి. గతవారం ప్రచార ర్యాలీలో మాట్లాడుతుండగా ఓ దుండగుడు ట్రంప్‌పై కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో మాజీ అధ్యక్షుడు ప్రాణాలతో బయటపడగా చెవికి గాయమైంది. ఈ ఘటనపై మస్క్ స్పందిస్తూ.. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌నకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కాగా గత ఎన్నికల సమయంలో ట్రంప్ ట్విటర్‌ఖాతాను బ్యాన్ చేయ గా ట్విటల్ (ఎక్స్)ను కొనుగోలు చేసిన వెంటనే ఆ ఖాతాను పునరుద్ధరించడం గమనార్హం.

## సరిహద్దుల్లో 'ఉగ్ర' కలవరం

# నాలుగు నెలల్లో 22 మంది మృతి

**శ్రీనగర్, జులై 16:** జమ్మూకశ్మీర్‌లో వరుస ఉగ్రదాడులు కలవరపెడుతున్నాయి. ముఖ్యంగా కఠువా, దోడావంటి సరిహద్దు జిల్లాలు వరుస దాడులతో ఉలిక్కిపడుతున్నాయి. గడిచిన 32 నెలల్లో జరిగిన దాడుల్లో దాదాపు 50 మంది భద్రతా సిబ్బంది సహా సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా. నాలుగు నెలల్లోనే అయిదు భారీ ఉగ్రదాడులు జరగ్గా ఆర్మీ కెప్టెన్‌తో సహా 12 మంది భద్రతా సిబ్బంది అమరులయ్యారు. మరో 10మంది సామా న్యులు చనిపోగా 55 మంది గాయపడ్డారు. సరి హద్దు జిల్లాల్లో పదుల సంఖ్యలో ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారనే సమాచారంతో భద్రతా దళాలు ప్రత్యేక ఆపరేషన్‌లతో వారిని మట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల చోటుచేసుకున్న కొన్ని ఉగ్రదాడులను పరిశీలిస్తే.. ఏప్రిల్ 22న రాజౌరీ జిల్లాలో ఓ ప్రభుత్వ ఉద్యోగిని ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఏప్రిల్ 28న ఉధంపుర్ జిల్లాలో ఓ ప్రభుత్వ ఉద్యోగిని ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఏప్రిల్ 28న ఉధంపుర్ జిల్లాలో చోటుచేసుకున్న ఎన్‌కౌంటర్‌లో గ్రామ రక్షక సిబ్బందిలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. మే 4న పూంఛ్ జిల్లాలో జరిగిన ఉగ్రదాడిలో ఒక వాయుసేన సిబ్బంది చనిపోగా, మరో అయిదుగురు గాయపడ్డారు. జూన్ 9న రియాసి జిల్లాలో ఓ పర్యాటక వాహనంపై జరిగిన ఉగ్రదాడుల్లో తొమ్మిది మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. 42 మందికి గాయాలయ్యాయి. జూన్ 11,12 తేదీల్లో కఠువా జిల్లా ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులతో పాటు ఓ సిఆర్‌పిఎఫ్ జవాన్ చనిపోయారు. అదేరోజు దోడా జిల్లాలో ఉగ్రదాడిలో ముగ్గురు ఉగ్రవా దులు హతమయ్యారు. జులై 7వ తేదీన రాజౌరీ జిల్లాలోని ఓ సెక్యూరిటీ పోస్టుపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఇందులో ఓ సైనిక జవాను తీవ్రంగా గాయపడ్డారు. జులై 8న కఠువా జిల్లాలో జరిగిన దాడిలో అయిదుగురు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. జులై 16న దోడా జిల్లాలో జరిగిన ఉగ్రదాడిలో నలుగురు భద్రతా సిబ్బంది అమరులయ్యారు. వీరిలో ఒక ఉన్నతాధికారి ఉన్నారు.



# మా ఉద్యమం ఆగదు.. ఢిల్లీకి మళ్లీ ర్యాలీ చేపడతాం: బికెయు

**న్యూఢిల్లీ, జులై16:** దేశరాజధాని ఢిల్లీ సరిహద్దులో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశాలు కనిపిస్తున్నాయి. పంజాబ్, హర్యానా సరిహద్దులోని శంభూ ప్రాంతంలో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన అడ్డుకట్టల్ని తొలగించగానే ఢిల్లీకి ర్యాలీ చేపట్టే యోచనలో ఉన్నట్లు భారతీయ కిసాన్ యూనియన్ నేతలు చెబుతున్నారు. జంతర్‌మంతర్‌లో గానీ, రామ్‌లీలా మైదానంలో గానీ శాంతియుత నిరసనకు దిగుతామన్నారు. ఈ సారి తమను అడ్డుకున్నా, రహదారిపై బారికేట్లు ఏర్పాటు చేసినా హర్యానా ప్రభుత్వమే బాధ్యత వహించాలని బికెయు స్పష్టం చేసింది. పంటలకు కనీస మద్దతు ధర కల్పించడం తోపాటు వివిధ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కేంద్రానికి వ్యతిరేకంగా రైతులు గత కొన్నాళ్లుగా నిరసన చేపడుతున్న విషయం తెలిసిందే. ఉద్యమంలో భాగంగా ఫిబ్రవరిలో రైతులు చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని భద్రతా బలగాలు అడ్డుకోవడంతో ఘర్షణ తలెత్తింది. అప్పటి నుంచి హర్యానా సరిహద్దులోనే శిబిరాలను ఏర్పాటు చేసుకుని రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఘర్షణల నేపథ్యంలో శింబు సరిహద్దు వద్ద అధికారులు రోడ్డును మూసివేసి, రాకపోకలు నిలిపివేశారు. దీనిపై విచారణ చేపట్టిన పంజాబ్, హర్యానా హైకోర్టు ప్రయాణికుల ఇబ్బందుల్ని దృష్టిలో ఉంచుకుని రహదారిపై ఏర్పాటుచేసిన అడ్డంకుల్ని తొల గించాలని ఆదేశించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ హర్యానా ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం జాతీయ రహదారుల్ని దిగ్బంధించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదంటూ అడ్డంకుల్ని తొలగిం చడం అనివా ర్యమైంది. ఈ క్రమంలో ఢిల్లీకి మరోసారి ర్యాలీ చేపట్టేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. మరోవైపు మార్చిలో ఆందోళనలు నిర్వహించిన సమయంలో అరెస్టయిన నవ్‌దీప్‌సింగ్‌కు సంఘీభావంగా బుధ, గురువారం అంబాలాలో శాంతియుత నిరసన చేపట్టనున్నట్లు భారతీయ కిసాన్ యూనియన్ ప్రకటించింది. ఫిబ్రవరిలో రైతులు, భద్రతా బలగాల మధ్య తలెత్తిన ఘర్షణల్లో శుభ్‌కరణ్‌సింగ్ అనే యువ రైతు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఒకవేళ రైతులు మళ్లీ చలో ఢిల్లీకి పిలుపునిస్తే పరిస్థితులు ఉద్రిక్తంగా మారే అవకాశం ఉంది.



## పాకిస్థాన్‌లో సైనిక స్థావరంపై ఆత్మాహుతి దాడి..

# ఎనిమిది మంది సైనికులు మృతి

**ఇస్లామాబాద్, జులై 16:** పాక్‌లో బన్నూ కంటోన్మెంట్ పై భారీ ఉగ్ర దాడి జరిగింది. ఈ ఘటనకు సంబంధించి నేడు పాక్ ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ విభాగం మీడియాకు దీని సమాచారం తెలియచేసింది. బన్నూ కంటోన్మెంట్‌పై 10 మంది ఉగ్రవాదులు దాడికి యత్నించారు. ఈ క్రమంలో ఉగ్రవాదులు పేలుడు పదార్థాలు నింపిన వాహనంతో గోడను కూల్చివేశారు. ఈ క్రమంలో ఎనిమిది మంది సైనికులు మృతి చెందినట్లు వెల్లడించింది. దీంతో పాక్ సైన్యం కూడా ఎదురుదాడి చేయడంతో దాదాపు 10 మంది ఉగ్రవాదులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఉగ్రదాడి జరిగిన దాదాపు 24 గంటల తర్వాత పాక్ సైన్యం ప్రకటించడం గమనార్హం. దాడి జరిగిన ప్రదేశానికి దగ్గర్లోనే సైన్యానికి చెందిన కీలక సప్లై డిపో ఉంది. తొలుత ఇద్దరు ఆత్మాహుతి దళ సభ్యులు దాడి చేశారని వారి వెనక మరో 8 మంది వచ్చారని అధికారులుచెబుతున్నారు. ఇక్కడ ఉగ్రదాడి పేలుళ్లు 15 కిలోమీటర్ల దూరంలోని డొమెల్ టౌన్‌లోకి స్పష్టంగా వినిపించినట్లు ప్రత్యక్ష సాక్షులు పేర్కొంటున్నారు. కంటోన్మెంట్ ప్రాంతం మొత్తం నల్లటి పొగతో నిండిపోయినట్లు వారు చెబుతున్నారు. బాంబు పేలుళ్ల తీవ్రతకు చుట్టుపక్కల ఇళ్ల గోడలు బీటలు వారినట్లు పేర్కొన్నారు. అఫ్ఘాన్ సరిహద్దుల్లో పాక్ దళాలు తీవ్రస్థాయిలో ముప్పును ఎదుర్కొంటున్నాయి. మరోవైపు అఫ్గాన్‌లోని తాలిబన్లు డ్యూరాండ్ రేఖను అంగీకరించడం లేదు. ఈ ప్రాంతంలో టిటిపి గ్రూపు చాలా చురుగ్గా ఉంది. ఈ గ్రూప్ అఫ్ఘానిస్థాన్‌లో స్థావరాలు ఏర్పాటు చేసుకుని కార్యకలాపాలను నిర్వహిస్తోంది. డిసెంబర్ 2023లో డేరా ఇస్మాయిల్ ప్రాంతంలో సైన్యంపై ఉగ్రవాదులు దాడి చేశారు. నాడు మొత్తం 23 మంది ఆర్మీ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఖైబర్ ప్రావిన్స్‌లో ఉగ్రవాదం గణనీయంగా పెరిగిపోయింది.

# 18న మళ్లీ తెరవనున్న పూరీ 'రత్నభాండార్'

**భువనేశ్వర్, జులై 16:** పూరి జగన్నాథ ఆలయంలోని రత్నభండార్‌ను రానున్న గురువారం మళ్లీ తెరిచేందుకు నిర్ణయించారుర. రత్నభండార్‌లోని లోపలి గదిని తెరవనున్నట్లు జగన్నాథ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ ఎస్జేటిఎ వెల్లడించింది లోపలి గదిలో ఉన్న ఆభరణాలను తాత్కాలిక గదికి తరలించేందుకు గురువారం భాండార్‌ను మళ్లీ తెరుస్తామని ప్రకటించారు. ఆదివారం రత్నభాండార్‌ను 46 ఏళ్ల తర్వాత తెరిచిన సంగతి తెలిసిందే. ఎస్జేటిఎ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ అరబింద పదే,జస్టిస్ బిశ్వంత్ రాత్, పూరి కలెక్టర్ సిద్ధార్థ్ శంకర్ స్వెయిన్‌తోపాటు ఇతర అధికారులు నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. జులై 18వ తేదీన ఉదయం 9.51 నిమిషాలనుంచి 12.15 నిమిషాలమధ్య కాలంలో రత్నభాండార్ తాళాలను ఓపెన్ చేస్తామని, అక్కడ ఉన్న విలువైన వస్తువులను తాత్కాలిక రూమ్‌కు తరలిస్తా మని పురావస్తుశాఖ అధికారులు తమకు సహకరిస్తారని ఈ ఈవెంట్‌ను మొత్తం విడియోగ్రఫీ చేస్తామని జస్టిస్ రాథ్ తెలిపారు. ఆభరణాలను నిక్షిప్తంచేసే తాత్కాలిక వేదికవద్ద సిసిటివిలు అమరుస్తామన్నారు. అగ్నిరోణ చర్యలు తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. జులై 18వ తేదీ ఆలయ నిర్వాహకులు విధించే నిబంధనలకు కట్టుబడి భక్తులు ఉండాలనిఎస్జేటిఎ తన అప్పీల్‌లో కోరింది. లోపలి గదిలో బాక్సులు,అ ల్మారాలను బృందం వీక్షించిందని, అయితే బహుదాయాత్ర, సునాబేషా కార్యక్రమాలు న్నందున బంగారు ఆభరణాలనుస్ట్రాంగ్‌రూమ్‌కు తరలించేందుకు నిరాకరించినట్లు జస్టిస్ రాథ్ తెలిపారు. బయట గదిలో ఉన్న విలువైన వస్తువులను చాంగ్‌డా మేకప్ స్ట్రాంగ్‌రూమ్‌కు తరలించినట్లు చెప్పారు. లోపలి గదికి చెందిన తాళం చెవులను ఆర్కియాలజీకి ఇవ్వబోమని నియమావళి ప్రకారమే తాళాలు తీస్తామని ఆలయ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ అరబండ్ పథే తెలిపారు.



# చాందిపుర వైరస్‌తో ఆరుగురు చిన్నారులు మృతి

**సబర్‌కాంత(గుజరాత్), జులై 16:** గుజరాత్‌లో అనుమానాస్పద వైరస్ కలకలం రేపుతోంది. దీనివల్ల జులై 10నుంచి ఇప్పటివరకూ ఆరుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. మొత్తంగా వైరస్ సోకిన వారి సంఖ్య 12కు చేరిందని ఆరోగ్యశాఖ మంత్రి రిషికేశ్‌పటేల్ వెల్లడించారు. బాధితులు సబర్‌కాంత, ఆరావళి, మహిసాగర్, ఖేడా జిల్లాలకు చెందినవారని మంత్రి తెలిపారు. వారిలో రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లకు చెందినవారు కూడా ఉన్నారని అందరికీ గుజరాత్‌లోనే చికిత్స అందుతున్నదని చెప్పారు. అనుమానిత చాందీపుర వైరస్ వల్లే ఆరుమరణాలు సంభవించాయని ప్రాతమికంగా తెలుస్తోంది. పూర్తిస్థాయి దృవీకరణ నిమిత్తం నమూనాలను పూణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించామని మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఈవైరస్ సోకిన వ్యక్తిలో జ్వరం, ఫ్లూ, మెదడువాపు వంటి లక్షణాలు కనిపిస్తాయి. దోమలు ఇతర కీటకాలద్వారా వ్యాప్తిచెందు తుంది. ఈ వైరస్ అంటువ్యాధికాదని, ఈ వైరస్‌ను అదుపులో ఉంచేందుకు ప్రభావిత ప్రాంతాల్లో కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటివరకూ 18,646 మందిని పరీక్షించినట్లు మంత్రి వివరించారు.

# అధికార బంగ్లాలను ఖాళీ చేయండి

## 200 మందిపైగా మాజీ ఎంపిలకు నోటీసులు

**న్యూఢిల్లీ, జులై 16:** సార్వత్రిక ఎన్నికలు ముగిశాయి. లోక్‌సభలో సభ్యులు ప్రమాణం సైతం పూర్తయింది. అయితే తాజా ఎంపిలకు అధికారిక బంగ్లాలను ప్రభుత్వం కేటాయించాల్సి ఉంది. ఆ క్రమంలో మాజీలుగా మారిన ఎంపిలు.. తమ అధికారిక బంగ్లాలు ఖాళీ చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో లుటియన్స్‌లో కేటాయించిన అధికారిక బంగ్లాలు వెంటనే ఖాళీ చేయాలని దాదాపు 200 మందిపైగా మాజీ ఎంపిలకు ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ మంగళవారం వెల్లడించింది. మరి కొంత మందికి నోటీసులు జారీ చేయాల్సి ఉందని పేర్కొంది. తమకు కేటాయించిన అధికారిక బంగ్లాలు ఖాళీ చేయాల్సిందేనని మాజీ ఎంపిలకు ఈ సందర్భంగా సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఒకవేళ ఖాళీచేయకుంటే వారిని బలవంతంగానైనా ఖాళీ చేయిస్తామని హెచ్చరించింది. అయిలు అయితే లోక్‌సభ రద్ద యిన నెల రోజులలోపు ఎంపిలంతా తమ కేటా యించిన బంగ్లాలను ఖాళీ చేయాల్సి ఉందని పేర్కొంది. లోక్‌సభలో ఎంపిలతోపాటు కేంద్ర మంత్రులకు సైతం అధికారిక బంగ్లాలు కేటా యించాల్సిన బాధ్యత కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖదేనని స్పష్టం చేసింది. నిర్ణీత గడువులోపు మాజీ ఎంపిలు, కేంద్రమంత్రులు తమ అధికారిక బంగ్లాలు ఖాళీ చేయాలని లేకుంటే.. తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. మరోవైపు ఏ కేంద్ర మాజీ మంత్రికి బంగ్లా ఖాళీ చేయాలని తాము నోటీసులు జారీ చేయలేదని స్పష్టం చేసింది. అయితే కేంద్ర మాజీమంత్రి స్మృతిఇరానీ.. అమేధి ఎంపిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. దీంతో ఆమె ఇటీవల తన అధికారిక బంగ్లాను సైతం ఖాళీచేశారని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గుర్తుచేసింది.



# దోడా ఎన్‌కౌంటర్‌లో ఆర్మీ అధికారి సహా నలుగురు జవాన్లు వీరమరణం

**దోడా(శ్రీనగర్), జులై 16:** జమ్ముకాశ్మీర్‌లోని దోడాలో ఉగ్రవాదులతోజరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆర్మీ అధికారిసహా నలుగురు జవాన్లు వీరమరణం పొందారు. దోడా జిల్లాలోని దెసా అటవీప్రాంతంలో ఉగ్రవాదులున్నారనే సమాచారంతో భారత సైన్యం స్థానిక పోలీసులు సోమవారం రాత్రి 7.45 గంటలకు సంయుక్త ఆపరేషన్‌చేపట్టాయి. ఈ క్రమంలో టెర్రిస్టులు భద్రతా సిబ్బందికి మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు ఆర్మీ సిబ్బందితోపాటు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించగా ఆర్మీ అధికారితోపాటు మరోముగ్గురు జవాన్లు మరణించినట్లు అధికారులు తెలిపారు. రాత్రి తొమ్మిదిగంటల సమయంలో ఎన్‌కౌంటర్ ప్రారంభం అయిందని, భారీకాల్పులు జరిగాయని ఇండియన్ ఆర్మీ సోషల్ మీడియాలో ప్రకటించింది. 20నిమిషాలకుపైగా కాల్పులు జరిగాయని వెల్లడించింది. గాయపడినవారిలో పలువరి పరిస్థితి విషమంగా ఉందన్నారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నదని అధికారులు తెలిపారు. ఈ దాడికి పాల్పడింది తామేనని పాకిస్థాన్ ఉగ్ర సంస్థ జైషే మహ్మద్‌కు చెందిన కశ్మీర్ టైగర్ ప్రకటించింది. వారం రోజుల్లో జమ్మురీ జియన్‌లో ఇది రెండో పెద్ద ఎన్‌కౌంటర్.

## మరాఠా కవి ఇంట్లో విలువైన వస్తువులు చోరీ

# గొప్పకవి అని గుర్తించిన దొంగ తిరిగి ఇచ్చేసిన వైనం

**ముంబయి, జులై 16:** ప్రముఖ మరాఠా కవి నారాయణ సర్వే ఇంట్లో వస్తువులు వివిధ ఉత్పత్తులు చోరీచేసిన దొంగ చివరకు పశ్చాత్తాపంతో ఆ వస్తువులను ఆ కవి ఇంటికి స్వయంగా తీసుకెళ్లి అప్పగించినట్లు తెలుస్తోంది. పట్టణప్రాంత ఉద్యోగుల సమస్యలను తన పద్యాల్లో చూపించిన ప్రముఖ కవిగా నారాయణ్‌సర్వేకు పేరుంది. అలాంటిప్రముఖ కవి ఇంట్లో తాను దొంగతనం చేసి తప్పుచేసానని ఎంతో మనస్తాపానికి గురయిన ఆ దొంగ ఆ విలువైన వస్తువులన్నింటినీ తిరిగి ఆయన ఇంటికి తీసుకెళ్లి ఇచ్చేసాడు. ఒక లెడ్ టివిమాత్రం రాయ్‌గడ్‌జిల్లాలోని నేరల్‌ప్రాంతంలోఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆ దొంగచేసిన మంచిపని ఏంటంటే పోలీసుల సమక్షంలోనే ఆ విలువైన వస్తువులన్నింటినీ ఇచ్చినట్లు తేలింది. 84 ఏళ్ల వయసులో సర్వే 2010 సంవత్సరం ఆగస్టు 16వ తేదీ చనిపోయారు. ముంబయిలోనే జనికనమంచిన ఆయన అర్బన్ వర్కింగ్‌క్లాస్ ప్రజల కష్టాలను కళ్లకు కట్టినట్లు తన పద్యాల్లో చూపించేవారు. సర్వే కుమార్తె సుజాతా, ఆమె భర్త గణేశ్ ఘారేలు ఇపుడూ ఇంట్లో నివసిస్తున్నారు. పదిరోజులపాటు వారు తన కుమారుని వద్దకు విరార్ వెళ్లారు. ఆసమయంలో డోర్ లాక్ ఉండటంతో దొంగ గమనించి ఇంట్లో దొంగనానికి పాల్పడ్డాడు. ఇంట్లో కొన్ని విలువైన వస్తువులతోపాటు ఒక ఎల్ఇడి టివిని కూడా తీసుకుపోయాడు. మరుసటిరోజు మరికొన్ని వస్తువులు తీసుకెళ్లేందుకు వచ్చిన ఆ దొంగ నారాయణ్‌సర్వే ఫోటో, కొన్ని స్మృతిచిహ్నాలను గుర్తించాడు. అన్నింటినీ చదివిన దొంగత తాను ఎంతో తప్పుచేసానని భావించి మొత్తం అన్ని వస్తువులను వెనక్కి తెచ్చేసాడు. అంతేకాకుండా ఒక చిన్న నోట్‌ను కూడా గోడపై అంటించాడు. ఒక గొప్ప రచయిత కవి ఇంట్లో దొంగతనంచేసి వాటిని దొంగిలించినందుకు క్షమాపణలు చెపుతున్నట్లు చెప్పాడు. ఆదివారం విరార్ నుంచి వచ్చిన సర్వే కుమార్తె అల్లుడు గోడపై ఉన్న ఆ నోట్ చదివి ఆశ్చర్యపోయారని నేరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శివాజీ ధవ్లే చెప్పారు.కవిగా మారేముందు నారాయణ్‌సర్వే ఒక అనాధగా ముంబయి వీధుల్లో పెరిగారు. ఒక ఇంటిపనివాడిగాను, హోటల్‌లో గిన్నెలు శుభ్రం చేసేవాడిగాను, పెంపుడు జాగిలానికి కేర్‌టేకర్‌గాను పనిచేసారు. అలాగే పాల డెలివరీబాయ్‌గాను,పోర్టర్‌గా కూడా పనిచేసారు. మరాఠి సాహిత్యంలో సర్వే పట్టణప్రాంతాల్లోని ఉద్యోగుల జీవనసమస్యలపై ఆయన రాసిన పద్యాలు, కవితలు ఎంతోప్రాచుర్యం పొందాయి.



# భద్రతా లోపాలకు ప్రభుత్వానిదే బాధ్యత: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, జులై16 :** జమ్మూకశ్మీర్‌లోని ఉగ్రదాడిపై ప్రతిపక్ష నేత నేత రాహుల్‌గాంధీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం నిలవాలని పిలుపు నిచ్చారు. గత కొన్ని నెలలుగా భారత సైన్యంపై ఉగ్రదాడులు పెరగడం ఆందోళనకరమని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పరిస్థితికి ప్రభుత్వ విధానాలే కారణమని విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.'నేడు జమ్మూకశ్మీర్‌లో అమరులైన సైనికులకు నివాళి. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాను. ఒక దాని తర్వాత మరొకటి ఉగ్రదాడులు జరగడం ఆందోళనకరం. ఈ వరుసదాడులు అక్కడి పరిస్థితులను తెలియజేస్తున్నాయి. బీజేపీ తప్పుడు రాజకీయాల ఫలితాలను సైనికులు, వారి కుటుం బాలు అనుభవిస్తు న్నాయి. ఈ భద్రతా వైఫల్యానికి ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలి. దేశ సైనికులకు హాని చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. దేశం మొత్తం ఉగ్రవాదానికి వ్యతి రేకంగా నిలబడాలి' అని రాహుల్ తన ట్విటర్ ఖాతాలో పేర్కొన్నారు.



## విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

ఆనందపురం, జూలై 16, ప్రభాతవార్త



విద్యార్థులు చిన్న వయసు నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని సమాజభివృద్ధి కోసం పాటు పడాలని పందలపాక ఐటీబీపీ డిప్యూటీ కమాండెంట్ రమేష్ సేనాపతి చెప్పారు. మండలంలోని వెల్లంకిలో ఉన్న రవీంద్ర భారతి పాఠశాలలో మంగళవారం ఇన్స్పైర్ టూర్ పేర్తిని కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ కమాండెంట్ రమేష్ సేనాపతి మాట్లాడుతూ తమ విధి నిర్వహణలో గల బాధ్యతలు సాధించిన విజయాలు తెలియజేశారు. విద్యా సంస్థల చైర్మన్ మణి మాట్లాడుతూ విత్తక్తి అంకితభావం, నిబద్ధత, వంటి లక్షణాలు అలవర్చుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని చెప్పారు. విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలను అందజేశారు. నార్త్ ఆంధ్రా జోనల్ ఇన్చార్జి ఎస్ వెంకటేశ్ ప్రిన్సిపాల్ ఆర్ ఉమామహేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాల తెరుచుకోదు.. పౌష్టికాహారం కానరాదు!

### 'జాజులబంద' గిరిజనుల ఫిర్యాదుతో కదిలిన 'అధికార'యంత్రాంగం

కొయ్యూరు, జూలై16, ప్రభాతవార్త



'సర్దైన రోడ్డులేదు. గ్రామంలో నెలలతరబడి పాఠశాల తెరుచుకోదు, గర్భిణీలు, బాలింతలకు అంగన్వాడీ ద్వారా అందాల్సిన పౌష్టికాహారం కానరాదు' అంటూ మండలంలోని మూలపేట పంచాయతీ, మారుమూల జాజుల బంద గిరిజనులంతా జిల్లాకలెక్టర్ కు వాట్సాప్ ద్వారా చేసిన ఫిర్యాదుతో అధికారయంత్రాంగంలో కదలిక వచ్చింది. జిల్లాకలెక్టర్ ఆదేశాలమేరకు ఎంఇఓలు బోడ నాయుడు, రాంబాబు తదితరులు మంగళవారం జాజులబంద గ్రామానికి వెళ్ళి విచారణ నిర్వహించారు. ఈ విచారణలో రీఓపెనింగ్ నుండి పాఠశాల తెరుచుకోలేదని, మిడ్డేమీల్స్ అందించలేదని నిర్ధారణైంది. గోరెడ్డి ఎస్ఎల్టిని ఆదేశాలమేరకు గ్రామాన్ని సందర్శించిన అప్పటి జిల్లాకలెక్టర్ పాఠశాలను మంజూరు చేసారు. కాగా ఈ పాఠశాల రీఓపెనింగ్ అనంతరం తెరుచుకోకపోవడంపై గిరిజనులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు నివేదిక అందించనున్నట్లు, అలాగే ఇకపై పాఠశాల క్రమతప్పకుండా తెరుచుకునేలా చర్యలు చేపట్టనున్నట్టు విచారణాధికారులు తెలిపారు. పౌష్టికాహారం అందని ద్రాక్షలా మారిందని గ్రామానికి చెందిన వెంకటరావు, మర్రి కామేష్, ఆరోపించారు. గతంలో జాజులబంద, నీళ్లబంద, పిత్రిగెడ్డ, పెద్దగరువు గ్రామాలకు చెందిన గిరిజనులంతా చందాలు వేసుకుని రోడ్డును నిర్మించుకునే ప్రయత్నం చేసామన్నారు. తమ గ్రామసమస్యలపై జిల్లాకలెక్టర్ స్పందించి, స్వయంగా పరిశీలించి రోడ్డునిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జాజులబంద గిరిజనులు కోరుతున్నారు.

## శ్రీ వేంకటేశ్వరస్వామి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన జగన్నాథుడు

చోడవరం, జూలై 16, ప్రభాతవార్త



జగన్నాథ స్వామి వారి రథోత్సవంలో భాగంగా ఐదురోజు సోమవారం స్వామి వారు శ్రీ వేంకటేశ్వరస్వామి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ఈ నెల 17వ తేదీ వరకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ పది రోజులు స్వామివారు రోజుకో అవతారంలో భక్తులకు దర్శనమిస్తారు. చోడవరంలో గల శేషసాయిస్వామి ఆలయంలో ఉపాలయంగా శ్రీ జగన్నాథ స్వామి వారు పూజలు అందుకుంటున్నారు. ప్రతి ఏడాది ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తుంటారు. అర్చకులు సుదర్శనం సీతారామాచార్యులు ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

## పరాయి పంచన ప్రాథమిక పాఠశాల నిర్వహణ

### - ఏడేళ్ళుగా భవనం లేక విద్యార్థులకు ఇక్కట్లు

ఆనందపురం, జూలై 16, ప్రభాతవార్త

ప్రాథమిక పాఠశాలకు సొంత భవనం లేక ఏడేళ్ళుగా పరాయి పంచన తరగతులు వెల్లదీస్తున్న వైనం ఇది. పాఠశాలలకు అన్నీ సౌకర్యాలు కల్పిస్తున్నామని పాలకులు తెలుపుతున్నా ఆ పాఠశాల విషయంలో మాత్రం నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతోంది భవన నిర్మాణానికి నిధులు మంజూరైనా అధికారులు స్థలం సమకూర్చక పోవడంతో ఏడేళ్లుగా భవన నిర్మాణానికి నోచుకోలేదు ఏడేళ్లుగా భవన నిర్మాణానికి నిధులు మంజూరైనా అధికారులు స్థలం సమకూర్చవంగాయితీ గొంపవానిపాలెం ప్రాథమిక పాఠశాల ఇది ఇక్కడ 40ఏళ్లక్రితం ప్రాథమిక పాఠశాలను ప్రారంభించి భవనాన్ని నిర్మించారు. బాగా ఆ భవనం శిధిలం కావడంతో ఏడేళ్ళ క్రితం భవనాన్ని విడిచి పెట్టి ప్రమాదాలు సంభవిస్తాయని నేలమట్టం చేశారు. అప్పటి నుంచి గ్రామంలో గల అసంపూర్తి భవనంలో ఉపాధ్యాయులు తరగతులను నిర్వహిస్తూ వస్తున్నారు. పాత భవనం స్థలంలో కొత్త భవనం నిర్మించాలని ప్రయత్నాలు చేయగా ఆ స్థలం గ్రామ మధ్యలో ఉండటంతో వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది దీంతో ప్రత్యామ్నాయ స్థలం చూపించాలని గ్రామస్తులు అధికారులు చుట్టూ తిరిగిన ఫలితం లేకుండా పోయింది. గ్రామస్తులు ఆనుకొని బాలుకుపాలెం రెవెన్యూ పరిధిలో స్థలం ఉన్నా అక్కడ భవన నిర్మాణానికి గ్రామస్తులు అడ్డు చెప్పడంతో ఆ ప్రయత్నం కూడా విఫలమైంది. అప్పటి నుంచి ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రస్తుతం అక్కడ పదిమంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు ఇప్పటికైనా స్పందించి భవన నిర్మాణం చేపట్టకపోతే విద్యార్థుల సంఖ్య తగ్గిపోయి పాఠశాల మూతపడే పరిస్థితి ఏర్పడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఆశ్రమ పాఠశాల హాస్టల్‌ను ఆనుకొని నిలిచిన మురుగు

### దుర్గంధంతో ముసురుకుంటున్న దోమలు, ఈగలు -విద్యార్థినులకు పొంచి ఉన్న ప్రమాదం

చింతూరు జూన్ 16 ప్రభాతవార్త



చింతూరులోని ప్రధాన రహదారి ప్రక్కనే ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల ఉంది.ప్రధాన రహదారి ప్రక్కనే ఉన్న ఈ ఆశ్రమ పాఠశాలతో పాటు బాలికల యస్.యం.యస్ హాస్టల్,ఎదురుగా బోయ్స్ హాస్టల్ ఉన్నాయి.బాలికల యస్.యం.యస్.హాస్టల్ ముందు నుంచి మొదలు కొని, బాలికల ఆశ్రమ పాఠశాల, ఆర్టీసి బస్టాండ్ వరకు నిలువుగా మురుగు నీరు పెద్ద కాలువను తలపిస్తుంది.దుర్గంధం వెదజల్లుతున్న మురుగు నీటితో ముక్కులు పగిలిపోయే పరిస్థితి.దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ఈగలు ముసురుకుంటున్నాయి. అసలే వానాకాలం. అంటువ్యాధులు, విషజ్వరాలు ప్రబలే కాలం.పైగా ఏజెన్సీ. మలేరియా, డెంగ్యూ భయం. ఇటువంటి పరిస్థితుల్లో దుర్గంధాన్ని పీలుస్తు విద్యార్థినులు కాలం వెళ్లదీసే పరిస్థితి.ప్రధాన రహదారి ప్రక్కనే ఉండి నిత్యం అధికారులు,ప్రజా ప్రతి నిధులు తిరిగే ప్రాంతం. ఇలాంటి కట్టెదుటున్న కనిపిస్తున్నా నిర్లక్ష్యంతో విద్యార్థినిలు,విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉంది.ఇప్పటికైనా అధికారులు తక్షణం స్పందించి మురుగునీటిని దొలగించి దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది.మరి అధికారులు ఏమేరకు స్పందిస్తారో వేచిచూడాలి.




## చింతూరులో గోసంరక్షణ సమితి ఏర్పాటు

చింతూరు, జూన్ 16, ప్రభాతవార్త

చింతూరు కేంద్రంగా గో సంరక్షణ సమితి ఏర్పాటు మంగళవారం జరిగింది. అధ్యక్షులుగా ఎర్రం శాశి, కార్యదర్శిగా కొట్ల సూర్యప్రకాష్, రామారావు, రాజకుమార్, పోసిశ్వరరావు, జంపన్న, కొట్ల బాబ్జా, కమల్, అయ్యప్ప, శేఖర్ తదితరులు ఉన్నారు.

## జగ్గారంలో ఘనంగా లాంబాడీల సీతల పండుగ


చింతూరు జూన్ 16 ప్రభాతవార్త



చింతూరు మండలం జగ్గారం గ్రామములో సీతల పండుగ ఉత్సవాన్ని స్థానిక లంబాడీలు ఘనంగా నిర్వహించారు. ఈ పండుగలో లంబాడీలు యువతి యువకులు, చిన్న పెద్ద తేడాల్యం లేకుండా గ్రామములో ఉండే భారీరావు, నాయక్, బులాడీయా కల్లి ఏడుగురు అమ్మ వార్లను ఒక్కచోట చేరి పూజలు నిర్వహిస్తారు. పాడి పంటలు, పిల్లాపాపాలు, పండలు దేవతలు చల్లగా చూడాలని మొక్కులు చెల్లిస్తారు. ఇందులో శీతల భవాని, కెంకాలీ, తుల్జాభవాని, హింగ్లా భవాని, ద్వారాల్లి భవాని, మెరమా, అనంతరం లుకాడియా పేర్లతో పూజలు నిర్వహించారు. గ్రామపెద్దలు తేజత్ రాము,గుగులోత్ లాల్‌చంద్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ తాగిన మత్తులో వీరంగం -ఆరోగ్యకేంద్రంలో మందులు, ఫర్నిచర్ ధ్వంసం

మాకవరపాలెం జూలై 16 ప్రభాతవార్త



వాలంటీరు తాగిన మత్తులో వీరంగంచేసి హెల్త్‌సెంటర్ లో మందులతోటు పరి న్చర్ ధ్వంసం చేసిన సంఘటనపై ఫిర్యాధు. ఈమేరకు మంగళవారం మండలంలోని గిడుతూరు హెల్త్‌సెంటర్(అరోగ్యకేంద్రం)లో జరిగిన సంఘ టనపై పోలీసులకు ఇచ్చిన సంఘనపై స్థానిక పోలీస్- స్టేషన్‌లో అరోగ్యకార్యకర్త నాగలక్ష్మి అశాకార్యకర్త పాసెపు రత్నంతో కలిసి ఫిర్యాధు చేసారు. దీనికి సంబందించి వివ రాలు ఇలా ఉన్నాయి. గిడుతూరులో ప్రవేటు భవ నంలో నిర్వహిస్తున్న అరోగ్యకేంద్రంలో మంగళవారం అగే గ్రామానికి చెందిన మూకల రమణబాబు (గ్రామ వాలంటీర్) మధ్యం సేవించి వచ్చాడని మందులు కావాలని అడిగినట్లు తెలిపారు. ఈక్రమంలో గ్రామంలో కొంతమంది మధ్యం సేవంచి వచ్చిన రమణబాబు చూసి ముక్కుమూసి కోవడం గమనించినట్లు తెలిపారు.దీంతో ఒక్కసారిగా మద్యం మత్తులో ఉన్న అయన అసహనానికి గురై అక్కడున్న మందులతో పాటు పర్నిచర్ ధ్వంసం చేసినట్లు ఫిర్యాధులో పేర్కొన్నారు.అదే క్రమంలో అశాకార్యకర్త పాసెపు రత్నంపై కుర్చీ విసరడంతో స్వల్పగాయా లయినట్లు తెలిపారు. అంతటితో అగని రమణబాబు సెంటరులో ఉన్న మందులు పర్నిచర్ పుస్తకాలు ధ్వంసం చేయడంతోపాటు మాపై దుర్భాషలు అడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## స్కోడా ఎస్‌యువి త్వరలో ఆవిష్కరణ

ఆరిలోవ, జూలై 16, ప్రభాతవార్త

ఆకర్షించే భద్రతా ప్రమాణాలతో స్కోడా కార్లలో సరికొత్త ఎస్ యు వి త్వరలో మార్కెట్‌లోకి రాబోతుందని మీడియా ప్రతినిధి తెలిపారు. త్వరలో స్కోడా ఆటో ప్రపంచ వ్యాప్తంగా దాని 129వ వార్షికోత్సవం జరుపుకోబోతోందని అదే సమయంలో భారతదేశంలో 24వ వార్షికోత్సవం జరగనుందని ఈ సందర్భంగా 2024లో కొత్త కాంపాక్ట్ ఎస్‌యువి ప్రకటనతో వినియోగదారులకు అద్భుతమైన కారుని అందించబోతోందని స్కోడా ఆటో ఇండియా, దీనికి సంబంధించి స్కోడా ఆటో ఇండియా సరికొత్త కారు యొక్క రెండో గ్లింప్స్‌ని విడుదల చేసిందన్నారు. ఎస్‌యువి డిజైన్ విడుదల సందర్భంగా స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జానెబా మాట్లాడుతూ మా సరికొత్త ఎస్ యు వి ప్రకటనలో 2024 ఏడాదిని ప్రారంభించామన్నారు.

## జాతీయ కుష్టి నిర్మూలనా సర్వేలో అందరూ పాల్గొనాలి : డా.సుష్మ

### అతిసార వ్యాధి నుంచి చిన్నారులను రక్షించాలని ర్యాలీ

రాజవొమ్మంగి, జూలై 16, ప్రభాతవార్త



జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలనా పక్షోత్సవాల్లో భాగంగా ఇంటింటా ఈనెల 18 తేదీ నుండి అగష్టు రెండో తేదీ వరకూ నిర్వహించే సర్వేలో అంగన్‌వాడీవర్కర్లు, ఆశవర్కర్లు, వైద్యసిబ్బంది పాల్గొని పూర్తి చేసి నివేదికను ఇవ్వాలని రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.సుష్మ అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి పిహెచ్‌సిలో కుష్టి వ్యాధి సర్వే, డయేరియా, సికెల్‌సెల్ ఎనీమియా, బిసిజి వ్యాక్సిన్, జ్వరాల సర్వేపై సమావేశాన్ని నిర్వహించారు. డా.సుష్మ మాట్లాడుతూ కుష్టి వ్యాధి నిర్ధారణ సర్వేలో బాగంగా శరీరంపై ఎరుపు రంగు రాగివర్ణపు స్వర్స లేని మచ్చలు ఉన్న అనుమానిత రోగ లక్షణాలు ఉన్నవారిని పిహెచ్‌సి తరలించి ప్రాథమిక స్థాయిలోనే వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలన్నారు. అతిసార వ్యాధి నుండి చిన్నారులను రక్షించడంటూ డా.సుష్మ ఆద్వ ర్యంలో ర్యాలీని నిర్వహించారు. చిన్న పిల్లలుల్లో వచ్చే అతిసార వ్యాధిని గుర్తించి ఓఆర్‌యస్ అందించి పిహెచ్ సికి వైద్యసేవలకు తీసుకుని రావాలని డా.సుష్మ అన్నారు. సికెల్‌సెల్ ఎనీమియా, బిసిజి వ్యాక్సిన్, జ్వరాలు సర్వే కూడా వైద్యాధికారిణి వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాలు ద్వారా అందించే పౌష్టికాహార సేవలపై సూపర్ వైజర్ అరుణలత వెల్లడించారు. డా.సుష్మ, ఐసిడియస్ సూపర్‌వైజర్ పి.అరుణలత, సిహెచ్‌ఓ పద్మావతి, హెచ్‌వి లక్ష్మమ్మ, ఎఎన్ఎమ్‌లు మహేశ్వరి, బాలమ్మ, సుజాత, భవాని, కృష్ణకుమారి, రత్నకుమారి, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## రైలు ట్రాకు ఆవలి గ్రామాలకు ఆర్టీసీ సర్వీసులు : ప్రారంభించిన ఎమ్మెల్యే గణబాబు

గోపాలపట్నం, జూలై 16, ప్రభాతవార్త



ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తున్న రైలు ట్రాకు ఆవలి గ్రామాల ప్రజల కల నేటికి నెరవేరింది. రైలు ట్రాకుల కారణంగా రాకపోకలకు పడుతున్న తీవ్ర ఇబ్బందులకు పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు చొరవతో తెరపడింది. సుమారు 14 గ్రామాల ప్రజలకు ఆర్టీసి సేవలు అందుబాటులోకి రావడంతో వారంతా ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. వివరాలలోకి వెళ్తే... గోపాలపట్నం గ్రామంలోని రైల్వే లైన్ల కారణంగా కొత్తపాలెం, చంద్రనగర్, సంతోష్‌నగర్, యల్లపువానిపాలెం తదితర 14 గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దశాబ్దాల కాలంగా వీరంతా సొంత వాహనాల మీదే ఆధారపడుతూ నగరానికి ప్రయాణం కడుతున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పశ్చిమ నియోజకవర్గం నుంచి గెలుపొందిన గణబాబు ఈ సమస్యపై దృష్టి సారించారు. గణబాబు చొరవతో పాతగోపాలపట్నం, చంద్రనగర్ ప్రాంతాలలో రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జిలను ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఈ విషయాన్ని ఆర్టీసి అధికారుల దృష్టికి తీసుకువెళ్ళిన గణబాబు ఆర్టీసి బస్సుల సేవలను రైలు ట్రాకు ఆవలి గ్రామాల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ మేరకు అంగీకరించిన అధికారులు ఏర్పాటు చేసిన ఆర్టీసి సేవలను గణబాబు మంగళవారం ప్రారంభించారు. ఇక నుంచి 300 ఎస్ నంబరు గల ఆర్టీసి బస్సు కాంప్లెక్స్ నుంచి బయలుదేరి రైలు ట్రాకు ఆవలి గ్రామాలను కలుపుకుంటూ సబ్బవరం వరకు అలాగే తిరుగు ప్రయాణాన్ని కల్పిస్తుంది గణబాబు మాట్లాడుతూ గ్రామస్థులకు ఆర్టీసి సేవలందేలా చొరవ చూపిన అధికారులను అభినందించారు. కార్పొరేటర్లు డివి.రమేష్, బి.రమణ, ఆర్టీసి రివిజనల్ మేనేజర్ అప్పలరాజు, డిప్యూటీ సిటిఎం.సత్యనారాయణ, సింహాచలం బస్సుడిపో డిఎం రాజశేఖర్ పాల్గొన్నారు.

## సింహగిరి ప్రదక్షిణ విజయవంతం చేద్దాం

### మధ్యాహ్నం మూడు గంటలకు శ్రీవారి పుష్ప రథం ప్రారంభం -లక్షలాది మంది భక్తులు రాక ..భారీగా ఏర్పాట్లు -రెండురోజులపాటు ఆర్జిత సేవలు రద్దు -స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, వివిధ విభాగాల అధికారలతో సమావేశం -కొండ చుట్టూ స్టాల్స్ ఏర్పాటు -290 మొబైల్ టాయిలెట్లు -అప్పుఘర్ నుండి తొలిపావంచా వరకు ట్రైల్ రన్ -గిరి ప్రదక్షణ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్

సింహాచలం, జూలై 16 ప్రభాతవార్త

శ్రీవరహ లక్ష్మినృసింహస్వామివారి దేవస్థానంలో ఈనెల 20న జరిగే గిరిప్రదక్షిణ ఉత్సవాలను సమిష్టిగా విజయవంతం చేయాలని ఆలయ ఇవో శ్రీనివాసమూర్తి పిలుపునిచ్చారు. భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలకు సంబంధించి మంగళవారం స్థానిక కల్యాణ మండపంలో అధికారులతో వివిధ విభాగాలు ఉన్నతాధికారలుతో ప్రత్యేకంగా సమన్వయ సమావేశం నిర్వహించారు. గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ లక్షలాది మంది భక్తులు గిరిప్రదక్షిణకు హాజరయ్యే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాల్సిన భాధ్యత ఉందన్నారు. 20న మధ్యాహ్నం 4గం.లకు కొండ దిగువన దేవస్థానం బస్టాండ్‌లో స్వామి పుష్పరథం ప్రారంభమవుతుందన్నారు. ఆలయ ధర్మకర్త, ప్రజ ప్రతినిధులు, జిల్లా అధికారులు, వైదిక పెద్దలు, పుష్ప రథయాత్రను కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తారని చెప్పారు.

#### దేవస్థానం ఆధ్వర్యంలో 25 స్టాల్స్ ఏర్పాటు

సింహచలంలో దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల కోసం 25స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ఇవో తెలిపారు. వివిధ ప్రాంతాల్లో 210 మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేస్తున్నమన్నారు. పారిశుధ్యనికి సంబంధించి జివిఎంసి సహకారం తీసుకుంటున్నమన్నారు.

#### సింహగిరిపై మూడుసార్లు ప్రదక్షిణ...

కొండ చుట్టూ నడవ లేని భక్తులు కోసం సింహగిరిపై మూడు సార్లు ప్రదక్షిణ చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు ఇవో శ్రీనివాసమూర్తి తెలిపారు. గిరి ప్రదక్షణ మార్గం చుట్టూ 290 తాత్కాలిక టాయిలెట్స్, 29 మెడికల్ క్యాంప్స్, 22 అంబులెన్స్, గిరి ప్రదక్షణ తిరుగుమార్గంలో 5డ్రోన్ కెమెరాలతో విడియో చిత్రికరించడం జరుగుతుందన్నారు. ఇందు కోసం అవసరమైన ఏర్పాట్లు, మెట్లు మార్గంలో భక్తులు రద్ధిని తగ్గించి నిమిత్తం 21 ఉదయం 4గంటల నుండి సాయంత్రం 4గంటలు వరకు భక్తులును కొండ పై నుండి కొండ దిగువకు దేవస్థానం, 45 ఆర్.టి.సి. ద్వారా ఉచితంగా చేరా వేయుటకు ప్రతిపాదించారు. తొలిపావంచా వద్ద భక్తులు కొబ్బరికాయ కొట్టడానికి సుమారు 50 క్యూలెన్లు, 80 ఇనపగడ్డర్స్ అదే విధంగా కొత్త ఘట్ రోడ్డు వద్ద కొబ్బరికాయ కొట్టడానికి 20 ఇనపగడ్డర్స్ ఏర్పాటు చేశారు.

#### అనంతరం ట్రాఫిక్ విభాగం..

పోలీసులు, అధికారలు, కలిసి 32 కిలోమీటర్లు కాలినడక రహదారిని పరిశీలించారు.

#### 20, 21న ఆర్జిత సేవలు రద్దు..

గిరి ప్రదక్షిణ సందర్భంగా 20,21 తేదీల్లో అన్ని ఆర్జిత సేవలను రద్దు చేసినట్లు ఆలయ స్థానా చార్యులు టిపి.రాజగోపాల్ తెలిపారు. ఎటువంటి సేవలు భక్తులకు లభించవన్నారు. 20న సింహగిరిపై వచ్చే భక్తులకు రాత్రి 9గం.లు వరకు దర్శనం ఇస్తామని అన్నారు. 21న సాయంత్రం వరకు దర్శనాలు అభిస్తాయన్నారు.

#### రూట్ మ్యాప్ కీలకం..

గిరిప్రదక్షిణ ఉత్సవానికి సంబంధించి రూట్ మ్యాప్ అత్యంత కీలకమని గంటా శ్రీనివాసరావు తెలిపారు. కొండ దిగువన తొలిపావంచా నుంచి ప్రారంభమైన గిరిప్రదక్షిణ ఉత్సవం పాత అడవివరం, ముడసర్లోవ, హనుమంతువాక, జోడుగుల్లపాలెం మీదుగా సింహచలం చేరుకుంటుందని అయితే కొన్ని ప్రాంతాల్లో భక్తులు నడిచేందుకు ఇబ్బందులు ఉండే అవకాశం ఉందని, ఆయా ప్రాంతాల వివరాలు వెల్లడించారు. హను మంతువాక జంక్షన్ జోడుగుల్లపాలెం, వెంకోజిపాలెం ప్రాంతాల్లో భక్తులు ఒక రహదారి నుంచి మరో వైపుకి మారినప్పుడు ట్రాఫిక్ రద్ది అధికంగా ఉంటుందని కాబట్టి అక్కడ ట్రాఫిక్ పోలీస్ బందోబస్తు అధికం చేయాల్సిన అవసరం ఉందని గిరిప్రదక్షిణ ఏర్పాట్లుకు సంబంధించి వివరాలను అందరికి తెలిపారు. కార్పోరేటర్ పి.వి.నర సింహం, పోలీస్ విభాగానికి చెందిన క్రైమ్, ట్రాఫిక్ ఎసిపిలు, కంచరపాలెం, గోపాలపట్నం సిఐలు ఇతర ఉన్నతాధికారులు, ఇతర విభాగాలు అధికారులు, దేవస్థానం ఈఈ శ్రీనివాసరాజు,రాంబాబు అధికారులు హజరయ్యారు.

## డయేరియా నివారణపై అవగాహన ర్యాలీ

ఆరిలోవ, జూలై 16, ప్రభాతవార్త



స్థానిక 13వ వార్డు పరిధిలోగల పైనాపిల్‌కాలనీ జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీలో మంగళవారం డయేరియాపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ వల్లి మాట్లాడుతూ సీజన్‌లో డయేరియాతో పాటు ఇతర వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని, పరిసరాలు పరిశుభ్రత పాటించడంతో పాటు కాచివడబోసిన తాగునీరు తాగాలన్నారు. మురుగునీరు నిలువలేకుండా చూడాలని, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో జీవీయంసీ డాక్టర్ కిషోర్, మలేరియా ఇన్స్‌స్పెక్టర్ మంగరాజు, సానిటరీ ఇన్స్‌స్పెక్టర్ రామారావు, వార్డు అధ్యక్షులు పాత్రికొండ ధర్మరావు, యల్లమల్లి సురేష్, జీవీయంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా శ్రీజగన్నాథ స్వామి రథయాత్ర

అగనంపూడి, జూలై 16, ప్రభాతవార్త



శ్రీ జగన్నాథస్వామి వారి రథయాత్ర ముగింపు కార్యక్రమం విజయంతంగా ముగిసింది ఈ పవిత్రమైన యాత్రలో అనేక భకాఉలు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జివిఎంసీ 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం జీవీఎంసీ 79వ వార్డు కార్పొరేటరు రౌతు శ్రీనివాస్ పాల్గొని స్వామివారికి ముందుగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రథయాత్ర విజయవంతంగా నిర్వమించడానికి సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం అని అన్నారు. భక్తులతో స్వామివారి రథాన్ని తాడులతోవ లాగడం హారతులు ఇవ్వడం భజనలు చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టారు స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు. ఈకార్యక్రమం లోటీడీపీ నాయకులు స్థానిక ప్రజలు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## ప్రాణనష్టం లేని విధంగా పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలి

### -క్రైసిస్ మేనేజ్‌మెంట్ మీటింగ్‌లో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, జూలై 16, ప్రభాతవార్త

ప్రాణ నష్టం లేని విధంగా పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలని అన్ని చోట్లా ఆటోమెటిక్ అలారం మెకానిజం ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను, కంపెనీల మాజమాన్యాలను జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేందిర ప్రసాద్ ఆదేశించారు. రెండు కిలోమీటర్ల పరిధి వరకు ప్రమాద జోన్ గా గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయా పరిశ్రమాల్లో పని చేసే సిబ్బందిని చుట్టు పక్కల ప్రజలను ఎప్పటి కప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రమాదాల నివారణకు పట్టిష్ట చర్యలు చేపట్టాలని చెప్పారు. కలెక్ట రేట్ మీటింగ్ హాలులో మంగళవారం ఉదయం వివిధ విభాగాల అధికారులతో జిల్లా క్రైసిస్ మేనేజ్మెంట్ గ్రూప్ మీటింగ్ నిర్వహించారు. పరిశ్రమల్లో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలపై పలు మార్గదర్శకాలు జారీ చేశారు. తరచూ మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని ప్రమాదాల నివారనకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయా కంపెనీలో పనిచేసే కారి ్మకులకు సిబ్బందికి తప్పనిసరిగా భీమా పాలసీ చేయించాలని ఆదేశించారు. ఆరోగ్యకరమ వాతావరణలంలో కార్మికులు పని చేసుకునేలా వసతులు కల్పించాలని పర్యావరణ హిత విధానాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కంపెనీ యాజమాన్యాలకు కలెక్ట ర్ సూచించారు. కార్మికులు ప్రజల భద్రతకు అధిక ప్రాదాన్యం ఇవ్వాలన్నారు. అన్ని చోట్లా ఎమెర్జెన్సీ రెస్పాన్స్ టీంలను నిత్యం అందుబాటులో ఉంచాలని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా వ్యవహరించాలో తగిన శిక్షణ అందించాలని సూచించారు. కార్మికులు ప్రజ ప్రాణాల విషయంలో ఎవరూ ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించడానికి వీలు లేదని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈక్రమంలో ఆయా కంపెనీలు చేపడుతున్న భద్రతా ప్రమాణాల గురించి ఒక్కొక్కరు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ ఫ్యాకర్టీల చీఫ్ ఇన్స్పెక్టర్ సురేష్, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం గణపతి ఇతర విభాగాల జిల్లా స్థాయి అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో సీఎంని కలవనున్న జిల్లా గాండ్ల తెలుకులు

### ట్రస్ట్ బోర్డు చైర్మన్ డా.పెబ్బిలి రవికుమార్

విశాఖపట్నం,జూలై 16, ప్రభాతవార్త



దండే బజార్లో ఉన్న జిల్లా సంఘ భవంతి లో విశాఖ జిల్లా అద్యక్షులు డా.దాడి సత్యనారాయణ అద్యక్షతన జిల్లా కమిటీ సభ్యులు సమావేశం అవ్వటం జరిగింది. జిల్లా గాండ్ల తెలుకులు ఈసమావేశంలో కొన్ని ముఖ్య అంశాలను చర్చించడం జరిగింది. జిల్లాలో నిర్మించదగిన కళ్యాణమండపం, స్థలం, కోటి రూపాయలు ఆర్ధిక సహా యం, కార్పొరేషన్ నిదుల నుంచి వెనుకబడిన కుల బంధు వులకు ఆర్థిక సహాయం, అర్హులైన విద్యార్థులకు విదేశీ విద్యకు అవసరమైన ఆర్థిక సహాయం, నూతన గాండ్ల కార్పొరేషన్ ఏర్పాటు చేసే ప్రక్రియ, బీసీ సాదికారతలో భాగంగా మన సంఘానికి బీసీ డిక్లరేషన్ చేయమని కోరుతాం అన్నారు. పైన చెప్పిన విషయాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ని జిల్లా కమిటీ సభ్యులు అందరూ కలిసి నివేదికను అందించడానికి కూడా తీర్మానం చేశారు. ఈ సమావేశంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ డా.పెబ్బిలి రవికుమార్, కన్వీనర్ ఎన్నేటి తాతారావు, సెక్రటరీలు చిత్రాడ అప్పారావు, పేరూరి గణేష్ కోశాధికారి ఎన్నేటి సన్యాసిరావు, దాడి లక్ష్మణ్‌కుమార్ గండేపల్లి సతీష్ పాల్గొన్నారు.

## ఆగస్టు 11న ప్రతిభా క్రీడా సాంస్కృతోత్సవం

### ఈనెల 28వ తేదీ దరఖాస్తులకు చివరి తేదీ

జగదాంబ, జూలై 16, ప్రభాతవార్త

ప్రతిభ క్రీడా, సాంస్కృతిక సంస్థ విశాఖపట్నం ఆధ్వర్యంలో ఆగస్టు 11వ తేదీ ఉదయం 9.45 గంటల నునండి ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో 'ప్రతిభావంతులకు పట్టాభిషేకం'పేరిట 24వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్టు సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి అడవిరాజు తెలిపారు. వివిధ రంగాల్లో ప్రతిభ ఉన్న ప్రతి ఒక్కరిని గుర్తించి ప్రతిభ అవార్డులను అందచేయనున్నట్టు తెలిపారు. దీనిలో భాగంగా అర్హతకల్గిన ప్రతిభావంతులు తమకున్న ప్రతిభకు సంబంధించిన ధృవపత్రాలను,దరఖాస్తును సెల్ నెంబర్ 8106778811లో సంప్రదించి అందచేయాలని అడవిరాజు కోరారు. దీనిలో భాగంగా అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు డా.కొల్లూరి సత్యనారాయణ ప్రతిభను గుర్తించి 'ఎపిజె అబ్దుల్‌కలామ్ జాతీయ ప్రతిభ సేవా రత్న అవార్డు'ను అందచేయనున న్నట్టు అడవిరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో సకల కళారత్నాలు కళా విందు చేస్తున్న వేళ 64 కళారత్నాలను సత్కరించనున్నట్టు వ్యవస్థాపక కార్యదర్శి అడవిరాజు తెలిపారు.

## ఎర్రమట్టి దిబ్బలకు జాతీయ సంపదగా గుర్తింపు ఉంది..దాన్ని నాశనం చేయొద్దు

### -పర్యావరణవేత్త బొలిశెట్టి సత్యనారాయణ

జగదాంబ, జూలై 16, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లా భీమునిపట్నంలో ఉన్న ఎర్రమట్టిదిబ్బలు, అది కేవలం ఒక పర్యాటక ప్రాంతం మాత్రమేకాదు అవి దేశంలో ఉన్న 29 జాతీయ భౌగోళిక వారసత్వ సంపదల్లో ముఖ్యభాగం. ఇవి దేశంలో రెండు మాత్రమే ఉన్నాయి. ఒకటి విశాఖ భీమిలి మధ్య రెండోది తమిళనాడులోని పేరి వద్ద ఉన్నాయి. అటువంటి ప్రపంచ భౌగోళిక వారసత్వ సంపదపై నిన్నటి నుండి యదేచ్ఛగా దాడి జరుగుతుంది అని నాకు సమాచారం వచ్చిందని బొలిశెట్టి సత్యనారాయణ ట్విట్టర్ వేదికగా తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించాలి. దీనిని మన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పర్యావరణశాఖ మంత్రి పవన్‌కళ్యాణ్‌కి కూడా తెలియచేస్తున్నారు. అలాగే విశ్రాంత ఐఎఎస్ అధికారి ఇఎస్ శర్మ ఈ రోజు ఎర్రమట్టిదిబ్బలపై ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిర శాఖ మంత్రి దుర్గేష్‌కి ఈమెయిల్ ద్వారా ఎర్రమట్టిదిబ్బలు పరిరక్షణపై సవివరంగా ఉత్తరం రాసానన్నారు. దాని సారాంశం: మన రాష్ట్రంలో వందలాది చారిత్రాత్మిక, పురావస్తుసైట్‌లు ఉన్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా, నగరాలు విస్తరణ కారణంగా, భూముల ధరలు అధికంగా పెరగడం వలన, రియల్ ఎస్టేట్ వ్యాపారులకబ్జాకి, ఆ సైట్‌లు గురౌతున్నాయి. అటువంటి సైట్‌లను పరిరక్షించే భాధ్యత, రాజ్యాంగం ఆర్టికల్ 49 కింద, పురావస్తు సైట్లపరిరక్షణ చట్టాల క్రింద, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద ఉంది. మీ ముందున్న ప్రభుత్వం భీమునిపట్నం మండలంలో కాపులుప్పాడ గ్రామంలో, పాత సర్వేనెంబర్ 314లో చట్టం కింద, 3000 ఎకరాల నోటిఫై అయిన, క్రీస్తుపూర్వం 3వ శతాబ్దం నాటి, అతిప్రాచీనమైన బౌద్ద సైట్ విస్తీర్ణాన్ని 120 ఎకరాలకు కుదించే నోటిఫికేషన్ విడుదలచేసిన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను, ఆ విషయంలో విశాఖ పౌరులు ఎపి హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. 1978లో అప్పటి ప్రభుత్వం విద్యామంత్రిత్వశాఖ దూరదృష్టితో తొట్ల కొండ చుట్టుపక్కల 3000 ఎకరాలకు పైగా, జిఓఆర్‌టినో 627 ద్వారా 'రక్షిత ప్రాంతం'గా నోటిఫై చేయగా, 2021లో ప్రభుత్వం ఆ సైట్‌ను 120 ఎకరాలకు కుదించే జిఒను నోటిఫై చేయడం విశాఖ ప్రజలకు ఆశ్చర్యాన్ని కలిగించింది.అటువంటి అమూల్యమైన చారిత్రాత్మక ప్రదేశాలను పరిరక్షించే బదులు, రాష్ట్రప్రభుత్వం, సైట్ విస్తీర్ణాన్ని కుదించే దిశలో కోర్టుముందు వాదించడం విశాఖ ప్రజలకు భాధ కలిగించింది. కోర్టువారు, కేంద్రపురావస్తు పరిరక్షణ వ్యవస్థ (ఎఎస్ఐ)ను, తొట్లకొండ సైట్‌ను సర్వేచేసి, రిపోర్టు ఇవ్వాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఆ వ్యవస్థ అధికారులకు పూర్తి వివరాలు వెల్లడించకుండా, వారిని మభ్యపెట్టారనే సందేహం ప్రజలలో వచ్చింది.అటువంటి అమూల్యమైన వారసత్వ ప్రదేశాలను, పరిరక్షించే దిశలో, మన రాష్ట్రంతో పోలిస్తే, తెలంగాణ, హరియాణా, బీహార్ వంటి రాష్ట్రాలు ముందంజ వేయడం గమనించాలి. తెలంగాణ ప్రభుత్వం కొన్ని సైట్లకు, యునెస్కో గుర్తింపు కూడా తే గలిగింది. విశాఖలో ఉన్న తొట్లకొండ-బావికొండ-పావురాల కొండ తీరప్రాంతం, ఇక్కడ ఉన్న ఇతర బౌద్ధిక ప్రదేశాలు, రాష్ట్రంలో తీరప్రాంతంలో, అమరావతి వరకు ఉన్న బౌద్ధ వారసత్వ ప్రదేశాలకు ప్రపంచస్థాయిలో, ఎప్పుడో గుర్తింపు రావాల్సి ఉంది. కాని ప్రభుత్వం ఉదాసీనత వలన అటువంటి గుర్తింపు రాలేదు. ఉదాహరణకు, హర్యానాలో ఉన్న అగ్రోహ పురాతన ప్రదేశంలో భూమి కింద కప్పడిపోయిన చారిత్రాత్మక కట్టడాలను, రాడార్ టెకి న్క్‌తో, పరిశోధన చేయడంకోసం, ఆ రాష్ట్ర ప్రభుత్వం ఎఎస్ఐతో ఒప్పందం చేసుకుంది. అలాగే బీహార్ రాష్ట్ర ప్రభుత్వం, కార్డిఫ్ యూనివర్సిటి వారి సాంకేతిక సహాయంతో, శాటిలైట్ ఇమేజింగ్ టెక్నిక్ ద్వారా,బోధ్ గయాలో భూమిక్రింద కప్పబడి ఉన్న కట్టడాల మీద పరిశోధన చేసి, ఎన్నో కొత్త కట్టడాలను ప్రజల దృష్కిఇ తీసుకురాగలిగారు.నా ఉద్దేశ్యంలో ముందున్న ప్రభుత్వాలు, తొట్లకొండ విషయంలో, నిర్వర్తించాల్సిన భాధ్యత నిర్వర్తించలేదు. రెండు దశాబ్దాలకు ముందు, లార్స్‌ఫోజిలిన్ అనే విదేశీ పరిశోధకుడు, తొట్లకొండ చుట్టుపక్కల, అప్పటి పురావస్తుశాఖ నిపుణుల పర్యవేక్షణలో, క్షుణ్ణంగా పరిశీలించి, 134 కొత్త పురావస్తు సైట్లు, 328 కొత్త బౌద్ధికఅవశేషాలను రిపోర్ట్ చేయడం జరిగింది. ఆయన పిహెచ్‌డి థీసిస్, పుస్తకరూపంలో ప్రచురించబడింది. ముందున్న ప్రభుత్వాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఒత్తిడికి లొంగి, ఆ విషయం మీద ఎటువంటి చర్యలు తీసుకోకపోవడమే కాకుండా, అందుకు వ్యతిరేకంగా కోర్టు ముందు వాదించడం వివాదాస్పదమయ్యింది. ఇప్పుడైనా, మీ ప్రభుత్వం తక్షణం, రాష్ట్రంలో విస్తృతంగా ఉన్న భౌద్ద ప్రదేశాలను పరిరక్షించే దిశలో చర్యలు తీసుకుంటే, తీరప్రాంతంలో బుద్దిస్ట్ కారిడార్‌కి ప్రపంచస్థాయిలో గుర్తింపు కలగగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. నేషనల్ హెరిటేజ్ పాలసీ నిబంధనలను పాటిస్తూ, అటువంటి ప్రపంచస్థాయి గుర్తింపు తేగలిగితే, ఆ కారిడార్ ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించగలదన్నారు. హరియాణా, బీహార్ ప్రభుత్వాలు అనుసరించిన విధంగా, మీ ప్రభుత్వం తొట్లకొండ చుట్టు పక్కల ఉన్న 3000 ఎకరాల సైట్‌ను శాటిలైట్ ఇమేజరీ, జియో ఫిజికల్ ఇన్వెస్టిగేషన్, రాడార్ టెక్నాలజీ ఉపయోగించి పరిశోధన చేయించాలని నా విజ్ఞప్తి. ఆ విషయంలో కేంద్ర ప్రభుత్వ సంస్కృతి మంత్రిత్వశాఖకు నేను రాసిన లేఖలను జతపరుస్తున్నానన్నారు. ముఖ్యంగా శాటిలైట్ ఇమేజరీ దృష్ట్యా బెంగుళూరులోఉన్న ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ (ఎన్ఐఎఎస్) వారి సాంకేతిక సహాయంతో, మీ ప్రభుత్వం తొట్లకొండ సైట్‌ను 3000 ఎకరాల విస్తీర్ణం) పరిశోధించాలి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. గతంలో అదే సంస్థ నలందా బౌద్ధిక సైటును పరిశోధన చేసి, కొత్త పురావస్తు అవశేషాలను ప్రజల ముందు పెట్టడం జరిగింది. మీ ప్రభుత్వం ఆధ్వర్యంలో తొట్లకొండ కుదింపురద్దుఅయి, రాష్ట్రంలో శ్రీకాకుళం (శాలిహుండం) నుంచి అమరావతి వరకు ఉన్నబౌద్ధిక సైట్లకు పూర్తి రక్షణ కలిగి, ప్రపంచస్థాయిలో అటువంటి ఏకైక బుద్దిస్ట్ కారిడార్‌కి గుర్తింపు వస్తుందని ఆశిస్తున్నానన్నారు. కేబినెట్ సమావేశంలో ఉన్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, పర్యాటక శాఖ మంత్రులు అందరూ ఒక చోట ఉండడంతో దీనిపై తక్షణ స్పందన వస్తుందని పర్యావరణ ప్రేమికులు ఆశిస్తున్నారు.

## నగర అభివృద్ధికి గ్రేటర్ విశాఖ సిటిజన్స్ ఫోరమ్ సేవలు తీసుకుంటాం : విశాఖ ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం, జూలై 16, ప్రభాతవార్త

విశాఖ నగర అభివృద్ధి ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా కృషి చేయాలని విశాఖ ఎంపీ శ్రీభరత్‌తో విశాఖపట్నం సిటిజన్స్ ఫోరమ్ సభ్యులు కోరారు. మంగళవారం ఎంపీ శ్రీభరత్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఫోరం సభ్యులు ఓడరేవుల అభివృద్ధి, పునరుద్ధరణ, గ్రీన్ కవర్, మడ అడవుల పునరుద్ధరణ, మురుగు నీటి శుద్ధి సామర్థ్యాన్ని పెంపుదల ప్రత్యేక తుఫాను నీటి కాలువల అమలు, రెవయిన్వాటర్ హార్వెస్టింగ్ విధానం వంటి అంశాలపై చర్చించారు గెడ్డల పరిశుభ్రత, వాటి కార్యాచరణ, ప్లాస్టిక్ కాలుష్యం తగ్గింపు తీరప్రాంత జిల్లాల్లో చెత్త నివారణ ప్రజా రవాణా సౌకర్యాల పెంపుదల వంటి పలు ఇతర ముఖ్య అంశాలు ఈసందర్భంగా ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు పర్యాటక ప్రదేశాల రక్షణ మురికివాడల్లో జీవన ప్రమాణాల మెరుగుదల, పట్టణ ప్రణాళిక అభివృద్ధిలో పౌరులను చేర్చుకోవాలని జివిసిఎఫ్ ప్రతినిధులు ఈసందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఫోరం ప్రతినిధులు ప్రెసిడెంట్ లెఫ్టినెంట్ కల్నల్ ఏకె సుబ్బారావు, (రిటైర్డ్ ) వైస్ ప్రెసిడెంట్ సోహన్ హతంగడి, సెక్రటరీ కెప్టెన్ ఎన్ విశ్వనాథన్ ఈసీ సభ్యుడు కెప్టెన్ సత్యనాయుడు పాల్గొన్నారు.

## బీఆర్టీఎస్ నిర్వాసితుల సమస్యలకు పరిష్కారం చూపుతాం

### -జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, జూలై 16, ప్రభాతవార్త

తొలిపావంచా నుంచి పాత అడవివరం వరకు బీఆర్టీఎస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా నిర్వాసితులుగా మారిన వారి సమస్యలకు వీలైనంత త్వరగా పరిష్కారం చూపుతామని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద హామీ ఇచ్చారు సింహాచలం కె కన్వెక్షన్ ఫంక్షన్ హాలులో గిరిప్రదక్షిణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం జరిగిన అనంతరం బీఆర్డీఎస్ నిర్వాసితులు స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్‌ను కలిసి వారి సమస్యలను మొరపెట్టుకున్నారు. స్థలాలు కోల్పోయిన వారికి స్థలాలు ఇవ్వాలని ఇళ్ళు పాక్షికంగా కూలగొట్టినా సరే పూర్తి స్థాయిలో నష్ట పరిహారం ఇప్పించాలని టీడీఆర్లు రానివారికి ఇప్పించాలని విన్నవించారు. వీటిపై స్పందించిన జిల్లా కలెక్టర్ నాకు కొంచం సమయం కావాలని వీటిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లా స్థాయి పరిధిలో తీసుకోవాల్సిన చర్యలు ఉంటే ఇక్కడే తీసుకుంటామని అంతకు మించి ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిర్వాసితుల సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Aluru Srinivas S/o Aluri Raja Rao, R/o D.No. 9-9-16/4/1, Korrayi Residency, 2nd Floor-1, Doctors Colony, Vizag, changing my name from Aluru Srinivas to Aluri Srinivas S/o Aluri Raja Rao henceforth being called as Aluri Srinivas for all purposes. (Ro.No.15618)

★ Gudla Jashnavi (Old Name) D/o Gudla Satish reddy Door No 3-200/1, 6th line, Adarshanagar, Old Dairy Farm, Visakhapatnam I have changed my name as Gudla jashnavi reddy (New Name) hereafter my name is know as Gulda Jashnavi Reddy (New Name) (Ro.No.15619)

★ Gudla Satish (Old Name) S/o Gudla Satyanarayana Reddy Door No 3-200/1, 6th line, Adarshanagar, Old Dairy Farm, Visakhapatnam I have changed my name as Gudla Satish reddy (New Name) hereafter my name is know as Gulda Satish Reddy (New Name) (Ro.No.15621)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవసలిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## నగరాభివృద్ధికి జివిసిఎఫ్ సేవలు : ఎంపి శ్రీభరత్



9లో



ఎంపి శ్రీభరత్‌ను డాక్టర్ గీతా శ్రీకాంత్ నేతృత్వంలో ఏపిచాంబర్స్ మహిళా విభాగం (విశాఖ) మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. డాక్టర్ గీతా శ్రీకాంత్ మహిళా విభాగం చేపట్టిన పలు కార్యక్రమాల గురించి ఎంపికి వివరించారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌ను జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గంజాయి నియంత్రణ, గిరిజన యువతకు ఉపాధి , తదితర విషయాలపై చర్చించారు.
- పాడేరు, ప్రభాతవార్త

# పరాయిపంచన..!




6లో

- ఏడేళ్లుగా సొంత భవనం లేక విద్యార్థుల ఇక్కట్లు
- గొంపవానిపాలెం ప్రాథమిక పాఠశాల దుస్థితి
- ఆవేదన వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు
- పట్టించుకోని అధికారులు

## గిరి ప్రదక్షిణను విజయవంతం చేద్దాం

- అధికారుల సమావేశంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



6లో

## పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించండి

- విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్




6లో

నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిలో...

## మెరుగైన వైద్యసేవలందించండి

- రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కి బిజెపి వినతి



8లో

బీఆర్టీఎస్ నిర్వాసితుల..

## సమస్యలకు పరిష్కారం చూపుతాం

- విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



6లో

## శ్రీసత్యనారాయణ స్వామి ఆలయ ఈవోగా రాజగోపాల్‌రెడ్డి



9లో

## ఎర్రమట్టి దిబ్బలను నాశనం చెయ్యొద్దు

- ట్విట్టర్ వేదికగా ప్రముఖ పర్యావరణ వేత్త బొలిశెట్టి హెచ్చరిక



6లో

గోదావరి వరద సహాయక చర్యల్లో..

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- చింతూరు ఐటిడిఏ పివో కావూరి చైతన్య



8లో

జాతీయ స్థాయి తైక్వాండో పోటీలో ..

## ఎలమంచిలి క్రీడాకారుల ప్రతిభ




8లో

## క్రిటికల్ అంగన్‌వాడీ కేంద్రాలను గుర్తించండి

- అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్



8లో

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ... ఒకరి మృతి

- వీఆర్ పురం మండలం పోచవరం రహదారిపై ప్రమాదం



9లో

పాఠశాల తెరుచుకోదు..

## పౌష్టికాహారం కానరాదు!

- జాజులబంద గిరిజనుల ఫిర్యాదుతో కదిలిన అధికార యంత్రాంగం



6లో

## ఆమె బతికే ఉంది..



9లో

- ఆరోగ్యశ్రీ రికార్డుల్లో మరణించినట్టు నమోదు
- ఆందోళనకు గురైన మహిళ

## నిబంధనల ప్రకారమే వాహనాల నెంబర్ ప్లేట్లు ఉండాలి



మాధవధార, జూలై, 16, ప్రభాతవార్త

సి.యం.వి రూల్ 50 ప్రకారం వాహనాలకు హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లు ఉండాలని డి.టి.సి రాజ రత్నం తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ నెంబర్ ప్లేట్లపై పేర్లు రాయించుకుంటే వాహనాల పై కేసులు నమోదు చేస్తామన్నారు. ఫ్యాన్సీ నెంబర్ ప్లేట్ల వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి 22 కేసులను నమోదు చేశామని రూ. 22,770/- అపరాధ వసూలు చేశామన్నారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

## జాతీయస్థాయి టైక్వాండో పోటీల్లో ఎలమంచిలి క్రీడాకారుల ప్రతిభ....



ఎలమంచిలి,జూలై, 16, ప్రభాతవార్త

జాతీయ స్థాయి టైక్వాండో పోటీల్లో ఎలమంచిలి క్రీడాకారులు ఆరు బంగారు పథకాలు సాధించినట్లు ఎలమంచిలి టైక్వాండో ఫౌండర్ నగిరెడ్డి సత్యనారాయణ మంగళవారం తెలిపారు. ఈనెల 12 నుంచి 14 తేదీ వరకు హైదరాబాద్ లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన వెట్రన్స్ ఇండియా జాతీయ టైక్వాండో పోటీలకు ఎలమంచిలి నుంచి 13 మంది క్రీడాకారులు పాల్గొనగా వారిలో ఆరుగురు బంగారు పతకాలు సాధించగా నాలుగు రజితం మరో రెండు కాంస్య పథకాలు సాధించారని తెలిపారు. ఈ ఎం. కుందన ప్రజ్ఞ, పి. సుస్మిత, దీక్షిత్, లహరి, సింహాద్రి, శ్రీ వృశాగ్ బంగారు పతకం సాధించగా, ఎన్ శ్రీ ఇషిత, పోలవరపు దేవి, వుడా నందకృష్ణ, జి .విష్ణు రజిత పథకాలు, బి. భవాని కాంస్య పథకం సాధించారని తెలిపారు. వెటర్న్స్ ఇండియా స్పోర్ట్స్ వింగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు ఆంధ్ర టీం కోచ్ లుగా వ్యవహరించిన డి జ్ఞానేశ్వర్ రావ్, గోపి నాయుడు లను సత్య స్పోర్ట్స్ అకాడమీ ప్రతినిధులు క్రీడాకారుల తల్లిదండ్రులు, అభినందించారు.

## బార్ అసోసియేషన్ వారితో హెల్మెట్‌పై అవగాహన



భీమునిపట్నం జూలై, 16, ప్రభాతవార్త

భీమునిపట్నం మండల్ లీగల్ సర్వీస్ కమిటీ, భీమునిపట్నం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెల్మెట్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. భీమునిపట్నం నూకాలమ్మ గుడి వద్ద నుండి గంటస్తంభం బస్టాండ్ మీదుగా ఎక్స్‌వి మెట్రో పాలిటిన్ మెజిస్ట్రేట్ కోర్టు వరకు 200 మంది సన్ స్కూల్, డైట్ న్యాయవాదులు కలిసి 'హెల్మెట్ పెడతావా యమపురికి వస్తావా' అంటూ నినదిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్‌విటిహెచ్ మెట్రో పాలిటిన్ మెజిస్ట్రేట్ డి.సౌజన్య, న్యాయవాద సంఘ అధ్యక్షులు మాధ వెంకట పార్వతీశం, కార్యదర్శి కెఎస్ఎం సుధాకర్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సంఘ కోశాధికారి ముమ్మిడిశెట్టి సునీల్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ నమ్మి సూరిబాబు, డి.కనకమహాలక్ష్మి, వి.అరుణకుమారి, ఎజిపి పాత్రుడు, సీనియర్ న్యాయవాదులు పిఎస్ఎల్‌కె భరద్వాజ్, బి.ఈశ్వరరావు న్యాయవాదులు , ఎస్..సురేష్ రెడ్డి, బాల భాస్కర్, డైట్ ప్రిన్సిపల్ మాణిక్యం నాయుడు, ట్రాఫిక్ ఎస్ఐ చిరంజీవి, ఎక్స్ కౌన్సిలర్ మైలపల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

## జీవిఎంసీ కమీషనర్, ఏయు విసిపై సమగ్ర దర్యాప్తు చేయాలి...!

ప్రభుత్వానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి



భీమునిపట్నం జూలై, 16, ప్రభాతవార్త

అక్రమాల ఆరోపణలు ఎదుర్కొంటున్న జీవిఎంసీ కమీషనర్ సాయికాంత్ వర్మ, ఏయు వైస్ చాన్సలర్ ప్రసాదరెడ్డిపై సమగ్ర దర్యాప్తుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు మాట్లాడారు. పవిత్ర విద్యాలయాన్ని వైసిపి కార్యాలయంగా మార్చడమే కాకుండా ఎన్నో అవకతవకలు జరుగుతున్నట్లు వస్తున్న ఆరోపణలపై ఏయు విసి ప్రసాదరెడ్డిపై విచారణకు ఆదేశాలు జారీచేసేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవ చూపాలని అన్నారుకక్ష సాధింపు రాజకీయాలు కాదని, తప్పు చేసిన వారు శిక్ష అనుభవించాలని గంటా నూకరాజు అన్నారు.

## కాఫీ ఉత్పత్తి తయారీపై విద్యార్థులకు అవగాహన సదస్సు



పాడేరు, జూలై, 16, ప్రభాతవార్త

విద్యార్థులు విద్యతోపాటు, విశాఖ ఏజెన్సీ ప్రధాన పంట అయిన కాఫీ ఉత్పత్తి తయారీ రంగంపై అవగాహన కలిగి ఉండాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.చిట్టబ్బాయి పిలుపు నిచ్చారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు "టెక్నో సర్వ" సంస్థ ఆధ్వర్యంలో కాఫీ ఉత్పత్తి తయారీ పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి .చిట్టబ్బాయి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి. గౌరీ శంకర్, ఐ క్యు ఎసి కోఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు, డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు సిబ్బంది, టెక్నో సర్వ్ సంస్థ అసోసియేట్ ఉండవల్లి రమ్య, ఎగ్జిక్యూటివ్ మాగాపు సత్యమోహన్, వంతల బాబురావు పాల్గొన్నారు.

## మీ సేవా కేంద్రాలకు పూర్వ వైభవం..



నక్కపల్లి, జూలై, 16, ప్రభాతవార్త

రాష్ట్రంలో మీసేవా కేంద్రాలకు పూర్వ వైభవం రానుందని గురజాడ మండల మీ సేవ అసోషియేషన్ గౌరవ అధ్యక్షులు ముత్తా గోవిందరావు అన్నారు. సోమవారం సాయంత్రం తిమ్మాపురం శివారు గోకులపాడు డాల్ఫిన్ దాబా వద్ద మండల యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కర్రి జోగారావు నేతృత్వంలో గురజాడ మీసేవ అసోషియేషన్ మండల నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. మండల కార్యవర్గం గౌరవాధ్యక్షుడిగా ముత్తా గోవిందరావు, అధ్యక్షుడిగా ఏ ఎన్ బాబు, ఉపాధ్యక్షుడిగా కర్రి భూపతిరావు, కార్యదర్శిగా భీమరశెట్టి శ్రీనువాస్, సహాయ కార్యదర్శిగా గొల్లపల్లి రాజు, ట్రెజరర్‌గా బొట్టా శేషగిరి, సభ్యులుగా శ్రీకాకోళపు జోగిబాబు, జాలుమూరి వాసు, నానేపల్లి బాబ్జీ, వీసం రామస్వామి, వాసుపల్లి మర్నియ్య, కోరిబిల్లి కృష్ణ, మడగల సత్యన్నారాయణ, దండు వెంకట అప్పలరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఆక్రమణలు తొలగించండి.. రహదారి మార్గం ఏర్పాటు చేయండి : తాసిల్దార్‌కు వినతి



నక్కపల్లి, జూలై, 16, ప్రభాతవార్త

మండలంలోని రేబాక రెవెన్యూ పరిధిలో వ్యవసాయాల్లోకి రైతులు వెళ్లే ప్రభుత్వ రహదారి మార్గాన్ని అదే గ్రామానికి చెందిన ఒక రైతు అన్యాక్రాంతం చేశారని తక్షణమే విచారణ చేసి తొలగించాలని తాసిల్దార్ శ్రీకాంత్ కు ఆ గ్రామానికి చెందిన రైతులు టిడిపి జిల్లా నాయకులు వైబోయిన వెంకటరమణ, దార్ల కృష్ణ నాయకత్వంలో అందజేశారు. విచారణ చేసి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

## ఆదివాసీలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : వైద్యాధికారి డీకే హిమబిందు



గూడెం కొత్తవీధి, జూలై, 16, ప్రభాతవార్త

ఆదివాసీలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, జ్వరం వస్తే కచ్చితంగా రక్త పరీక్ష చేయించుకోవాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ధర్మపురంలో చిన్నపిల్లలు జలుబు, దగ్గు, జ్వరాలతో బాధపడుతున్నారని ఆశా కార్యకర్త ఇచ్చిన సమాచారంతో వైద్యాధికారి గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి 10 కిలోమీటర్లు వాహనంలో వెళ్లి, అక్కడి నుంచి మూడు కిలోమీటర్లు వైద్య సిబ్బంది కాలినడకన ప్రయాణించి ధర్మపురం గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలో వివిధ రోగాలతో బాధపడుతున్న చిన్నారులు, పెద్దలు 90 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వర బాధితులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులతో వైద్యాధికారి డీకే హిమబిందు మాట్లాడుతూ..ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మెరుగైన చికిత్స అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ పోతురాజు, ఏఎన్ఎం ఈశ్వరి, శోభ పాల్గొన్నారు.

## మొండిగెడ్డలో తాత్కాలిక ఆధార్ కేంద్రం ఏర్పాటు


ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి : ఎంపీపీ బోయిన కుమారి



గూడెం కొత్తవీధి, జూలై, 16, ప్రభాతవార్త

మండలంలో మొండిగెడ్డ పంచాయితీ సచివాలయంలో తాత్కాలిక ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసి ఎంపీపీ బోయిన కుమారి ప్రారంభించారు.ఈ ఆదార్ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.


## గిరిప్రదక్షిణ రోజు మాధవస్వామిని దర్శించుకోండి



మాధవధార, జూలై, 16, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వరహా లక్ష్మీనరసింహస్వామి గిరిప్రదక్షిణ సందర్భంగా వచ్చే భక్తులు తప్పనిసరిగా మాధవస్వామిని దర్శించుకోవాలని ఆలయ అర్చకులు సనపల వరాహ నరసింహస్వామి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మాధవ దారిలో వెలసిన శ్రీ భూదేవి శ్రీదేవి సహిత శ్రీ లీల మాధవస్వామిని దర్శించుకోవడం పూర్వం నుంచి ఆచరమని తెలిపారు. ముందుగా జలదారిలో స్నానం మాత్రం భక్తులు స్వామిని దర్శించుకున్న అనంతరం గిరిప్రదక్షిణ పుణ్యఫలము భక్తులకు చెందుతుందని ఆయన తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలు సింహాచల దేవస్థానం వారు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు

## సీజనల్ వ్యాధులపై అవగాహన



గొలుగొండ జూలై, 16, ప్రభాతవార్త

ప్రస్తుత సీజన్లో గ్రామాల్లో ప్రజలు వ్యాధులు పట్ల అవగాహన పెంచుకోవాలని జోగుంపేట వి.హెచ్.సి సెంటర్ సిహెచ్ఓ సాయి మణి అన్నారు. గొలుగొండ వైద్యాధికారి డాక్టర్ శ్యాం కుమార్ సూచనలు మేరకు పొగ చెట్ల పాలెం గ్రామంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌పి జై కృష్ణ,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ మురళీకృష్ణకు ఘనంగా వీడ్కోలు



అనకాపల్లి, జూలై, 16, ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభను ఆర్మ్ రిజర్వ్ పోలీసులు ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ సాధారణ బదిలీల్లో భాగంగా అనంతపూర్ జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా విశాఖపట్నం, కైలాసగిరి ఆర్మ్ రిజర్వ్ పోలీస్ మైదానం వద్ద ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభ ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు సారథ్యంలో ఆర్మ్ రిజర్వ్ సిబ్బంది ఎస్పీకి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ యస్.అప్పలరాజు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి. సత్యనారాయణ, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, అప్పలనాయుడు, కుమారస్వామి, మన్మధరావు, సతీష్, నరసింహమూర్తి, సంజీవరావు తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్‌ను కలిసిన నూతన ఎస్పి



పాడేరు, జూలై, 16, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ను నూతన ఎస్పీ అమిత్ బర్దర్ మర్యాద పూర్వకంగా మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో కలిసారు. ఈ సందర్భంగా వారిద్దరూ గంజాయి నియంత్రణ, ప్రత్యామ్నాయ పంటలు, క్రైం రేటు తగ్గించడానికి చర్యలు, లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం, ఉపాధి, తదితర అంశాలపై చర్చించారు.

## వర్షాలకు పాఠశాల భవనంపై కూలిన భారీ వృక్షం

ఆప్షనల్ హాలిడే కావడంతో విద్యార్థులకు తప్పిన ప్రాణాపాయం ..

ఘటనా స్థలాన్ని సందర్శించిన విద్యాశాఖ సిబ్బంది....



ముంచంగిపుట్టు, జూలై, 16, ప్రభాతవార్త

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంచంగిపుట్టు మండలం వనమసింగి పంచాయతీ టొంగికోట గ్రామంలో ఎంపీపీ ఎస్ పాఠశాల భవనంపై మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు భారీ వృక్షం పడి భవనం పూర్తిగా శిథిలమైంది. మొహరం సందర్భంగా పాఠశాలకు ఆప్షన్ హాలిడే ఇవ్వడంతో పాఠశాలలో చదువుతున్న 23 మంది విద్యార్థులకు ప్రాణాపాయం తప్పింది. ఈ ఘటనను విద్యాశాఖ అధికారులకు గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో ఎంఇఓ కోడా.కృష్ణమూర్తి, సి ఆర్ పి అనిల్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయుడు రామకృష్ణ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్టు వారు తెలిపారు. పాఠశాల భవనం పురాతనమవ్వడంతో శిథిలావస్థకు చేరుకుంది ఉపాధ్యాయుడు రామకృష్ణ గ్రామస్తులు సహకారంతో పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో విద్యాబోధనకు పాకను ఏర్పాటు చేస్తున్నారు. మూడు వారాలుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తుండడంతో పాక నిర్మాణం నిలిపివేశారు. అధికారులు స్పందించి తమ గ్రామంలో నూతన పాఠశాల భవనాన్ని నిర్మించాలని టొంగి కోట గ్రామస్తులు కోరుతున్నారు.

## నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపరచండి..

వైద్యశాఖ మంత్రి కి బిజెపి వినతి..



నక్కపల్లి, జూలై, 16, ప్రభాతవార్త

నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిలో మెరుగైన వైద్య సౌకర్యాలు పాయకరావుపేట నియోజకవర్గం ప్రజలకు అందజేయాలని కోరుతూ రాష్ట్ర ఆరోగ్యశాఖామాత్యులు సత్యకుమార్ యాదవ్‌కి, నక్కపల్లి మండలం, బిజెపి పార్టీ అధ్యక్షులు కోనూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు సమక్షంలో వినతిపత్రం అందజేశారు. అనకాపల్లి వచ్చిన మంత్రి సత్య కుమార్ యాదవ్‌కి బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆసుపత్రి పరిస్థితులు వైద్యులు సిబ్బంది తీరు ఆయన దృష్టికి శ్రీనివాస్ తీసుకువెళ్లారు. ఆస్పత్రికి సుమారు 600 మంది రోగులు వస్తూ ఉంటారని, మరో పీహెచ్సీ అవసరముందని వినతిపత్రంలో పేర్కొన్నారు. రోగుల సమస్యలపై దృష్టి పెట్టి న్యాయం చేయాలని, ఇప్పటికే ఈ విషయాన్ని హోమ్ మంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ఆసుపత్రిలో జనరల్ మెడిసన్ జనరల్ సర్జన్ డాక్టరు, స్టాఫ్ నర్సులు కొరత ఉన్నదని వివరించారు. కలసిన వారిలో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, నియోజకవర్గ కన్వీనర్ శ్రీరంగ రమేష్ పాల్గొన్నారు.

## గ్రామాల్లో జరుగుతున్న మలేరియా స్ప్రేయింగ్‌ను పరిశీలించిన డాక్టర్ శిరీష



దేవీపట్నం, జూలై, 16, ప్రభాతవార్త

దేవీపట్నం మండలం వివిధ గ్రామాల్లో జరుగుతున్న మలేరియా స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని అదనపు డీఎం అండ్ హెచ్ ఓ డా.శిరీష మంగళవారం సందర్శించారు. దేవీపట్నం జి.తటివాడ పలుగ్రామాల్లో జరుగుతున్న మలేరియా స్ప్రేయింగ్‌ను పరిశీలిస్తూ పలుసూచనలు చేశారు. గిన్నేపల్లి గ్రామంలో ఉన్న ఎయిడెడ్ స్కూల్‌ని సందర్శించి పిల్లల ఆరోగ్య వివరాలు యాజమాన్యాన్ని అడిగి తెలుసు కున్నారు. స్థానిక ఆశా కార్యకర్త వారానికి ఒకసారి స్కూల్‌ని సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకోవాలన్నారు అడల్ డిఎంహెచ్ఒతో మలేరియా ఎఎంఓ శ్రీనివాసరాజు,దేవీపట్నం మెడికల్ ఆఫీసర్ డా.అపూర్వ,స్థానిక ఎఎన్ఎం,ఆశ,ఎం ఎల్ హెచ్ పి,మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

## మిషన్ శక్తిపై అంగన్వాడీలకు అవగాహన

పిల్లల రక్షణే లక్ష్యంగా అంగన్వాడీలు పని చేయాలి... ఎంపీడీఓ



గొలుగొండ జూలై, 16, ప్రభాతవార్త

అంగన్వాడీ కేంద్రాల్లకు వచ్చే పిల్లల ఆరోగ్య రక్షణపై తల్లులకు తగు సూచనలు చేయాలని ఎంపీడీవో రత్నకుమారి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ గొలుగొండ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో పాల్గొని పలు సూచనలు చేశారు. కేంద్రాల వద్ద పిల్లలకు రక్షణ కల్పించేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ డి జి రమణి, అంగన్వాడీ సూపర్ వైజర్లు సత్యశ్రీ, రాఘవ, సత్యవతి,విజయలక్ష్మి, నాగ జ్యోతి, సూర్య ప్రబ, బ్లాక్ కో ఆర్డినేటర్ కిరణ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వంజంగి మేఘాల కొండపై ఆదివాసీ సాంప్రదాయాల కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



పాడేరు, జూలై, 16, ప్రభాతవార్త

ప్రముఖ పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న వంజంగి మంచు మేఘాల కొండకు సమీపంలోని గిరిజనుల దైవం వంజంగి బోలెంగమ్మ తల్లి ఆదివాసీ సాంప్రదాయాల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ప్రారంభించారు. వంజంగి కొండకు వెళ్లే మార్గంలో సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ సహకారంతో ఆదివాసీ సాంప్రదాయాల కేంద్రం, ఆదివాసీ ఆహార కేంద్రంలను నిర్మించారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయా కేంద్రాలను ప్రారంభించారు. ఆదివాసీ సాంప్రదాయాల కేంద్రం మహిళా నిర్వాహణ కమిటీ సభ్యులు తయారుచేసిన గిరిజన సాంప్రదాయ వంటకాలు ప్రతిదీ జిల్లా కలెక్టర్ రుచి చూసి మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీడైరెక్టర్ గిరిజాదేవి, మేనేజింగ్ ట్రస్టీ కామేశ్వరరావు, ప్రోగ్రాం అధికారులు లోకేష్, సత్యనారాయణ, బాలరాజు నాగమణి, జెడ్పీ మాజీ చైర్ పర్సన్ వంజంగి కాంతమ్మ పాల్గొన్నారు.

## పెంచిన పెన్షన్ అందించాలని ఎమ్మెల్యేకు వికలాంగుడి విజ్ఞప్తి .. స్పందించిన ఎమ్మెల్యే



చోడవరం, జూలై, 16, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు పెంచిన పెన్షన్ అందజేయాలని వికలాంగుడైన గుమ్మాల శ్రీనివాసరావు కుమారుడు పెంటయ్య స్థానిక ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. 24 ఏళ్ల యువకుడైన ఇతడు లేవలేని పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నాడు. గత ప్రభుత్వం మంజూరు చేసిన రూ.6000 రూపాయల పి.హెచ్.సి పెన్షన్ అందుతుందని, మంచం మీద లేవలేని వాళ్లకు 15 వేల రూపాయలు ఇస్తానని చంద్రబాబు నాయుడు హామీ మేరకు పెంచిన పింఛను ఇప్పించలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వికలాంగున్ని పరామర్శించి ఇతడికి పెంచిన పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సిఫారసు చేశారు.

## ఫర్గూసన్ పేటలో పాఠశాల ఫ్లోరింగ్ పరిస్థితిని పరిశీలిస్తున్న ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్

జెకె సిటీ ట్రస్ట్ నిధులతో పాఠశాల ఫ్లోరింగ్ మరమ్మతులు చేయిస్తానని హామీ.



ఎటపాక, జూలై, 16, ప్రభాతవార్త

చింతూరు డివిజన్ లోని ఎటపాక మండలం కన్నాయిగూడెం గ్రామపంచాయతీ ఫెర్గుషన్ పేటలో పాఠశాల ఫ్లోరింగ్ పగుళ్లు ఏర్పడి చిన్న పిల్లలు కూర్చునేందుకు వీలు లేకుండా అధ్వానంగా ఉందని తమ పాఠశాలకు ఫ్లోరింగ్ చేసి మరమ్మత్తులు చేయాలని ఇటీవల ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్య కమిటీ సభ్యులు జెకె సెట్ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్‌కి లిఖితకు పూర్వకంగా దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో మంగళవారం జమాల్ ఖాన్ తన సిబ్బందితో కలిసి కన్నాయిగూడెంలోని ఫెర్గ్యూషన్ పేట ప్రభుత్వ పాఠశాలను సందర్శించినారు. పాఠశాల ఫ్లోరింగ్ గతంలో వేసిన రాళ్లు పగిలిపోయి పెద్ద రంధ్రాలు ఏర్పడి విద్యార్థులు కూర్చునేందుకు కూడా వీలు లేకుండా ఉన్న పరిస్థితిని ఆయన పరిశీలించారు. ఒక వారం రోజుల్లో పాఠశాలకు సంబంధించిన ఫ్లోరింగ్ సౌకర్యాన్ని తన ట్రస్ట్ ద్వారా మరమ్మతులు చేసి ఇస్తానని గ్రామస్తులకు ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. పాఠశాలల సందర్శించినందుకుగాను ఉపాధ్యాయులు జమాల్ ఖాన్ గారికి కృతజ్ఞతలతో కూడిన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెకెసి ట్రస్ట్ సభ్యులు షాజహాన్. జావేద్. ఎస్ కే రియాజ్. ఇంతియాజ్. నటరాజ్ పాల్గొన్నారు.

## గోదావరి వరద సహాయక చర్యల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

చింతూరు ఐ.టి.డి.ఎ పిఒ కావూరి చైతన్య



వి.ఆర్.పురం, జూలై, 16, ప్రభాతవార్త

గోదావరి వరదల సమయం ఆసన్నమైందని, విపత్తులను ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని, చింతూరు ఐటిడిఎ పిఒ కావూరి చైతన్య మండల స్థాయి అధికారులకు ఆదేశించారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పిఒ రాబోయే వరదల పై సంభందిత అధికారులు, స్దానిక ప్రజా ప్రతినిధులతో సమీక్ష, సమావేశం నిర్వహించారు. అనంతరం లోతట్టు గ్రామాల వరద బాదితుల కోసం రేఖపల్లిలో ఏర్పాటు చేయబోయే పునరావాస కేంద్రాల స్థలాలను, ప్రభుత్వ భవనాలను పిఒ పరిశీలించారు. బఫర్ స్టాక్ వివరాలను తహసీల్దార్ మాలానా ఫాజిల్ ని అడిగి తెలుసుకున్నారు. వరదల కాలం ముగిసే వరకు ఉద్యోగులు ఎవరికి సెలవలు ఇవ్వరాదని తహసీల్దార్ కు స్పష్టం చేశారు. సమావేశంలో జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, రేఖపల్లి ఎంపిటిసి బంధం విజయలక్ష్మి, ఎం.ఇ.ఒ వివి లక్ష్మీనారాయణ, ఎ.ఎస్.డి.ఎస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వి.గాంధీబాబు, ఆర్ఐ మడకం రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్ రావు, టిడిపి మండల ప్రధాన కార్యాదర్శి బురకా కన్నారావు, వివిధ శాఖల అధికారులు, స్దానిక ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## చోడవరంలో సరసమైన ధరలకే నాణ్యమైన నిత్యావసరాలు

అమలుపరిచిన ఎమ్మెల్యే రాజు



చోడవరం, జూలై, 16, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేసే కార్యక్రమంలో భాగంగా సరసమైన ధరలకే వినియోగదారులకు నాణ్యమైన నిత్యవసర వస్తువులు అందుబాటులోకి తెచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు పలు దుకాణాలలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు నిత్యవసర సరుకులు విక్రయించే కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు పసుమర్తి వెంకట్, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ వెంకట సత్యనారాయణ (పెదబాబు), మాజీ కో ఆప్షన్ మెంబర్ జోసఫ్ (శ్రీరామమూర్తి), పప్పు శ్రీనివాస్, ద్వారపురెడ్డి శ్రీనివాస్, బాలి బోయిన దేవుళ్ళు, చోడవరం ఎంపీటీసీ రామలక్ష్మి నాయుడు, పంచాయతీ వార్డు సభ్యులు టి శ్రీనివాస్ (మెంబర్ శ్రీను), నేమాల ధనలక్ష్మి హరి, బొడ్డపాటి లక్ష్మణరావు, బొబ్బిలి ప్రసాద్, బోను రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వార్డ్ అభివృద్ధి సంక్షేమమే నా లక్ష్యం : కాకి గోవిందరెడ్డి



గాజువాక, జూలై, 16,ప్రభాతవార్త

కార్పొరేటర్‌గా వార్డ్ అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేసానని, ఎటువంటి అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని, తనపైవస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవం అని జీవీఎంసీ 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరావు పేర్కొన్నారు. భూ కబ్జాలకు పాల్పడ్డారని ఓ పత్రికలో వచ్చిన కథనానికి స్పందిస్తూ వార్డ్ లోని తుగ్లంలో ప్రాంతంలో గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో మంగళవారం పత్రిక సమావేశం నిర్వహించారు.తన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక నాపై బురదజల్లేకార్యక్రమం చేపట్టారని అన్నారు. ఈ కార్య్రమంలో గ్రామ యువజన సేవా సంఘం అధ్యక్షుడు కొల్లి అప్పల రెడ్డి, సెక్రటరీ కొల్లి కుంచారవు,కృష్ణ దేవ రాయ గ్రామాభివృద్ధి సేవా సంఘం అధ్యక్షులు కొన అప్పారావు, సలది అత్చిబాబు, వేమన సంఘం నాయకులు కొల్లి పెంటయ్య రెడ్డి దూడ పాపారావు,మార్కండేయ యువజన సేవా సంఘం నాయకులు ఎన్.సింహాచలం జి. అప్పారావు,ఎక్స్ స్కూల్ పేరెంట్స్ సంఘం చైర్మన్ చెబోలు త్రినాథరావు,గోవిందమ్మ విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు డా.ఎ.శ్రీనివాస రావు,రజక సేవా సంఘం నాయకులు బల్లంకి అప్పారావు, అంబేద్కర్ సేవా సంఘం నాయకులు పెట్లి అర్జున్ రావు, పెట్లీ శ్రీనివాస రావు,నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పి.సుబ్రమణ్యం,గాండ్ల తెలీల సంఘం ప్రతినిధి దండు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు ప్రభుత్వాలు ఎక్కువ ప్రాధాన్యతివ్వాలి



గాజువాక, జూలై, 16,ప్రభాతవార్త

మహిళా సాధికారతకు ప్రభుత్వాలు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో నూతనంగా డిగ్రీలో ప్రవేశం పొందిన విద్యార్థినులకు ఏర్పాటు చేసిన సామాజిక అవగాహన సదస్సులో ఆమె ముఖ్య వక్తగా మాట్లాడారు. మహిళల అభివృద్ధికి మహిళలలో నూరు శాతం అక్షరాస్యతను సాధించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని సెయింట్ ఆన్స్ నార్తరన్ ప్రొవెన్షియల్ సుపీరియర్ సిస్టర్ శాంద్రిన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ సిస్టర్ గెసెల్ల, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ కేస్లిన్,కళాశాల సీనియర్ సిస్టర్ జయ శీల ,సామాజిక చైతన్య సదస్సు కో-ఆర్డినేటర్లు ఎ.రోజా , ఎ.ఆదిలక్ష్మి, డాక్టర్ సిహెచ్ .ప్రశాంతి, వి.అంజలి దేవి, విద్యార్థినులు, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## క్రిటికల్ అంగన్వాడీ కేంద్రాలను గుర్తించండి

అంగన్వాడీలు సరిగా పని చేయకపోతే సంబంధిత సూపర్వైజర్, సిడిపిఓ మీద చర్యలు

అంగన్వాడీలకు సరుకులు సరిగా అందించని డీలర్లపై చర్యలు



పాడేరు, జూలై, 16, ప్రభాతవార్త

జిల్లాలో మొబైల్ కనెక్టివిటీ, రోడ్డు కనెక్టివిటీ, సూపర్వైజర్, సిడిపిఓ ఖాళీలు, పిల్లలు హాజరు తక్కువ, సప్లై పాయింట్ నుంచి దూరం, గ్రోత్ మానిటరింగ్, మెటర్నల్ ఇన్ఫాంట్ మోర్టాలిటీ, తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని క్రిటికల్ కేంద్రాలను గుర్తించాలని వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరం నుండి అంగన్వాడి కార్యకలాపాలపై సమీక్షించారు. అంగన్వాడి కార్యకర్త సరిగా పనిచేయనట్లు దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు సిడిపివోలు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. సూర్యలక్ష్మి, పాడేరు డివిజన్లో 11 ప్రోజెక్టుల సిడిపివోలు, సూపర్వైజర్లు పాల్గొనగా, రంపచోడవరం చింతూరు డివిజన్లోని ఎనిమిది ప్రాజెక్టుల సిడిపివోలు సూపర్వైజర్లు వర్చువల్ గా పాల్గొన్నారు.

## కార్యాలయం వద్ద ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు




నక్కపల్లి, జూలై, 16, ప్రభాతవార్త

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు ప్రజల నుంచి వారి వారి సమస్యలు పై ఫిర్యాదులు స్వీకరించే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేశారు. మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి తదితరుల నాయకత్వంలో ఏర్పాటు చేశారు. ప్రతివారం ఈ ఫిర్యాదుల బాక్స్‌ను తెరిచి హోంమంత్రి క్యాంప్ కార్యాలయానికి అందజేశామని కొప్పిశెట్టి వెంకటేష్ స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గింజల లక్ష్మణరావు, మెరుగు నాగేశ్వరరావు కొండ్రకాసులు, దార్ల కృష్ణ ,గింజాల శ్రీనివాసరావు, నానేపల్లి రాఘవులు, వై బోయిన వెంకటరమణ, పొడగట్ల రమణ, జగన్నాధపురం నానాజీ, శ్రీను, బొల్లం రమణ తదితరులు ఉన్నారు.

## అడవుల సంరక్షణ అందరి బాధ్యత

11 రోడ్ల నిర్మాణాలకు డి.ఎల్.సిలో ఆమోదం జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్



పాడేరు, జూలై, 16, ప్రభాతవార్త

అడవులను సంరక్షించి పర్యావరణాన్ని పరిరక్షించ వలసిన బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. అటవీ శాఖ, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ శాఖ, పిఐ యు, రెవెన్యూ అధికారులతో కలెక్టరేట్ నుండి మంగళవారం పర్చువల్ విధానంలో జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. సెల్ టవర్ల నిర్మాణాలకు అనుమతులు జారీ చేస్తామని చెప్పారు.ఈ సమావేశంలో డి. ఆర్.ఓ. బి. పద్మావతి, వర్చువల్ గా పాడేరు డి. ఎఫ్ ఓ వినోద్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ డి.వి.ఆర్. ఎం.రాజు, పిఐయు ఇ ఇ శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ ఇ ఇ కొండయ్యపడాల్, 11 మండలాల తాహశీల్దారులు పాల్గొన్నారు.

## 18న జోన్ -3 లో తాగునీటికి అంతరాయం

విశాఖపట్నం, జూలై, 16, ప్రభాతవార్త

జి.వి.యం.సి సీతమ్మధార టి.పి.టి కాలనీ ప్రాంతంలో 400 యం.యం వ్యాసము గల పంపింగ్ మెయిన్ లైన్ మరమ్మత్తులు చేయు నిమిత్తం జులై 18 గురువారం తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీనివాస్ ప్రసాద్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జోన్-3 లో గల టి.పి.టి కాలనీ, పి అండ్ టీ కాలనీ, నక్కవానిపాలెం, చైతన్య నగర్, క్రాంతి నగర్, శారద స్కూల్ ఏరియా, రామకృష్ణ నగర్, లలిత నగర్, శంకరమఠం మెయిన్ రోడ్డు, చిన్నూరు, మంగళ వీధి ప్రాంతాలలో తాగునీరుకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.కావున ప్రజలకు త్రాగునీటికి కలుగు అసౌకర్యానికి చింతిస్తూ, మంచినీటి సరఫరా విభాగము, జి.వి.యం.సి. వారికి నగర ప్రజలు సహకరించవలసినదిగా కమీషనరు వారి తరపున కోరుచున్నాము. అత్యవసరం అయిన ప్రదేశములలో నీటి ట్యాంకర్ల ద్వారా నీటిసరఫరా చేస్తామని తాగునీటి విభాగం కార్యనిర్వహక ఇంజనీరు తెలిపారు.

## క్రమ శిక్షణ, ఏకాగ్రతతో విద్యనభ్యసించండి..

గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కొండలరావు:



పాడేరు, జూలై, 16, ప్రభాతవార్త

చేడు వ్యసనాలకు దూరంగా ఉండి..క్రమశిక్షణతో విద్యనభ్యసించి అనుకున్న లక్ష్యాన్ని సాధించి ఉన్నత పదవులను అధిరోహించాలని పాడేరు గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు పిలుపు నిచ్చారు.మంగళవారం సాయంత్రం జి.మాడుగుల ప్రభుత్వ జూనియర్ కళాశాల అనుబంధ విద్యార్థుల వసతి గృహాన్ని డిడి కొండలరావు సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో డిడి మాట్లాడారు.విద్యార్దులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జి.మాడుగుల atwo తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన ఆటో డ్రైవర్ ఆచూకీ లభ్యం కుటుంబ సభ్యులకు అప్పగింత



ఆనందపురం, జూలై 16 ప్రభాతవార్త

మండలంలోని లోడగలవానిపాలెం పంచాయితీ నేల తేరులో అదృశ్యమైన ఆటో డ్రైవర్ బేరి నాగేషు బాబు ఆచూకీ లభ్యమైందని సిఐ తిరుపతిరావు తెలిపారు. నాగ శేషుబాబు ఈనెల 11న ఇంటి వద్ద నుంచి వెళ్లిపోయి తిరిగి రాలేదు. దీంతో అన్ని ప్రాంతాలు వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో భార్య మణి ఈనెల 14న పోలీసులకు ఫిర్యాదు చేసింది. రెండు పోలీస్ బృందాలు గాలింపు చర్యలు చేపట్టగా మంగళవారం విశాఖ రైల్వే స్టేషన్ వద్ద నాగశేషుబాబు ఉన్నట్టు సమాచారం రావడంతో పోలీసులు వెళ్లి తీసుకొని వచ్చారు.అతని భార్య మణికి నాగ శేషుబాబు పెద్దల సమక్షంలో అప్పగించారు.

## సీహెచ్‌సీలో కుటుంబనియంత్రణ శస్త్ర చికిత్సలు

ఆనందపురం, జూలై 16, ప్రభాతవార్త

ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం టూబెక్టమీ కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించారు వైద్య అధికారి డా.ఎం.గంగునాయుడు ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 10మంది మహిళలకు ఈ శస్త్ర చికిత్సలు చేశారు. సామాజిక వైద్య అధికారి పి.సాంబమూర్తి మహిళా ఆరోగ్య పర్యవేక్షకులు పార్వతమ్మ కృష్ణమోహన్, ఎంఎల్‌హెచ్‌పిఎస్, ఏఎన్ఎం ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

## దోమలనివారణకు రాజేంద్రపాలెంలో ఫాగింగ్



కొయ్యూరు, జూలై16, ప్రభాతవార్త

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకారణంగా గ్రామాల్లో ఎక్కడి పడితే అక్కడ నీరునిల్వలు ఎక్కువై, దోమలు విపరీతంగా పెరిగిపోవడంలో నివారణకుగాను ఎంపిడిఒ లాలం సీతయ్య, ఇఒపిఆర్డీ ప్రసాద్ ఆదేశాలతో పంచాయితీల్లో అధికారులు చర్యలు ప్రారంభించారు. స్థానిక సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, వైద్యసిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశావర్కర్లు నేతృత్వంలో ఇప్పటికే మండలంలోని వివిధ పంచాయితీల్లో దోమల నివారణామందు ఫాగింగ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం మండలకేంద్రమైన రాజేంద్రపాలెంలో సర్పంచ్ పీటా సింహాచలం, పంచాయితీకార్యదర్శి శ్రీనివాస్, సిహెచ్ఒ ప్రశాంత్, సచివాలయ ఎఎన్ఎం రాజీ, ఇంజనీరింగ్ అసిస్టెంటు రాగసుధ, మహిళాపోలీసు భవాని, సిహెచ్‌డబ్ల్యు తదితరుల సమక్షంలో ఫాగింగ్ చేసారు. అలాగే నీరునిల్వలు ఉన్న ప్రదేశాలను గ్రావెల్‌తో పూడ్చేచర్యలు చేపట్టారు.

## మండలంలో అక్రమ ఇసుక రీచ్‌లు పరిశీలించిన ప్రత్యేక అధికారుల బృందం

మాకవరపాలెం జూలై 16 ప్రభాతవార్త



రాష్ట్రశాసనసభ స్పీకర్ స్థానిక శాసన సభ్యులు చింత కాయ అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు ఒక్కసారిగా ఉలిక్కిపడిన అధికారులు ఎట్టకేలకు అక్రమ ఇసుక తరలిస్తున్న ప్రదేశాలు గుర్తిం చారు. మంగళవారం తహశీల్దార్ మురళిమోహన్‌రావు స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో కె.సునీల్‌కుమార్ అధ్వర్యంలో గనుల శాఖ స్థానిక ఎస్సై పంచాయిరాజ్ అధికారుల బృందం విస్తృత తనిఖీలు నిర్వ హించారు. మండలంలోని తాడపాల తూటిపాల అప్పన్న దొరపాలెం కొండల అగ్రహారం గ్రామాల పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ప్రదేశాలు సందర్శించిన ప్రత్యేక అధికార బృందం ఇసుక రీచ్‌లతోపాటు నదీ పరీవాహన ప్రాంతాల్లో యదేచ్ఛగా భారీగా ప్రొక్లైనులతో మట్టిని తవ్వి ఇసుక తీసినట్లు అధికారులు గుర్తించారు. సోమ వారం నర్సీపట్నంలో నెల్లిమెట్టవద్ద ఉన్న ప్రభుత్వ ఇసుక రీచ్‌ను సందర్శించిన అయ్యన్నపాత్రుడు అక్కడ నుంచే అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. అధికారులు అప్రమత్తమై మంగళవారం హుటా హుటున అధికారులు మండలంలోని వివిద ఇసుక ప్రదేశాలు తిరిగి ఇసుక ప్రదేశాలు గురించారు. మైన్స్ అధికారులు స్థానిక ఎస్సై పి.రామకృష్ణారావు ఇఒపిఆర్‌డి సీతామహలక్ష్మి డిప్యూటీ తహ శీల్దార్ శంకర్‌రావు పంచాయితీ కార్యదర్శులు గ్రామరెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## కౌలురైతులు అర్హతను బట్టి గుర్తింపు కార్డులు మంజూరు



మాకవరపాలెం జూలై 16 ప్రభాతవార్త

మాకవరపాలెం మండలంలో కౌలురైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీలో నిబంధనలకు లోబడి అధికారులు పనిచేయాలని తహశీల్దార్ మురళిమోహన్‌రావు సూచించారు. ఈమేరకు మంగళ వారం స్థానిక రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ అధ్యక్షతన మండల వ్యవసాయాధికారి చిరంజీవి డి.టి.శంకర్‌రావులతో కలసి సమావేశం నిర్వహిం చారు. వ్యవసాయాధికారి కౌలురైతులు ఎంపికచేసిన విధానంపై సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో అర్.ఐ జట్టి మండల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## గ్రామసమైఖ్యల సమావేశాలను నిర్ణీత రోజునే జరపాలి : ఏపిఎం ఆదినారాయణ

రాజవొమ్మంగి, జూలై 16, ప్రభాతవార్త



గ్రామసమైఖ్యల సమావేశాలను ప్రతీ నెలా నిర్ణయించిన తేదీల్లోనే జరపాలని మండల వెలుగు ఏపిఎం ఆదినారాయణ అన్నారు. 15తేదీన మండల మహిళా సమైఖ్య సమావేశం మండల అధ్యక్షురాలు కొనకం వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా హెడ్‌డి సిసి నిర్మల మాట్లాడుతూ ప్రతీ మహిళా పెరట్లో కూరగాయలను సాగు చేయడం ఉపయోగకరమన్నారు. పోషక విలువలు గల తోటకూర, కొత్తిమీర, అనేక రకాల కూరగాయలు మన ఇంట్లో పొందవచ్చున న్నారు. కూరగాయలకు ప్రత్యేకంగా సొమ్ములు వెచ్చించాల్సిన పని ఉండదన్నారు. అన్ని అప్పులు రికవరీ, 23..24సం. ఆడిట్ బిల్లులు, స్త్రీనిధి, అప్పులు ఎన్‌పిఏ లేకుండా చూడాలని ఏపియం ఆదినారాయణ అన్నారు. కొత్త అప్పులు మంజూరుకు రుణాలను సకాలంలో చెల్లించిన వారిని గుర్తించాలన్నారు. మండల సమైఖ్య అధ్యక్షురాలు కొనకం వరలక్ష్మి, ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, ఉప కార్య దర్శి వేమా బేబి, సెక్రటరీ పూసం లింగమ్మ, ఏపియం ఆదినారాయణ, సిసిలు సూర్యనారాయణ, నిర్మల, పూర్ణిమ, గౌరమ్మ, నానిబాబు, సింహాచలం, సిబ్బంది రాజశేఖర్, విజయ్‌రాజ్, 59 గ్రామ సమైఖ్య లీడర్లు పాల్గొన్నారు.


## ఆమె బ్రతుకుంది..ఆరోగ్యశ్రీ రికార్డుల్లో మరణించినట్లు నమోదు...


### -ఆందోళనకు గురైన మహిళ

నక్కపల్లి, జూలై 16, ప్రభాతవార్త

చెయ్యి బాగాలేదని ఎట్టి పరిస్దితిలో ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించిన మేరకు ఆరోగ్యశ్రీలో ఆపరేషన్ చేసుకున్నందుకు నక్కపల్లి 50పడకల ఆసుపత్రిని సంప్రదించగా రికార్డులో ఆమె మరణించినట్లు కనిపించడంతో ఒక్కసారిగా ఆ మహిళ ఆందోళనకు గురైన సంఘటన మండలంలోని గుల్లిపాడు ప్రాంతానికి చెందిన సాదిరెడ్డి లక్ష్మీ మంగళవారం నక్కపల్లి 50పడకల ఆసుపత్రికి వచ్చింది. ఆమె చెయ్యి బాగాలేదని ఎముకులు వైద్యులు డాక్టర్ కె.రవికిరణ్‌ను సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆరోగ్యశ్రీలో సర్జరీ చేయాలని చెప్పగా ఆరోగ్యశ్రీ విభాగాన్ని సంప్రదించారు ఆమె ఆధార్ రేషన్ కార్డులు బట్టి ఆన్లైన్లో పరిశీలించగా ఆమె మరణించినట్లు ఆరోగ్యశ్రీ రికార్డులో కనిపించడంతో ఆందోళన కు గురైన ఆ మహిళ లబోదిబో అంటూ గగ్గోలు పెట్టింది ఈవిషయం తెలుసుకున్నస్దానిక టీడీపీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆసుపత్రి వైద్యులను ఆరోగ్య శ్రీ విభాగాన్ని సంప్రదించారు మిగతా పథకాలని అందుతున్నాయని ఇందులో ఎందుకు ఇలా ఉందని ఆమె నాయకులు ఎదుట కన్నీరు పెట్టుకున్నారు. వైద్యులతో సంప్రదించిన వెంకటేశ్ గతంలోవ ఇటువంటి పొరపాటుల జరిగి ఉండవచ్చు అని తక్షణమే ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఆమెకు ఆపరేషన్ చేయాలని కోరగా స్పందించిన డాక్టర్ రవికిరణ్, ఆరోగ్య శ్రీవిభాగం చెందిన సిబ్బంది సరిచేసి పంపిస్తామని అనుమతులు వచ్చిన వెంటనే ఆరోగ్యశ్రీలో ఆపరేషన్ చేస్తామని జరిగిన పొరపాట్లు సరి చేస్తామని చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఇది చాలా దారుణమైన సంఘటనని టీడీపీ నాయకులు వెంకటేష్‌తో పాటు కొప్పిశెట్టి బుజ్జి, దార్ల కృష్ణ, వైబోయిన వెంకటరమణ సాదిరెడ్డి రమేష్ తదితరులు స్దానిక విలేకరులకు తెలిపారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు జరిపించిన కంచర్ల





విశాఖపట్నం, జూలై 15, ప్రభావార్త

ఆరిలోవ, 11వ వార్డు తోటగురువు బిఎన్ఆర్ కొండపైన ఒక అనాధ మహిళ అనారోగ్యంతో చనిపోయింది ఆ సంఘం ప్రెసిడెంట్ మాణిక్య రావు, కొండమ్మ ఉపకార్ ట్రస్ట్ నీ ఆశ్రయించగా ఆ అంత్య క్రియలకు కావల్సిన డబ్బులను అచ్చుతరావు అందజేశారు. ఏ అవసరం వున్న ట్రస్ట్‌నీ ఆశ్రయించాలని కోరారు.

## జిఐసిఈలో హ్యాండ్లూమ్ సారీ వాక్ పోస్టర్ విడుదల

మధురవాడ, జూలై 16, ప్రభాతవార్త



స్పిరిట్ ఆఫ్ వైజాగ్ సొసైటీ అధ్వర్యంలో జరగనున్న ఆగస్టు 4వ తేదీన హ్యాండ్లూమ్ సారీ వాక్ పై గవర్నమెంట్ ఇన్స్టిట్యూట్ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈమేరకు మంగళ వారం ప్రిన్సిపల్ కె వి రమణతో కలిసి సభ్యులు కార్యక్రమం పోస్టర్ను విడుదల చేశారు. సాగర తీరం ఆర్కే బీచ్ విశ్వ ప్రియ ఫంక్షన్ హాల్ నుంచి జరగనున్న త్రీ కే వాక్ కార్యక్రమానికి 7వేలమంది మహిళలు హాజర వుతారని స్పిరిట్ ఆఫ్ వైజాగ్ సొసైటీ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల విద్యార్థినిలకు ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. మహిళలో లస్యజనాత్మకతను పెంపొందిస్తూ 7వ తేదీ హ్యాడ్లూమ్ డే సందర్భం గా పై కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిఐసిఈ ప్రిన్సిపల్ కెవి రమణ సంస్ద ప్రతినిదులు ఎస్ రాజుకుమారి, పి శేఖర్ ఏ.శైలజ, డి.విజయ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వితంతు కుటుంబానికి

### ఆయుర్వేద వైద్యులు జమాల్‌ఖాన్ 5వేలు ఆర్థిక సహాయం



కూనవరం, జూలై 16, ప్రభాతవార్త

నిరుపేద వితంతు కుటుంబానికి ఏజన్సీలోని ఆయుర్వేద వైద్యులు జమాల్‌ఖాన్ ఆర్థిక చేయూత నందించిన వైనమిది. ఆ వివరాల్లోకి వెళితే.. అల్లూరి జిల్లా కూనవరం మండలం టేకులబోరు గ్రామానికి చెందిన ప్రశాంత్ అనే యువకుడు ఇటీవల మృతి చెందడం జరిగింది. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ పెద్ద చనిపోవడంతో మృతుని భార్య నాగమణికి కుటుంబ పోషణ నిమిత్తం కూలీ పనులకు వెళుతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురికావడం జరుగుతోంది. ఆ వితంతువు పడుతున్న ఇబ్బందులను ఏజన్సీలోని ప్రముఖ వైద్యులు జమాల్‌ఖాన్ దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది. వెంటనే ఆయన స్పందించి గ్రామాన్ని సందర్శించి ఆ కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.5వేల రూపాయలును ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. పిల్లలను జాగ్రత్తగా చదివించి ధైర్యంగా ముందుకు సాగాలని ఆమెకు భరోసాను అందిస్తూ ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జమాల్‌ఖాన్ వెంట తెలుగుదేశం సీనియర్ నాయకులు యడవల్లి భాస్కర్, మండల టిడిపి అధ్యక్షులు బరపాటి ప్రకాష్, మాజీ ఎంపిపి పొడియం అప్పారావు, ఉమ, రసూల్ తదితరులు ఉన్నారు.

## జమాల్‌ఖాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అగ్నిబాధిత

### కుటుంబాలకు గృహనిర్మాణ సామాగ్రి వితరణ




కూనవరం, జూలై 16, ప్రభాతవార్త :

కూనవరం మండలం గొమ్ముగూడెం గ్రామంలో మే నెలలో సంభవించిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన రెండు కుటుంబాలకు జమాల్‌ఖాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.60వేల రూపాయలు విలువ చేసే గృహ నిర్మాణ సామాగ్రిని మంగళవారం అందజేశారు. ఆనాడు సర్వస్వం కోల్పోయిన కొక్కిరాల అనంతరావు మరియు కంటి బాబూరావుల ఇండ్లు పూర్తిగా దగ్ధం కావడం జరిగింది. ఆ కుటుంబాలకు అప్పుడు తక్షణ సహాయం ఐదు చేసి, ఇంటికి సంబంధించిన సామాగ్రిని అందజేస్తానని ఆయుర్వేద వైద్యులు జమాల్‌ఖాన్ హామీ ఇవ్వడం జరిగింది. అన్నమాట ప్రకారం ఇంటి సామాగ్రిని బాధిత కుటుంబాలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు యడవల్లి భాస్కర్, మాజీ ఎంపిపి పొడియం అప్పారావు, మండల టిడిపి అధ్యక్షులు ప్రకాష్, ఉమా, రసూల్, తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు మనుషుల మధ్య బాంధవ్యాలు పెంచుతాయి

### -బంగారమ్మ తల్లి అమ్మవారి మహోత్సవాలు : నిర్మాత కంచర్ల అచ్చుతరావు



విశాఖపట్నం, జూలై 16 ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న భంగారమ్మ తల్లి పండుగకి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందించిన ఉపకార్ ట్రస్ట్ అధినేత, ప్రముఖ నిర్మాత కంచర్ల అచ్చుత రావుకి నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.గత మూడు రోజులుగా ఇక్కడి శ్రీక్రిష్ణాపురం, ఫైన్‌పిల కాలనీ నెహ్రూ కాలని, దారపాలెంలో బంగరమ్మా తల్లి పండుగ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మొదటి రోజు ఫైనాపిల్, క్రిష్ణాపురంలో డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమానికి స్పాన్సర్ చేశారు. నెహ్రూ కాలనీ బ్లాక్స్‌కు లైటింగ్ సౌండ్‌కు దన సహాయం అందజేవారు. అనంతరం శ్రీ అమ్మవారికి సారె ప్రసాదం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈచుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు నను భంగారమ్మ తల్లి చల్లగా చేడాలని వేడుకున్నారు. ఈవేడు కలలో ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ఇన్చార్జి సుధీర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ఎస్సీ ఎస్టీ సెల్ నేషనల్ ఇన్చార్జి పారిపల్లి రామారావు గ్రామ పెద్దలు జక్కన్న మారక గాంధీ మాస్టర్ కొండపల్లి పైడిరాజు ఫైనాపిల్ కాలనీ సుబ్బ రావు ఎస్ఎస్ నగర్ శ్రీను, మంగరాజు, డేవిడ్, వరం రాజు, మాధవి రాధ, సుహాసిని, నెహ్రూ కాలనీ, త్రినాద్, రామకృష్ణాపురం, భారత్ రాజు, వైజాగ్ శ్రీను, అమ్మసాండ్స్ చిన్నకుమార్, ట్రస్ట్ సభ్యులు, పాల్గొన్నారు.

## ఇన్స్యూరెన్స్ రంగంలో సమస్యలపై ఎంపి శ్రీభరత్‌కు వినతి

### -పార్లమెంట్ సమావేశాల్లో చర్చిస్తా : ఎంపి శ్రీభరత్ హామి

జగదాంబ, జూలై 16, ప్రభాతవార్త



ఆలిండియా ఇన్స్యూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐఐఇఎ) పిలుపు మేరకు, ఐసిఇఎ విశాఖపట్నం డివిజన్ జనరల్ సెక్రటరీ కా.జి.వరప్రసాద్ ఎల్ఐసి డబ్ల్యుడబ్ల్యుసిసి ఎపి స్టేట్ కన్వీనర్ కామ్రేడ్ జి.సూర్యప్రభ, ఐసిఇఎయు నాయకులు సతీష్, గోవింద్, శ్రీనివాసరావు, ఎవిఆర్‌కె మూర్తి టిడిపి విశాఖపట్నం నియోజకవర్గం నుండి లోక్‌సభ సభ్యులు ఎం.శ్రీభరత్‌ని కలిసి ఇన్స్యూరెన్స్ రంగంలో ఐపిఒ పెంపు విర మించి, భీమా ప్రీమియంపై జిఎస్‌టి ఎత్తివేసేలా ప్రభుత్వంతో చర్చించి, ఆ సమస్య పరిష్కారానికి కృషిచేయాలని వినతిపత్రాన్ని అందచేసారు. ఎం.శ్రీభరత్ ఇన్స్యూరెన్స్ రంగం సమస్యలను రాబోయే పార్లమెంట్ బడ్జెట్ సమావేశంలో ప్రస్తావిస్తానని హామి ఇచ్చారు. ఎ.రామకృష్ణాపురావు, మీడియాఇన్‌చార్జి ప్రతినిధి బృందాన్ని సమన్వయం చేశారు.

## శ్రీకృష్ణుడిగా దర్శనమిచ్చిన జగన్నాథుడు



విశాఖపట్నం, జూలై 16,ప్రభాతవార్త

టౌన్‌కొత్త రోడ్డు విశాఖలో వేంచేసిన శ్రీజగ న్నాథ స్వామి రథయాత్రలో భాగంగా బలబద్ర, సుభద్రా దేవి సమేత శ్రీ జగన్నాథస్వామి మంగళ వారం నాడు శ్రీకృష్ణ అవంతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా శ్రీసత్యనారాయ ణ స్వామి దేవస్దానం ఇసుకకొండ వార జగన్నాదస్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు ఈకార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయమ శాఖ విశాఖ జిల్లా సహాయ కమిషనర్ కె.శిరీష, ఈఓ బి.ఎల నగేష్ కె.గాయిత్రి పాల్గొన్నారు.మధ్యాహ్నం వేయి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం శ్రీకృష్ణావతారం సందర్భంగా నృత్యభారతి డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు కూచి పూడి నృత్యాంశాలు ప్రదర్శించి అందర్నీ ఆకట్టుకున్నారు. వీరందరికీ ఆలయ ఈఓ టి రాజగోపాలరెడ్డి జ్ఞాపికలు అందజేసి కృతజ్ఞతలు ఎంవి రాజశేఖర్ వ్యాఖ్యత వ్యవహరించారు. వీరితోపాటు ఆలయ అర్చకులు పి.జగన్నాద ఆచార్యులు, నృత్య గురువు వి.మౌనిక పాల్గొన్నారు.

## శ్రీసత్యనారాయణ స్వామి ఆలయ ఈఓగా రాజగోపాల్‌రెడ్డి

విశాఖపట్నం, జూలై 16, ప్రభాతవార్త

ఇసుక కొండ పై వెలసిన శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్దానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా టీ. రాజగోపాల్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీ జగన్నాథస్వామి ఆలయ ఈవోగా పని చేస్తున్న ఆయనకు శ్రీసత్యనారాయణస్వామి దేవస్థానం ఈఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు. మంగళవారం దేవస్దానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బుద్ధ మహాలక్ష్మీనగేష్ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. నగేష్‌కు సహాయ కమిషనర్‌గా పదోన్నతి లభించడంతో ఆయనను భీమవరంలోని మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్దానం నియమించారు. దీంతో ఆయన మంగళవారం రిలీవయ్యారు. నగేష్ ను వీడ్కోలు పలికిన వారిలో దేవస్దానం ప్రధాన అర్చకులు నరసింహాఆచార్యులు ఇతర ఉద్యోగులు ఉన్నారు.

## మాట నిలబెట్టుకున్న చంద్రన్న

### చోడవరంలో నిత్యావసర సరుకుల ధరలు తగ్గింపు : అమలుపరిచిన ఎమ్మెల్యే రాజు

చోడవరం, జూలై 16, ప్రభాతవార్త



ఏపీలో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేసే కార్యక్రమం లో భాగంగా సరసమైన ధరలకే వని యోగదారులకు నాణ్యమైన నిత్యావసర వస్తువులు అందుబాటులోకి తెచ్చే కార్య క్రమానికి శ్రీకారం చుట్టారు. దానిలో భాగంగా చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ ఎస్‌రాజు పలు దుకాణాలలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే నిత్యావసర సరుకులు విక్రయించే కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ నిత్యావసర సరుకులు ధరలు నియంత్రించే విధంగా అమలు చేసే నిత్యావసర సరుకులు చోడవరంలో ఉప్పల అమ్మనశెట్టి ఉప్పల వెంకటేశ్వరరావు, నున్న గోపాలం షాపులలో ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని చెబుతూ పలువురుకు అందజేశ్వారు. ప్రతి కుటుంబానికి నిత్యావసర సరుకులు చాలా కీలమని ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల లోపే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశారని మెగా డీఎస్సీ అమలు పరిచారని ఉచిత ఇసుకు అందజేస్తున్నారని చెప్పారు. అలాగే అవ్వ తాతలకు రూ.4వేల పింఛను, పెంచిన మూడు వేల రూపాయలతో కలిపి ఏడు వేల రూపాయలు అందజేయడం వంటి ఘనతలు చంద్రబాబుకే సాధ్యమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మిగిలిన పథకాలు కూడా త్వరలోనే అమలు చేస్తారని తెలిపారు. రానున్న రోజుల్లో ఏపీ ప్రపంచ పటంలో కనబడే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు పసుమర్తి వెంకట్, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ వెంకట సత్యనారాయణ(పెదబాబు), మాజీ కోఆప్షన్ మెంబర్ జోసఫ్ (శ్రీరామ్మూర్తి), పప్పు శ్రీనివాస్, ద్వారపురెడ్డి శ్రీనివాస్, బాలిబోయిన దేవుళ్లు, చోడవరం ఎంపీటీసీ రామలక్ష్మీనాయుడు, పంచాయతీ వార్డు సభ్యులు టీ.శ్రీనివాస్(మెంబర్ శ్రీను), నేమాల ధనలక్ష్మీహరి, బొడ్డపాటి లక్ష్మణరావు, బొబ్బిలి ప్రసాద్, బోను రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 5వ జోన్‌లో ఆగస్టు 5న బహిరంగ వేలం నిర్వహణ

విశాఖపట్నం, జూలై, 16, ప్రభాతవార్త

మహా విశాఖ నగర పాలక సంస్థ, జ్ఞానపురం, జోన్-5 పరిధిలో గల కొత్త వార్డు నెం. 40 నుండి 63 వరకు సంబంధించిన ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపములు, రోడ్డు సైడ్ మార్కెట్ల కు తేది.05-08- 2024, ఉదయం 11 లకు 5వ జోనల్ కార్యాలయము, జ్ఞానపురం నందు దిగువ తెలిపిన వివరాలు వారిగా బహిరంగ వేలము నిర్వహించబడునని జోనల్ కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.వార్డు నెం.60 గుల్లల పాలెం షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం. 8,15,22,24,25,41,46, 48,52,54,55,56,57 , 58, సంజీవయ్య కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం.1 , 2, అశోక్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం.2, త్రినాధపురం షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం.1, బాపూజీ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం.1,2,3,4 , 5 షాప్ లకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు , కళ్యాణ మండపాలు వార్డు నెం 51 (కొత్త వార్డు) లోని మాధవ స్వామి కళ్యాణ మండపం, మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు మరియు మార్కెట్స్ లలో గుల్లలపాలెం దుకాణము రోడ్ పక్కన మార్కెట్స్ హాకర్ మండలం, పల్లివీధి రోడ్ సైడ్ మార్కెట్, జనతా కాలనీ (బుధవారం) వారం మార్కెట్, కంచరపాలెం రోడ్ సైడ్ మార్కెట్, తాటిచెట్లపాలెం రోడ్ సైడ్ మార్కెట్, అక్కయ్యపాలెం రోడ్ సైడ్ మార్కెట్ లకు ఒక సంవత్సరం కాల పరిమితి వరకు వేలం పాట జరుగునని తెలిపారు. కావున ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొన వలసిందిగా కోరడమైనదని తెలిపారు. కావున వేలంపాటలో పాల్గొనేవారు జీవీఎంసీ నిబంధనలకు లోబడి వేలం పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. ఇతర వివరాలకు జీవీఎంసీ జోన్-5 జ్ఞానాపురం కార్యాలయంలోని పర్యవేక్షకుని సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

## పంట సాగుదారు హక్కు పత్రంపై అవగాహన



భీమునిపట్నం జూలై, 16, ప్రభాతవార్త

భీమిలి మండలం స్థానిక తహసిల్దార్ ఆఫీస్ నందు పంట సాగుదారు హక్కు పత్రంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పంటలు సాగు చేసే ప్రతీ కౌలు రైతు పంట సాగు హక్కు పత్రం భీమిలి తహసీల్దార్ ఆఫీసు నందు పొందుటకు భూ యజమాని ఆధార్ కార్డు భూమి పాస్ బుక్, కౌలు రైతు ఆధార్ కార్డుతో పాటు యజమాని, కౌలు రైతు ఇద్దరు సంతకాలు చేసి ధ్రువీకరించిన అప్లికేషను ఫామ్ ను విఆర్ఓకు సచివాలయం లో అందచేస్తే కౌలు కార్డు జనరేట్ చేస్తామని మండలం వ్యవసాయ అధికారి శివ కోమలి తెలిపారు... ఈ కౌలు కార్డు ద్వారా పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ మొదలైన వివిధ పథకాల కింద ప్రభుత్వం ద్వారా పొడిగించబడుతున్న ప్రయోజనాలను పొందేందుకు అర్హతను ఉటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీను బాబు విఆర్ఓ లను ఉద్దేశించి వారి వారి లక్ష్యాలను నిర్దేశిత సమయం లో పూర్తి చేయాలనీ తెలిపారు... ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి శివకోమలి, మండల వీఆర్వోలు, రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు...

## అతిసారపై అవగాహన కల్పిస్తూ ఇంటింటా ప్రచారం

భీమునిపట్నం జూలై, 16, ప్రభాతవార్త




జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ పరిధి పాత మున్సిపాలిటీ 1వ వార్డు బంగ్లామెట్టలో జీవీఎంసీ 1వ వార్డు యూత్ ప్రెసిడెంట్ గరే సదానంద ఆధ్వర్యంలో అతిచార వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గరే చంద్రమౌళి, ప్రభుత్వ అధికారి ఏపీ డి ఓ సంతోష్ ఇచ్చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జీవీఎంసీ 1వ వార్డు అధ్యక్షురాలు పరిమి భువనేశ్వరి మరియు శానిటైజర్ సెక్రెటరీ సురేష్ ,ఆశా వర్కర్స్ హేమలత, స్వాతి మొదలగున వారు పాల్గొన్నారు

## ప్రయాణికుల విశ్రాంతి భవనమా? లేక పార్కింగ్ స్థలమా?

### అధికారుల మాటలను బేఖాతరు చేస్తున్న వాహన యజమానులు



గూడెం కొత్తవీధి, జూలై, 16, ప్రభాతవార్త

మండలంలో రింతాడ ప్రయాణికుల విశ్రాంతి భవన ఆవరణం వాహనాల నిలుపుదల చేసే పార్కింగ్ అడ్డాగా మారింది. అధికారులు ప్రయాణికుల విశ్రాంతి భవనం ప్రాంగణంలో వాహనాలు నిలుపుదల చేయొద్దని పలుమార్లు హెచ్చరించినప్పటికీ అధికారుల మాటలను బేఖాతరు చేస్తూ నిత్యం పెద్ద పెద్ద వాహనాలు నిలుపుదల చేస్తుండడంపై అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు వాహన యజమానులపై మండిపడుతున్నారు. తక్షణమే వాహనాలను ప్రయాణికుల విశ్రాంతిభవన ప్రాంగణంలో తొలగించాలని లేకుంటే ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన

### సబ్ ఇన్స్పెక్టర్ పి.చిన్నం నాయుడు

భీమునిపట్నం జూలై, 16, ప్రభాతవార్త



భీమునిపట్నం ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఎన్‌డిపిఎస్ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు గంజాయి, హెరాయిన్, కోకైన్ వంటి మాదకద్రవ్యాల వాడటం వల్ల వచ్చే నష్టాలపై భీమునిపట్నం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సబ్ ఇన్స్పెక్టర్ చిన్నమనాయుడు, సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ , అధ్యాపకులు, విద్యార్థులు మరియు సెబ్ సిబ్బంది పాల్గొన్నారు పి.చిన్నంనాయుడు, సబ్ ఇన్స్పెక్టర్, ఎస్ఇబి స్టేషన్, భీమునిపట్నం.

## సమస్యలు తెలుసుకుంటున్న పరిమి భువనేశ్వరి పర్యటన

భీమునిపట్నం జూలై, 16, ప్రభాతవార్త





స్థానిక భీమిలి జోనల్ పరిధి 7వ వార్డు సంతపేట సచివాలయానికి వెనుకవైపు మంగళవారం జనసేన జీవిఎంసి 1వార్డు అధ్యక్షురాలు పరిమి భువనేశ్వరి పర్యటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

## ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ - ఒకరు మృతి





వి.ఆర్.పురం, జూలై 16,ప్రభాతవార్త

మండలంలోని పోచవరం రహదారి పై మంగళవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అడవి మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో, రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొని రాయిగూడెం గ్రామానికి చెందిన నూప గంగయ్య (40)అక్కడి కక్కడే మృత్యువాత పడగా, మరో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఉయికా మల్లయ్య అనే వ్యక్తి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు కూనవరం మండలం, కొతులగుట్ట ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు సంభందించి, పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## ఉత్తరాంధ్ర అభివృద్ధిపై చంద్రబాబు ప్రత్యేక దృష్టి



**చీపురుపల్లి, జులై 16 ప్రభాతవార్త :** ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఉత్త రాంధ్ర అభి వృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారాని విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. చీపురుపల్లి మంగళవారం ఆయన నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టిన నెల రోజుల్లోనే విప్లవాత్మకమైన పరిపాలన అందిస్తు న్నారన్నారు. వైసీపీ పాలనలో అదుపుతప్పిన పాలనను గాడిలో పెడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు సమీక్షలు చేస్తూ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారన్నారు. చంద్రబాబునాయుడు ఉత్తరాంధ్రలో పర్యటన చేసి బోగాపురం విమా నాశ్రయం, పోలవరం, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులను పరిశీలించి నిర్మాణాలను పరుగులు తీయించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారని ఆయన చెప్పారు. మంచి పరిపా లన దక్షుడు చంద్రబాబునాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం ప్రజల అదృష్టమన్నారు. ఈ సందర్భంగా చీపురుపల్లిలో ఆర్‌డబ్ల్యుఎస్‌లో పని చేస్తున్న కార్మికులు జీతాలు సమస్యపై వినతి పత్రం ఇవ్వటం జరిగింది. వెంటనే స్పందించి నాగార్జున కలెక్టర అంబేడ్కర్‌కి ఫోన్ చేసి కార్మికులు జీతాలు ఇవ్వటంలో న్యాయం చేయాల్సిందిగా కోరారు.

## ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం : కోళ్ల

**కొత్తవలస, జూలై 16 ప్రభాతవార్త :** ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించేందుకు ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. మంగళవారం కొత్తవలస మండల చీపురువలస గ్రామంలో గ్రామ టీడీపీ నాయకులు అనిమిరెడ్డి రమణ, బంగారు రమేష్, ఆధ్వర్యంలో ఘనంగా




ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని భావితరాల యువత భవిష్యత్‌ని కాపాడుకోవాలని ప్రతి ఒక్క ఓటరు కంకణం కట్టుకుని నాయకులందరూ ఎన్డీఏ కూటమి విజయానికి బాగస్వాములై ప్రతీ ఒక్కరిని తాను రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పలరాం ప్రసాద్, వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాణి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య వారోత్సవాలు ప్రారంభం



**మక్కువ, జూలై 16 ప్రభాతవార్త :** మండలంలోని గ్రామ పంచాయతీ పరి శుభ్రంగా ఉంచి ప్రజల రోగాల బారిన పడ కుండా ఉంచడమే ప్రభుత్వం ఉద్దేశ్యమని అదరం కలిసి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచదామని ఎంపిడివో దేవకుమార్ అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుంచి ప్రదాన కూడలి వరకు ర్యాలీగా వచ్చి మానవహారాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16 నుంచి వచ్చే నెల రెండవ తేదీ వరకు పారిశుద్ధ్య వారోత్సవాలు జరుపుకోనున్నామని ఆయన తెలిపార. ఈ క్యాక్రమంలో అందరూ బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ పారిశుద్ధ్య వారోత్సవాలను ప్రతి గ్రామంలో నీటి గుంటలపై దోమలు మందు పించాకరి చేయిస్తామని, ఫాగింగ్ యంత్రం ద్వారా ప్రతి గ్రామాలలో ఫాగింగ్ జరిపిస్తామని, ప్రతి గ్రామానికి వెళ్ళి పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించి ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాల్సిన బాధ్యత అందరిపైన ఉందని కరపత్రాలు ప్రచారం చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ ఆనంద్‌కుమార్, డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ కిరణ్‌కుమార్, ఏపీవో ఈశ్వరమ్మ ఏపీఎం సన్నిబాబు, ఎంఈఓ సత్యనారాయణ, హౌసింగ్ ఏఈ సింహచలం, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించండి

**కొత్తవలస, జూలై 16 ప్రభాతవార్త :** వియ్యంపేట పిహెచ్‌సిలో వైద్య సిబ్బందికి, ఆశ వర్కర్స్‌కి జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్టు వ్యాధిగ్రస్తుల్ని గుర్తించే ఇంటింటి సర్వే జులై 18 నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు నిర్వహిస్తారని వైద్యాధికారి డాక్టర్ గోపాలకృష్ణ తెలిపారు. శరీరంపై స్పర్శ



లేని రాగి రంగులో గాని, గోధుమ రంగులో గాని మచ్చలు ఉన్న, నెర్వ్ డామేజ్ ఉంటే కుష్టు వ్యాధిగా అనుమానించవచ్చునని తెలిపారు. కుష్టు వ్యాధిపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో నరసింగరావు, హెచ్.ఎస్ ఈశ్వరరావు. హెచ్.వి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## కురుపాంలో పారిశుద్ధ్య పక్షోత్సవ ర్యాలీ



**కురుపాం, జూలై 16 ప్రభాతవార్త :** పారిశుద్ధ్య పక్షోత్సవాల్లో భాగంగా కురుపాం లో ర్యాలీ నిర్వహించారు. మంగళవారం ఎంపిడిఓ అప్పారావు ఆధ్వర్యంలో ఈ ర్యాలీని ఎంపిడిఓ కార్యాలయం నుంచి కురుపాం రావాడ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్యం పాటించాలని ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ నెల 16 నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ సుజాత, గ్రామ సర్పంచ్ గార సుజాత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోల రంజిత్‌కుమార్ టీడీపీ మండల కన్వీనర్ కలిసేటి కొండయ్య బిజెపి జిల్లా నాయకులు ఎస్.ధూళికేశ్వరరావు, ఎన్‌ఆర్‌జి ఎస్ ఏపీవో బాబ్జి గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చంద్రశేఖర్ అంగన్వాడీ కార్యకర్తలు వైద్య సిబ్బంది సచివాలయ సిబ్బంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

## రెండు కేంద్రాల్లో బియ్యం, కందిపప్పు విక్రయం

**గజపతినగరం, జూలై 16 ప్రభాతవార్త :** తక్కువ ధరలతో బియ్యం, కందిపప్పు విక్రయానికి రెండు కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు సిఎస్‌డిటి రవిశంకర్ చెప్పారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, మంత్రి కొండ పల్లి శ్రీనివాస్ ఆదేశాల మేరకు మెంటాడ రోడ్‌లో ఒకటి, గజపతినగరంలో ఒక కేంద్రం ఏర్పాటు



చేసినట్లు తెలిపారు. కందిపప్పు కిలో 160 రూపాయిలు, బియ్యం 48 రూపాయిలు, 49 రూపాయిల వంతున రెండు రకాలు విక్రయించనున్నట్లు చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని ఆయన సూచించారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన వనజాక్షి, రవిశేఖర్



**నెల్లిమర్ల.జూలై 16 ప్రభాతవార్త :** రాష్ట్ర ను టిడిపి మానవ వనరుల శాఖ, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్‌ను విజయ నగరం జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, పార్టీ సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ మంగళవారం సచివాలయంలోని అతని చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.కొద్ది సేపు నియోజక వర్గంలోని పార్టీ పరిస్థితులు, జిల్లాలోని టిడిపి మహిళా విభాగం కార్యక్రమాలు గురించి చర్చించారు. అనంతరం రవిశేఖర్,వనజాక్షి రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనితను రాష్ర, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కూడా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలు సమస్యలపై చర్చించారు.

## అభివృద్ధికి నావంతు కృషి చేస్తా : ఎంపి కలిశెట్టి

**బొబ్బిలి, జులై 16 ప్రభాతవార్త :** అబివృద్ధికి నావంతు కృషిచేస్తామని విజయ నగరం మెంబర్‌ఆప్ పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. మంగళ వారం బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకెరంగారావు (బేబి నాయన)ను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ



కేంద్రప్రభుత్వం నుంచి బొబ్బిలినియోజకవర్గం నుంచి వచ్చే సమస్యలకు పరిష్కారం చేస్తానని అన్నారు. నానుంచి ఏవిదమైన సహాయ సహాకారుమీ యొక్క ఎమ్మెల్యేకు చేయడానికి నేను సిదంగా ఉన్నానని అన్నారు. ఈకార్యక్రమంలో రైల్వే లోడింగ్ అన్‌లోడింగ్ కేంద్రాన్ని కొనసాగించే చర్యలు చేపట్టాలని రైల్వే అహామాలీలు వినతి పత్రం అందజేసారు. ఈకార్యక్రంలో బొబ్బిలి ఎమ్మెల్యే బేబినానయన తెలుగు దేశంపార్టీనాయకులు రౌతురామమూర్తినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పారిశుద్ధ్య వారోత్సవాలు



**పాచిపెంట, జూలై 16 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పాచిపెంట గాంధీ బొమ్మ సెంటర్లో పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్పెషల్ అధికారి పారిశుద్ధ్య వారోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ వారోత్సవాలు ఈ నెల 18 నుంచి ఆగస్టు రెండు వరకు మండలంలో ప్రతి పంచాయతీలో మంగళవారం నుంచే నిర్వహిస్తున్నారని ఎంపిడివో లక్ష్మీకాంత్ తెలిపారు. అదేవిధంగా గాంధీ బొమ్మ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు విద్యార్థులచే పారిశుద్ధ్య అవశ్యకతపై నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్యంపై దృష్టి సారించి అంటూ రోగాల రాకుండా రక్షించబడాలని ఎంపిపి ప్రమీల అన్నారు. రెండు నెలలు వర్షాలు అడప దడప కురవడంతో అంటువ్యాధులు ప్రబలి పలువరు మంచాలు పడుతుంటారని వాటి నుంచి రక్షించే విధంగా ముఖ్యంగా పరిశుభ్రత చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పి.సంతోషి, స్థానిక ఎంపిటిసి సభ్యుడు ఉమామహేశ్వరరావు, మండల వైస్ ఎంపిపి కొరిపిల్లి రవీంద్ర, ఎంపిపి ప్రతినిధి చినబాబు, స్థానిక వైద్యాధికారి జి.విరమణ తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఆటోలు ఢీకొని ఒక్కరు మృతి

**మెంటాడ, జూలై 16 ప్రభాతవార్త :** మండలంలోని మీసాల పేట గ్రామం వద్ద రెండు ఆటోలు ఢీ కొని బోల్తా పడటంతో కెల్లా సోమమ్మ (65) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఆరుగురికి స్వల్పగాయాలు అయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకుని ఆంద్ర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## ఇద్దరు పాత నేరస్థులు అరెస్టు



**బాడంగి, జూలై 16 ప్రభాతవార్త :** మండల పరిధిలో గల పలు గ్రామాల్లో గత కొన్ని నెలలుగా జరిగిన దొంగతనాల కేసుల్లో మార్చిన గోవింద, ఆరిక నరేష్ ఇద్దరు పాత నేరస్తులను మంగళవారం ఆకులకట్ట జంక్షన్ వద్ద బాడంగి ఎస్.ఐ ఆర్.జయంతి అరెస్టు చేసి వారి వద్ద నుంచి చోరీ సొత్తు అయిన సుమారు 90 గ్రాముల బంగారు ఆభరణాలను, ఐదు మోటారు సైకిళ్ళను స్వాదీనం చేసుకుని వారిని రిమాండ్ కోసం కోర్టు ముందు హాజరు పరచి అనంతరం సబ్‌జైలు తరలించడమైందని ఎస్ఐ తెలిపారు.

## అన్న క్యాంటీన్ల నిర్వహణకు రూ.1.30 లక్షలు విరాళం

**విజయనగరం, జులై 16 ప్రభాతవార్త ప్రతినిధి :** పేదల ఆకలి తీర్చేందుకు ఆగస్టు 15 నుంచి పున ప్రారంభం కానున్న అనన క్యాంటీన్ల నిర్వహణకు రూ.లక్షా 30 వేల విరాళాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్‌కు, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితిగజపతిరాజు మంగళ



వారం అందజేశారు. తిలక్ పౌండేషన్ ప్రతినిధులు వెంకటేశ్వర ప్రసాద్ లక్ష రూపాయలను, కంచాల సాయిబాబా, హైమావతి దంపతులు రూ.30 వేలను సమకూర్చగా, ఎమ్మెల్యే చేతుల మీదుగా కలెక్టర్ చాంబర్‌లో చెక్కులను అందజేశారు. ఈ కారక్రమంలో దాతలు కూడా పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు ఆందోళన కలిగించే జిఓ నిలుపుదల




**బొబ్బిలి, జూలై 16 ప్రభాతవార్త :** సిఎం ప్రకటించిన ఉద్యోగ ఉపాధ్యాయులను తీవ్ర ఆందోళనకు గురిచేసిన జిఓను ముఖ్యమంత్రి నిలుపుదలచేయడంపై ఎపిటిఎఫ్ అకడమిక్ కన్వీనర్ జేసిరాజు హర్షం వ్యక్తం చేసారు.పాత పింఛన్ విధానం అమలు చేయాలని కోరారు. ఈజిఓతోనే గత ప్రభుత్వంతో వ్యతిరేకత వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ ప్రతినిధులు జోగినాయుడు, ప్రవీన్‌కుమార్, సింహాచలం, రామకృష్ణ, ఎల్లయ్య,లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్లను కలిసిన బాబు పాలూరు

**బలిజిపేట, జూలై 16 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహన కార్యదర్శి బాబు పాలూరు గజపతినగరం ఇన్‌చార్జి మర్రాపు సురేష్, సీనియర్ నాయకులు మిడతాన రవికుమార్, వరి రైతుల బకాయిలు, మన ఉత్తరాంద్ర ప్రాంతానికి చెందిన రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రికి వివరించడం జరిగింది.



## నిధులు దుర్వినియోగంపై విచారణకు డిమాండ్



**గరుగుబిల్లి, జూలై 16 ప్రభాతవార్త :** గరుగుబిల్లి ఎంపిడివోగా జి.పైడితల్లిపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని నాగూరు ఎంపిటిసి ద్వారపురెడ్డి సత్యనారాయణ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిని కోరారు. ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎంపిడివో పైడితల్లి నిధులు దుర్వినియోగం చేసిన విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. బోరు సామాగ్రి కొనుగోలు విషయంలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఎంపి నిధులతో కొనుగోలు చేసి ఎల్ఈడీ దీపలు పక్కదారి పట్టాయని వివరించారు. కురుపాంలో విధులు నిర్వహించిన సమయంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల్లో కోట్లాది రూపాయలు అవకతవకలు జరిగాయని తెలిపారు.

## ఎరువుల షాపులు ఆకస్మికంగా తనిఖీ

**బలిజిపేట, జూలై 16 ప్రభాతవార్త :** బలిజిపేట మండలంలో గల ఎరువులషాపులు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. వ్యవసాయ అధికారి కె.రాబర్ట్‌పాల్ పార్వతీపురం మన్యం జిల్లా వ్యవసాయ అఇకారి కె.రాబర్ట్‌పాల్ ఆధ్వర్యంలో తనిఖీ చేయడం జరిగింది. బలిజిపేట గ్రామాల్లో షాపులను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగగా ఎరువులు షాపులు అన్నింట్లోను రికార్డుల స్టాక్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## జిల్లా సర్వజన ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు



**విజయనగరం, జూలై 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని ఈ ఆసుపత్రి ద్వారా రోగులకు అందుతున్న సేవలను మరింత మెరుగు పరచాలని, అదనపు సౌకర్యాలు కల్పించాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నిర్ణయించింది. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిజిహెచ్ అభివృద్ధి కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. జిలా సర్వజన ఆసుపత్రి, ఘోషాసుపత్రుల్లోని సమస్యలు, అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితిగజపతిరాజు కమిటీ ముందు ఉంచారు. వీటిపై చర్చించి ఆసుపత్రి అభివృద్ధికి పలు నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మాట్లాడుతూ ఇటీవల మరమ్మతుకు గురైన ఎంఆర్ఐ స్కానింగ్ మిషన్ సిద్ధమై రోగులకు అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో కొత్తగా మరో బోరు వేయడానికి జిల్లా కలెక్టర్ నిధులను మంజూరు చేస్తూ, వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. గోషాసుపత్రికిలో ఎంపి నిధులు రూ.31 లక్షలతో కొత్తగా బారీ లిఫ్ట్‌ను ఏర్పాటు చేయడానికి నిర్ణయంచామన్నారు. ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ గోషాసుపత్రిలో లిఫ్ట్ ఏర్పాటు చేయడానికి ఎంపి నిధుల నుంచి 31 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆసుపత్రి ప్రాగణంలో పివిజి రాజు విగ్రహం ఏర్పాటుకు తన సొంత నిధులను వెచ్చించేందుకు ముందుకొచ్చారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎంపి కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎం.సుమబాల, జిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అప్పలనాయుడు, డిఎంఅండ్‌హెచఓ డాక్టర్ ఎస్.బాస్కరరావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ గౌరీశంకర్, మున్సిపల్ కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడు, వైద్యకళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత, కమిటీ సభ్యులు డాక్టర్ వి.ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిలుగువలసలో పర్యటించిన ఎంపి అప్పలనాయుడు

**రామభద్రపురం, జూలై 16 ప్రభాతవార్త :** మండలంలో జిలుగువలస గ్రామంలో మంగళ వారం ఎం.పి కలిశెట్టి అప్పలనాయుడు పర్యటిం చారు. అత్యాచారానికి గురైన చిన్నారి తల్లిదండ్రు లను ఆయన పరామర్శించారు. చిన్నారి పేరున ఐదు లక్షలు డిపాజిట్ ప్రభుత్వం అందిస్తుంద



న్నారు. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. గ్రామంలో రహదారులు తాగునీరు, సాగునీరు సమ్యలు పరష్కరించాలని గిరిజనులు ఎంపిదృష్టికి తీసుకెళ్ళారు. దీనిపై ఆయన స్పందిస్తూ గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఎంపి ద్విచక్ర వాహనంపై జీలుగువలస చేరుకున్నారు. బుదల రోడ్లపై రెండు కిలోమీటర్లు కాలినడకన వెళ్ళారు. జిలుగు వలసలో అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని చిన్నారులకు అందించాలని కోరారు. అనంతరం కొండకెంగువలో ఏడొంపుల గెడ్డను ఆయన పరిశీలచారు. ఈ కార్యక్రమంలో తేజ, మండల అధ్యక్షుడు కరణం బాస్కరరావు, వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి శంకరరావు, సర్పంచ్ చంఇపెల్లి సుజాత, సర్పంచ్ శీరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పారిశుద్ధ్య స్పెషల్‌డ్రైవ్ : ఎంపిడిఓ ఫణీంద్ర




**సాలూరు, జూలై 16 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం సాలూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రత్యేక పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్‌ను ఎంపిడిఓ ఫణీంద్ర కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లా ప్రత్యేక అధికారి ఈఈ జి.శాంతిశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షకాలంలో సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు విజృంభిస్తున్న కారణంగా గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఎంపిడిఓ ఫణీంద్ర మాట్లాడుతూ దోమలు, ఈగలు వల్ల మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వస్తాయని అందువల్ల యాంటీ లార్వా ఆపరేషన్ చేపట్టడం, గ్రామ పంచాయతీలలో ఫాగింగ్ పిచికారి చేయడం ద్వారా వ్యాధులు నియంత్రణ అలాగే అనేక విషయాలపై అవగాహన కల్పించారు. ఏఓ గొల్లపల్లి పార్వతి, సిబ్బంది పాల్గొన్నారు.

## జయతి కొండ నుంచి యథేచ్ఛగా అక్రమ గ్రావెల్ తవ్వకాలు

**మెంటాడ, జూలై 16 ప్రభాతవార్త :** మండలంలోని జయతి కొండ నుంచి అక్రమ రవాణా లారీలతో రాత్రి పగలు అనే తేడా లేకుండా యథేచ్ఛగా రవాణా చేస్తు న్నారు.



జయతి రెవెన్యూలో సర్వే నెంబర్ 322 కొండను గ్రావెల్ తవ్వకాలు ముమ్మరంగ జరుగుతుంది. పాడి రైతులకు బురదగా ఉన్న తన కళ్లంలో కాస్త గ్రావెల్ వేస్తే అనేక రకాలుగా రెవెన్యూ శాఖ అరాలు తీస్తాయి. ఇల్లు కట్టుకనే వ్యక్తు పునాదులలో ట్రాక్టర్లతో మట్టిని తీసుకెళితే రెవెన్యూ అధికారులు నానా హైరానా చేస్తూ ఉంటారు. మెంటాడ నుంచి యథేచ్ఛగా లారీలో గ్రావెల్ రవాణా చేస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులు అటువైపు చూడకపోవడం కొంత అనుమానం కనిపిస్తోందని అక్కడ ప్రజలు అంటున్నారు. గ్రావెల్ త్వకానికి సంబందించిన సంబందిత అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాల్సిఉన్నప్పటికీ ఎందుకో అనుమతులు తీసుకోవటం లేదు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేదింపులలో కొత్త చట్టాలు



**గుర్ల, జూలై 16 ప్రభాతవార్త :** పనిప్రదేశాలలో మహిళలపై లైంగిక వేదింపుల పై కొత్తచట్టాలపై మండల ప్రజలకు అవగాహన కల్పించాలని మండలాభవృద్ధి అధికారి మండల ప్రజలకు అవగాహన కల్పించాలని మండల అభి వృద్ధి అదికారి బి.వెంకటరమణ తెలిపారు. ఈ మేరకు ఎంపిడివో కార్యాలయం సమావేశ మందిరంలో మంగళవారం మండల స్థాయి అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల రక్షణ కోసం కొత్తగా మూడు చట్టాలను భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు .వాటిలో భారతీయ న్యాయ సహిత చట్టం, భారతీయ నాగరిక సురక్ష, సంహిత చట్టం, భారతీయ సాక్ష్య సింహిత చట్టం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంల నోడల్ అధకిఆరి తహశీల్దార్ రమాదేవి, సిడిపిఓ ఆరుద్ర, ఇఓపిఆర్‌డి గాయంత్రి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ అంబేద్కర్‌ను కలిసిన ఎమ్మెల్యే నాగ మాధవి

**నెల్లిమర్ల, జూలై 16 ప్రభాతవార్త :** నెల్లిమర్ల శాసన సభ్యురాలు లోకం నాగమాధవి మంగళవారం జిల్లా కలెక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.పుష్పగుచ్చం అంద జేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నియోజక వర్గంలోని పలు సమస్యలపై కలెక్టర్‌తో చర్చించారు.



శ్రీకాకుళం వార్త



### అక్రమంగా ఇసుక తరలిస్తున్న

# రెండు ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు



**ఆముదాలవలస, జూలై 16 ప్రభాతవార్త :** మండలంలోని కొత్తవలస గ్రామం నుంచి అక్రమంగా సోమవారం రాత్రి ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను కృష్ణాపురం జంక్షన్ వద్ద పోలీసులు పట్టుకున్నట్లు ఎస్సై కె.వెంకటేష్ తెలిపారు. గత వారం రోజుల నుంచి రాత్రులు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. కొత్తవలస గ్రామానికి చెందిన ఇరువురు పార్టీ నాయకులు కలిసిపోయి రాత్రి సమయంలో అక్రమంగా లారీల్లో, ట్రాక్టర్లతో కొత్తవలస ఇసుక ర్యాంపు వద్ద ఇసుక తరలిస్తున్నారు. ఈ విషయంపై తహశీల్దార్‌కు ఫిర్యాదులు అందడంతో సోమవారం ఉదయం ఎటువంటి వాహనాలు వెళ్లకుండా పెద్ద పెద్ద గోయ్యిలు రెవెన్యూ సిబ్బంది తీశారు. కానీ ఇసుక అక్రమదారులు మరల రాత్రి సమయంలో గొయ్యిలను కప్పి వేసి మరల ఇసుకను తరలించడంతో రాత్రి సమయంలో తహశీల్దార్‌కు ఫిర్యాదులు అందడంతో వెంటనే తహశీల్దార్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కొత్తవలసలో ఇసుక ట్రాక్టర్లు బయలు దేరడంతో కృష్ణాపురం జంక్షన్ వద్ద అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు.

### ఒంద్రుజోల సర్పంచ్ ప్రతినిధి ఆధ్వర్యంలో

# బోరుబావుల మరమ్మతు పనులు



**కొత్తూరు, జూలై 16 ప్రభాతవార్త :** కొత్తూరు మండలం ఒంద్రుజోల పంచాయతీ పరిధిలో ఉన్న రెండు త్రాగునీరు బోరుబావులు పాడై మరమ్మతుకు నోచుకున్న విషయం గ్రామస్తులకు తెలిసిన విషయమే. ఈ నేపథ్యంలో గ్రామస్తులు బోరుబావుల మరమ్మత్తు విషయమై గురించి తెలుసుకున్న ఒంద్రుజోల సర్పంచ్ కాలనీ వాసుల నీటికష్టాల విషయమై తక్షణమే స్పందించి సోమవారం ఒంద్రుజోల బీసీ కాలనీలో పాడైపోయిన త్రాగునీటి బోరుబావి మరమ్మత్తు పనులు చేపట్టారు. దీంతో పాటు గ్రామంలోని ఎస్‌టి కాలనీలోని ప్రాథమిక పాఠశాల దరిలో గల త్రాగునీటి బోర్‌వెల్ మరమ్మతు పనులను కూడా సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర చేపట్టారు. సమస్యల పట్ల స్పందించి చర్యలు చేపట్టిన సర్పంచ్ ప్రతినిధులకు కాలనీ వాసులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర,పంచాయతీ సెక్రటరీ జి.ఢిల్లేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రసాద్‌బాబు, ఎస్.వరహ లింగం, అవిలింగి తాతయ్య, జి.తవిటయ్య, పాపారావు, దాలయ్య, జగదీష్, నరసింహరావు, వాసులతో సహా బోర్ మెకానిక్‌లు సింహాచలం, స్యం, పాపారావు, దాలయ్య, జగదీష్, నరసింహ రావు, వాసు, తవిటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో మిషన్ శక్తి కార్యక్రమం



**శ్రీకాకుళం, జూలై 16 ప్రభాతవార్త :** శ్రీకాకుళంలోని 29వ వార్డు దమ్ముల రెల్లివీధి అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం జరిగిన మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఉన్న ఐసీడీఎస్ లబ్ధిదారులు అందరితో 100 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా గూనపాలెం సెక్టార్ సూపర్‌వైజర్ బి.యోగేశ్వరమ్మ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వారు శిక్షార్హులని, అలాగే తల్లి, బిడ్డలకు ఆధార్‌కార్డు తప్పనిసరిగా చేయించుకుని ఆ నంబర్స్ అంగన్వాడీ టీచర్ ద్వారా ఆన్ లైన్ చేయించుకోవాలని, జాయింట్ అకౌంట్స్ బ్యాంక్‌కు వెళ్లి చేయించుకోవాలని చెప్పడం జరిగింది. గృహహింస, వరకట్న వేధింపులు, అక్రమ రవాణా, ఏరియాలో ఎక్కడా ఉన్నా వెంటనే సంబంధిత టోల్ ఫ్రీ నంబర్స్‌కి కాల్ చేసి తెలియజేయాలని చెప్పారు. అలాగే గృహసందర్శన చేశారు. ఈ కార్యక్రమం ఆ కేంద్రానికి సంబంధించిన టీచర్లు ఎల్.జ్యోతి, కె.పార్వతి, ఆయాలు పి.శారద, ఎం.శశికళ పాల్గొన్నారు.

# అమేజాన్ ఇండియా ప్రైమ్‌డేలో ప్రైమ్ సభ్యులకు రాయితీలు

**టెక్కలి, జూలై 16 ప్రభాతవార్త :** అమెజాన్ ఇండియా జూలై 20 మరియు 21 తేదీల్లో జరిగే ఈ ప్రైమ్ డేకోసం గొప్ప డీల్స్, కొత్త విడుదలలు మరియు బ్లాక్ బస్టర్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రేణిని ఈ రోజు ప్రకటిం చింది. ఈ కార్యక్రమంలో అమెజాన్ ప్రైమ్, డెలివరీ అండ్ రిటర్న్స్ ఎక్స్ పీరియెన్సెస్, ఇండియా మరియు ఎమర్జింగ్ మార్కెట్స్ ప్రధాన అధికారి అక్షయ్ సాహి అభినవ్ అగర్వాల్, డైరెక్టర్ మరియు ప్రైమ్ ప్రధాన అధికారి, అమెజాన్ ఇండియా మనీష్ మెంఘవి, తదితరులు పాల్గొని మాట్లాడారు. సంవత్సరంలో ఎంతగానో ఎదురుచూసిన 2 రోజుల సంబరం నిర్వహించడానికి అమెజాన్ ఇండియా సిద్ధంగా ఉంది. ప్రైమ్‌డే 2024 సమయంలో డిస్కవర్ జాయ్ కి ప్రైమ్ సభ్యులను ఆహ్వానిస్తోందన్నారు. ఈ ఉత్తేజభరితమైన షాపింగ్ కార్యక్రమం జూలై 21 రాత్రి 11.59కి ముగుస్తుందన్నారు. విశ్రాంతి తీసుకోవడానికి బ్లాక్ బస్టర్ వినోదాన్ని ఆనందించడానికి మరియు వివిధ వర్గాల్లో అద్భుతమైన డీల్స్ మరియు ఆదాలను ఆనందించడానికి ఇది సరైన సమయం. ప్రైమ్ సభ్యులు స్మార్ట్ ఫోన్‌లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, టీవీలు, ఉపకరణాలు, అమెజాన్ పరికరాలు, ఫ్యాషన్ అండ్ బ్యూటీ, హోమ్ అండ్ కిచెన్, ఫర్నీచర్, రోజువారీ అవసరాలు మరియు మరిన్నింటిపై డిస్కౌంట్‌లను ఆనందించవచ్చునని చెప్పారు.

# మెట్టూరు బిట్-1లో అంగరంగ వైభవంగా ఆవేటి వారాలు



**కొత్తూరు, జూలై 16 ప్రభాతవార్త :** కొత్తూరు మండలం వంశధార నిర్వాసిత పంచాయతీ మెట్టూరు బిట్ వన్ కృష్ణాపురంలో మంగళవారం అంగరంగ వైభవంగా మంగళవాయిద్యాల నడుమ గ్రామదేవత ఆవేటి వారాలు జరిగాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు భక్తులు యావన్మందీ ముగ్రాటాలో గ్రామ దేవతకు చల్లదనం చేసి గ్రామదేవత చల్లని చూపు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పూజలు జరిపారు. ఈ ఏడాది పంటలు బాగా పండి రైతులంతా తమ కుటుంబాలతో ఆనందంగా ఉండాలని గ్రామ దేవతను వేడుకున్నట్లు పలువురు గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువత రైతులతో పాటు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు

### - ఎంపీడీఓ వాసుదేవరావు



**ఆముదాలవలస, జూలై 16 ప్రభాతవార్త :** మండలంలోని పంచాయతీల్లో పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు అన్నారు. మంగళవారం మండల పరిషత్ ఆవరణలో ఎప్పటి నుంచో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా వాసుదవరావు మాట్లాడుతూ మండలంలో పారిశుధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. పంచాయతీల అభివృద్ధికి సచివాలయం సిబ్బంది సహకరించాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసే బాధ్యత సచివాలయం సిబ్బందేనని అన్నారు. గ్రామాల్లో ఎటువంటి సమస్య ఉన్నా వెంటనే పరిష్కరించాలని కోరారు. ఇటీవల తోటాడ పంచాయతీలో పారిశుధ్యం పరమ అధ్వాన్నంగా ఉందని ప్రభాతవార్తలో ప్రచురించిన వార్తకు స్పందించి ఈఓపిఆర్‌డి గోవిందరావు గ్రామాన్ని సందర్శించి పారిశుధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామాల్లో రోడ్లపై నీరు రాకుండా కట్టడి చేశారు. రోడ్లు కిందకు ఉండటం వల్ల గృహాల మురుగునీరు రోడ్లుపైకి వస్తుందని వాటి నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిఎన్‌డిఎస్ పద్ధతిలో పుడమి తల్లికి పచ్చని నైవేద్యం



**పాతపట్నం, జూలై 16 ప్రభాతవార్త :** ప్రకృతి వ్యవసాయ విధానంలో పీఎండి ఎస్ పద్ధతి పుడమి తల్లికి ఓ పచ్చని నైవేద్యం వంటిదని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రేవతి అభిప్రాయపడ్డారు. మండలం గంగువాడ పంచాయతీ గోపాలపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ దుర్గాప్రసాద్‌తో కలిసి పొలాల్లో పిఎండిఎస్ సాగు చేసే పద్ధతిని పంట కొత్త ప్రయోగాన్ని నిర్వహించారు. ఈ విధానం ద్వారా భూమి గుల్లబారి సారవంతమైన అత్యంత బలాన్ని చేకూరుస్తుందని తద్వారా సీజన్‌లో వేసే పంటలు ద్వారా రైతు ప్రయోజనం పొందవచ్చునని రైతులకు వివరించారు. 85 కేజీల పచ్చిరొట్టని గుర్తించిన పొలాల్లో 30జాతుల మొక్కలను గుర్తించి ఆ మొక్కలు యొక్క వేర్ల వ్యవస్థను ఎదుగుదల విధానాన్ని పలు రైతులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి తెలియజేయడం జరిగింది. ఈ 30 జాతుల మొక్కలు పొలాల్లో వేయడం ద్వారా భూమి స్పాంజ్‌గా తయారవుతుందని అదే విధంగా ఆ పొలాల్లో ఎటువంటి కలుపు లేకుండా మనం వేసినటువంటి ఈ 30 జాతుల మొక్కలు మాత్రమే ఉండడం జరుగుతుందని వివరించారు. ఈ విధంగా గోపాలపురం గ్రామంలో 80 మంది రైతులు 120 ఎకరాల్లో నవధాన్యాలు సాగు చేయడం ఎంతో అద్భుతమని రేవతి తెలియజేశారు. ఈ గ్రామాన్ని జిల్లాలో గల రైతులందరూ సందర్శనశాలగా తీర్చిదిద్దాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లాలో ఉండే అన్ని మండలాల కంటే ప్రకృతి వ్యవసాయం ఆదర్శవంతంగా నిర్వహిస్తున్న మండలం పాతపట్నం మండలం కాబట్టి ఈ మండలాన్ని మోడల్ మండలంగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ మండలంలో అన్ని గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ విధానం విస్తృతంగా జరుగుతుందని తెలియజేశారు. రాబోయే కాలంలో ప్రతి ఒక రైతు సోదరులు తన పొలాల్లో రుతు పవనాలకు ముందు నవధాన్యాలు వేసుకుని పంటలు వేయడం ద్వారా భూమికి ఎటువంటి రసాయన ఎరువులు వాడవల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డిపిఎం ధనుంజయ, ఎన్‌ఎఫ్‌ఏ గోవిందరెడ్డి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు మౌలిక వసతుల కల్పనకు కృషి : ఎమ్మెల్యే కూన



**ఆముదాలవలస, జూలై 16 ప్రభాతవార్త :** నిర్వాసితులకు మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మంగళవారం ఆర్‌ఆర్ కాలనీలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా గత టీడీపీ హయాంలో ఏ విధంగా ఆర్‌ఆర్ కాలనీకి వసతులు కల్పించాము అదే వసతులు ఎప్పటికీ అలాగే ఉన్నాయని గత ప్రభుత్వం నిర్వాసితులకు పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. అప్పట్లో నిర్వాసితుల యాక్ట్ ప్రకారం కాలనీవాసులకు పూర్తిగా మౌళిక వసతులు కల్పించలేదని, వాటిని వెంటనే వసతులు కల్పించాలని కాలనీ వాసులు ఎమ్మెల్యేను కోరారు. గత వైకాపా ప్రభుత్వంలో నిర్వాసితులకు కేటాయించిన కొన్ని ఇళ్లను అక్రమంగా వైకాపా నేతలు ఆక్రమించుకున్నారని వీటిపై చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే నిర్వాసితులకు కల్పించాల్సిన దేవాలయాలతో పాటు ఒక వీఆర్‌ఏ, ఆశ, అనేక మౌళిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే రవికుమార్‌కు నిర్వాసితులు కోరారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టిలో ఉంచి నిర్వాసితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే నిర్వాసితులకు ఇచ్చే కాలనీలో ఆక్రమణలు జరిగాయని న్యాయం చేయాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, నూకరాజు, సనపల ఢిల్లేశ్వరరావు, గొండు రమణమూరి, సర్వేయర్ బి.గోవిందరావు, సచివాలయ సిబ్బంది, ఆర్‌ఆర్ కాలనీలో ఉన్న నిర్వాసితులు పాల్గొన్నారు.

# వీరఘట్టంలో ఘనంగా పారిశుధ్య వారోత్సవాలు



**వీరఘట్టం, జూలై 16 ప్రభాతవార్త :** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో మంగళవారం ఘనంగా పారిశుధ్య వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఎంవిబి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వీరఘట్టం మేజర్ పంచాయతీ కార్యాలయం నుంచి ప్రధాన రహదారి మీదుగా ప్లెకార్డులతో ర్యాలీ నిర్వహించారు. వర్షాకాలం దృష్ట్యా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరు పారిశుధ్యంపై అవగాహన కలిగి ఉండాలని తదితర నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పిహెచ్‌సి సూపర్‌వైజర్లు జనార్ధనరావు, ఓ.శాంత కుమారి, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# డీజీపురం రైతు సేవా కేంద్రంలో ఎరువులు పంపిణీ



**సంతబొమ్మాళి, జూలై 16 ప్రభాతవార్త :** సంతబొమ్మాళి మండలం దండుగోపాల పురం రైతు సేవా కేంద్రంలో మంగళవారం సబ్సిడీపై ఎరువులను రైతులకు అందజేశారు. పంచాయతీ మాజీ సర్పంచ్ ఆరంగి వసంత రావు, సంతబొమ్మాళి మండలం ఐటీడీపి అధ్యక్షులు బెండి అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో రైతులకు ఎరువులు అందించారు. రైతులకు కావల్సిన ఎరువులు సకాలంలో అందించినందుకు కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడులకు రైతులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలక కృష్ణారావునాయుడు, వ్యవసాయ సహాయకులు ఆనంద్, పంచాయతీ సెక్రటరీ ఆరంగి మధు తదితరులు పాల్గొన్నారు.

### రవీంద్రభారతి పాఠశాలలో

# ఘనంగా ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ వేడుక




**ఆముదాలవలస, జూలై 16 ప్రభాతవార్త :** స్థానిక ఆముదాలవలస రవీంద్రభారతి పాఠశాలలో ఘనంగా ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ వేడుక జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం.సత్యనారాయణ విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలను అందించారు. నాయకత్వ ప్రాము ఖ్యతను, నాయకత్వ లక్షణాలను మరియు విశిష్టతను ముఖ్యఅతిథి విద్యార్థులకు తెలియ జేశారు. రవీంద్రభారతి విద్యాసంస్థల చైర్మన్ ఎంఎస్ మణి విద్యార్థి నాయకులకు చిత్తశుద్ధి, అంకిత భావం మరియు శ్రేష్ఠత, నిబద్ధత వంటి ఉత్తమ లక్షణాలుకలిగి ఉండాలని తెలియజేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. నార్త్ ఆంధ్ర జోనల్ ఇన్‌చార్జ్ ఎన్.వెంకటేష్ కార్యక్రమంలో పాల్గొని నూనంగా నాయకులుగా ఎన్నికైన విద్యార్థులు ప్రతిభావంతమైన నిర్ణయాలతో తోటి విద్యార్థులలో క్రమశిక్షణను నైతిక విలువలను, బాధ్యతను పెంపొందింపజేయాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.టినేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మంత్రి నాదెండ్లను కలిసిన జనసేన నాయకులు



**వీరఘట్టం, జూలై 16 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను మంగళవారం మంగళగిరి లోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు, పాలూరు, గణపతినగరం ఇన్‌చార్జ్ మర్రాపు సురేష్, సీనియర్ నాయకులు మిడతాన రవికుమార్‌లు కలిసి వరి రైతుల బకాయిలు మరియు మన ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మంత్రికి వివరించడం జరిగిందన్నారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు వివరించారు.

# గ్రామాభివృద్ధిపై మంత్రికి వినతి



**సంతబొమ్మాళి, జూలై 16 ప్రభాతవార్త :** సంతబొమ్మాళి పంచాయతీ, వెంకటాపురం గ్రామంలో గల పలు సమస్యలను గుర్తించాలని, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరుతూ గ్రామస్తులు రాష్ట్ర వ్యవసాయం, పాడిపరిశ్రమ పశుసంవర్ధక మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు వినతిపత్రం అందించారు. గ్రామానికి చెందిన జన సైనికుడు గున్న మహేష్‌తో పాటు పలువురు టీడీపీ నాయకులు మంత్రిని కలిసి గ్రామ సమస్యలు ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. గ్రామంలో సీసీరోడ్లు నిర్మాణం, మురికి కాలువలు, తాగునీటి సౌకర్యం, అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు, విద్యుత్ లో ఓల్టేజ్ సమస్య పరిష్కారం, చెరువుకు మెట్లు ఏర్పాటు తదితర అంశాలు మంత్రికి వివరించారు. దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కర్రి దుర్యోధనరావు, బొడ్డ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### సాగునీటి కాలువల్లో పూడికతీత ప్రారంభం



**బూర్జ, జూలై 16 ప్రభాతవార్త :** రైతులు ప్రగతి పథంలో ముందుకు సాగాలనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని సర్పంచ్ ప్రతినిధి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు హనుమంతు గోపి అన్నారు. మంగళ వారం నారాయణపురం ఎడమ కాలువలో పూడికతీత పనులను ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాలుగా నారాయణపురం ఎడమ కాలువ ఎటువంటి అభి వృద్ధికి నోచుకోలేదు సరి కదా కనీసం పిచ్చి మొక్కలను పూడికలను కూడా తొలగించకపోవడం దురదృష్టకరమన్నారు. దీంఠ రైతులు పంట పొలాలకు సక్రమంగా నీరు అందక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఆముదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే కూన రవికుమార్ వద్ద ప్రస్తావించగా వెంటనే ఎమ్మెల్యే స్పందించారన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధులను కేటాయించి ఈ ఖరీఫ్ సీజన్‌లో పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారన్నారు. తక్షణమే నారాయణపురం ఎడమ కాలువ పూడికతీత పనులు చురుగ్గా నిర్వహించి ఈ ఖరీఫ్ సీజన్‌లో శివారు భూములకు కూడా సాగునీరు అందిస్తామన్నారు. ఈ పనులు చేపట్టడంతో ఈ ప్రాంత రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఆయనతో పాటు టీడీపీ కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వం చర్చల ఒప్పంద జీఓ

# సర్క్యులర్‌లు వెంటనే ఇవ్వాలి




**కొత్తూరు, జూలై 16 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 9న ఆశా వర్కర్లతో జరిపిన చర్చల ఒప్పంద జీఓలు, సర్క్యులర్లు వెంటనే ఇవ్వాలని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావును కోరారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రం కార్యాలయంలో ఆయన్ని కలిసి మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశావర్కర్లుగా మార్పు చేయాలని, వారి వేతనాలను డైరెక్టరేట్ నుండే చెల్లించేలా తమ తరపున ప్రభుత్వంతో చర్చలు జరపాలని సిఐటియు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ నాయకులు పి.జయలక్ష్మి, ఎస్.గౌరమ్మ, కె.జ్యోత్స్న, ఎస్.పావని, లక్ష్మిలు ఎమ్మెల్యే ఎంజీఆర్‌ను కోరారు. అనంతరం పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సిర్ల ప్రసాద్, యూనియన్ నాయకులు పూర్ణ, జగదాంబ, అని, రోజా, పద్మ, శ్రీలత, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాలంతా ఓకే : ఏడీ రత్నకుమారి



**వీరఘట్టం, జూలై 16 ప్రభాతవార్త :** హిందూస్ కంపెనీకి చెందిన స్వీట్ గ్లోరీ స్వీట్ కార్న్‌లో నకిలీ విత్తనాల వలన కొంత మంది రైతులు విత్తనాలు మొలకెత్తకపోవడంతో నష్టపోయామని వచ్చిన ఫిర్యాదులపై స్వయంగా ఫీల్డ్ విజిట్ చేశామని ఎక్కడ అటువంటి దాఖలాలు కనిపించలేదని పాలకొండ వ్యవసాయశాఖ ఏడీ ఎ.కె.రత్నకుమారి మంగళవారం విలేకర్లుకు తెలిపారు. తాను వీరఘట్టం ఏఓ జక్కు సౌజన్య, విజయనగరం జిల్లా జయమ్మవలస మండలం ఏఓలతో కలిసి పెద్దబుడ్డిడి గ్రామంలోని గురాన శ్రీరామమూర్తికి చెందిన జొన్న పంటను పరిశీలించామని, అక్కడ పంట అంతా బాగుందని ఆమె తెలిపారు. అక్కడక్కడ ఒక్కొక్క మొక్క లేకపోవడంతో అది రైతు తప్పుగానే కనిపిస్తుందని, ఇదే విషయాన్ని తాము గుర్తించామని ఆమె తెలిపారు. వీరఘట్టం జనతా రైతు డిపోలో కొన్న జొన్న విత్తనాలు నకిలివి కాదని వారు తేల్చి చెప్పారు.

# నేటి నుంచి ఆగస్టు 2 వరకు పారిశుద్ధ్య వారోత్సవాలు



**గరుగుబిల్లి, జూలై 16 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మంగళవారం పారిశుద్ధ్య వారోత్సవాల ర్యాలీ కార్యక్రమాన్ని గ్రామీణ నీటిపారుదల శాఖ ఏఈ జి.గౌరీశంకరావు ఆద్వ ర్యంలో నిర్వహించారు. ఏఈ గౌరీ శంకరరావు మాట్లాడుతూ వర్షకాలం సీజన్లో వ్యాధులు ప్రబలకుండా ఉండేం దుకు గ్రామ పంచాయతీలలో ముమ్మ రంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ఇంటి పరిసరాల్లో పరి శుభ్రత పాటించడం వల్ల మలేరియా డెంగ్యూ వంటి జ్వరాల బారి నుంచి పడకుండా అరికట్ట వచ్చనన్నారు. దీంతో పాటు దోమల నివారణ ఆయా గ్రామ పంచాయతీలలో ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించడం జరుగుతుందన్నారు. అలాగే మంచినీటి బావులు సురక్షిత మంచినీటి పథకాలలో ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో పైలా సూర్యనారాయణ, తహశీల్దార్ కొర్ర జయ, ఈవోపిఆర్‌డి లెంక గోపాలరావు, ఏపీఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, ఏపీవో ఎం.గౌరీనాద్, ఐసిడిఎస్, వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

17-5pg10.qxd:17-5pg10.qxd 1/1/02 5:58 AM Page 1



# ఢిల్లీ క్యాపిటల్స్‌లో పడుతున్న వికెట్లు

## ఇప్పటికే కోచ్ రికీ పాంటింగ్ ఔట్
## తాజాగా కెప్టెన్ రిషబ్ పంత్ వంతు
## చెన్నై సూపర్ కింగ్స్‌లోకి వచ్చే అవకాశం



**న్యూఢిల్లీ:** ఐసిసి టి 20 ప్రపంచ కప్ ముగిసి ఇండియా ఛాంపియన్‌గా నిలిచింది. దాదాపు ఒకటిన్నర నెలల పాటు ఈ వరల్డ్ కప్ టోర్నీ గురించి నిరంతర చర్చ తర్వాత ఇప్పుడు దృష్టి మళ్లీ రాబోయే సిరీస్‌లు, టోర్నమెంట్ల వైపు మళ్లింది. ద్వైపాక్షిక సిరీస్‌లే కాకుండా, ఇండియన్ ప్రీమియరల్ లీగ్ రాబోయే సీజను గురించి అకస్మాత్తుగా ఉత్కంఠ పెరగడం ప్రారంభమైంది. రానున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025 సీజనుకు ముందు ఆటగాళ్ల మెగా వేలం నిర్వహించాల్సి ఉంది. దీనికి గాను ప్రతీ ఫ్రాంచైజీ జట్టులో భారీ మార్పులు జరగడం సర్వసాధారణం. ఈ సమయంలో కొన్ని జట్లలో కెప్టెన్సీలో మార్పులు కూడా ఉండే అవకాశం ఉంటుంది. గత ఐపిఎల్ సీజనులో ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మపై చర్చ నడవగా, ఇప్పుడు ఒక్కసారిగా దిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషబ్ పంత్ వ్యవహారం ముందుకొచ్చింది. మరోసారి టైటిల్‌ను కోల్పోయిన దిల్లీ క్యాపిటల్ జట్టులో ప్రక్షాళన మొదలు పెట్టింది. దీంతో గత 7 సీజన్లలో దిల్లీకి కోచ్‌గా ఉన్న రికీ పాంటింగ్‌ను తొలగిస్తున్నట్లు ఫ్రాంచైజీ ప్రకటించి షాక్ ఇచ్చింది. ఇప్పుడు జట్టు కెప్టెన్ రిషబ్ పంత్ కూడా ఫ్రాంచైజీని విడిచి పెడుతున్నట్లు చర్చ జరుగుతోంది. ం ోడ్డు ప్రమాదం కారణంగా ఏడాది పాటు క్రికెట్‌కు దూరంగా ఉన్న రిషబ్ పంత్ ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 నుంచే తిరిగి మైదానంలోకి వచ్చాడు. వచ్చిన వెంటనే దిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టి శుభారంభం అందించాడు. అయితే దిల్లీ మరోసారి ప్లే ఆఫ్‌కు అర్హత సాధించడంలో విఫలమైంది. ఈ క్రమంలో పాంటింగ్ మొదటి బాధితుడిగా మారాడు. అతను జట్టుకు రాజీనామా చేయాల్సి వచ్చింది. పాంటింగ్ నిష్క్రమణను దిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ ప్రకటించిన తదుపరి, తాజాగా రిషబ్ పంత్ వ్యవహారంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. తదుపరి మెగా వేలానికి ముందు పంత్ దిల్లీ క్యాపిటల్స్‌ను విడిచి పెడతారని, ఇటువంటి పరిస్థితుల్లో ఆ జట్టుకు కొత్త కెప్టెన్ అవసరమవుతారనే ప్రచారం నడుస్తోంది. ఇది మాత్రమే కాకుండా ఎమ్ఎస్ ధోని స్థానంలో రిషబ్ చెన్నై సూపర్ కింగ్స్‌లోకి వస్తాడని చెబుతున్నారు.

మరోపక్క దిల్లీ క్యాపిటల్స్ చాలా మంది మంచి ఆటగాళ్లకు అవకాశం ఇచ్చి, ఆపై వారిని విడుదల చేసిన సుదీర్ఘ చరిత్రను కలిగి ఉంది. ఆండ్రీ రస్సెల్, ఏబీ డివిలియర్స్, డేవిడ్ వార్నర్, సంజూ శాంసన్ వంటి పేర్లు చాలా ఏళ్లుగా చర్చనీయాంశమైతే, పంత్ కంటే ముందు కెప్టెన్‌గా ఉన్న శ్రేయస్ అయ్యర్ కూడా ఇందులో ఒక పావుగానే ఉన్నాడు. ఇక దిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ రిషబ్‌పై పెద్ద పందెం వేసి అతనికి కెప్టెన్సీ అప్పగించి విశ్వాసం వ్యక్తం చేసింది. ఇటువంటి పరిస్థితుల్లో ఫ్రాంచైజీ అతనికి మరో అవకాశం ఇస్తుందా లేదా అనేది ప్రశ్నార్థకమవుతోంది.

## దులీప్ ట్రోఫీ ఆడండి

### టెస్ట్ స్పెషలిస్ట్‌లకు బిసిసిఐ ఆదేశం

**న్యూఢిల్లీ:** స్వదేశంలో సెప్టెంబరు నెలలో ప్రారంభ మయ్యే టెస్ట్ సీజన్‌కు ముందు భారత్ టెస్ట్ స్పెషలిస్ట్‌లకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కీలక ఆదేశాలు జారీ చేసింది. టెస్ట్ జట్టు రెగ్యులర్ సభ్యులందరూ ఆగస్ట్ నెలలో జరిగే దులీప్ ట్రోఫీలో పాల్గొనాలని మంగళవారం స్పష్టం చేసింది. ప్రతీ ఆటగాడు కనీసం ఒకటి లేదా రెండు మ్యాచ్‌లు ఆడేలా ప్లాన్ చేసుకోవాలని ఆదేశించింది. ఈ విషయంలో సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, బుమ్రాలకు మినహాయింపు ఉన్నట్లు తెలుస్తోంది. కీలక ఆటగాళ్లయిన ఈ ముగ్గురు గాయాల బారిన పడకుండా ఉండేందుకే మినహాయింపు ఇస్తున్నట్లు తెలిసింది. కాగా భారత్ టెస్ట్ సీజన్ సెప్టెంబరులో స్వదేశంలో బంగ్లాదేశ్‌తో జరిగే రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌తో మొదల వుతుంది. అనంతరం భారత్ స్వదేశంలోనే న్యూజిలాండ్‌తో మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడుతుంది. నవంబరు 22 తేదీ నుండి వచ్చే ఏడాది జనవరి 7వ తేదీ మధ్యలో భారత్ జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వెళుతుంది.

## వార్నర్‌కు ఆస్ట్రేలియా షాక్

### పాక్ ఛాంపియన్ ట్రోఫీకి నో



**న్యూఢిల్లీ:** తన రిటైర్మెంట్‌పై యూటర్న్ తీసుకున్న ఆస్ట్రేలియా డాషింగ్ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌కు ఆ దేశ క్రికెట్ బోర్డు షాక్ ఇచ్చింది. అతడిని పాకిస్థాన్ వేదికగా జరిగిప ఛాంపియన్ ట్రోఫీలో ఆస్ట్రేలియా తరపున ఆడే జట్టులోకి తీసుకులేమని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా సెలక్టర్ జార్జ్ బెయిలీ తేల్చేశారు. వన్డే ప్రపంచ కప్-2023 విజయంతో 50 ఓవర్ల ఫార్మాట్‌కు టి20 ప్రపంచ కప్-2024తో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన వార్నర్, ఈ ఏడాది ఆరంభంలో పాకిస్థాన్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌తో సుదీర్ఘ ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పాడు. మూడు ఫార్మాట్ల నుండి తప్పుకున్న అతను ప్రపంచ వ్యాప్తంగా జరిగే టి 20 లీగ్స్ మాత్రమే ఆడతానని తెలిపాడు అయితే ఇటీవల తన రిటైర్మెంట్‌పై వార్నర్ మనసు మార్చుకున్నాడు. ఆస్ట్రేలియా తరపున మరోసారి బరిలోకి దిగాలని ఉందని ప్రకటించాడు. సెలక్టర్లు అవకాశం కల్పిస్తే పాకిస్థాన్ వేదికగా జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ఆడుతానని తన మనసులోని కోరికను బయట పెట్టాడు. అయితే దానిపై స్పందిస్తూ డేవిడ్ వార్నర్‌ను ఛాంపియన్స్ ట్రోఫీకి పరిగణలోకి తీసుకోబోమని క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. డేవిడ్ వార్నర్ అంతర్జాతీయ క్రికెట్ నుండి తప్పుకున్నాడని తెలిపింది. అతను ఆస్ట్రేలియా తరపున మూడు ఫార్మాట్లలో అద్భుతంగా ఆడాడని, అందుకు వార్నర్‌ను అభినందించాలి కానీ పాకిస్థాన్‌లో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీకి అతడిని తాము జట్టులోకి తీసుకోవట్లేదని పేర్కొంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా జట్టు వేర్వేరు ఆటగాళ్లలతో ముందుకెళ్తోందని వెల్లడించింది. కాగా 2000లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన 37 ఏళ్ల వార్నర్ సుమారు 15 ఏళ్ల పాటు ఆస్ట్రేలియాకు ప్రాతినిధ్యం వహించాడు. వార్నర్ 112 టెస్టులు, 161 వన్డేలు, 110 టీ 20లు ఆడాడు. టెస్టుల్లో 8,786 పరుగులు, వన్డేల్లో 6,932 పరుగులు, పొట్టి ఫార్మాట్‌లో 3,277 పరుగులు సాధించాడు.





## ఒలింపిక్స్ బ్యాడ్మింటన్‌లో..

# సాత్విక్-చిరాగ్ జోడీ, సింధు, ప్రణయ్‌కు ఈజీ డ్రా

### కోర్టు తీర్పుతో డబుల్స్ 17వ జంటగా కార్వీ-లబార్ జోడీ

**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024 మెడల్ ఫేవరేట్‌గా బరిలోకి దిగనున్న బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్‌శెట్టికి ఈజీ డ్రా లభించింది. గ్రూప్-సీలో మూడో సీడ్‌గా బరిలోకి దిగనున్న ఈ భారత్ జంటకు ప్రపంచ ఆరో ర్యాంకుజోడీ ఇండోనేషియాకు చెందిన ఫజార్- రియాన్ నుండి మాత్రమే గట్టి పోటీ ఎదురు కానుంది. ఇక ఫ్రాన్స్‌కు చెందిన ప్రపంచ 31వ ర్యాంక్ క్వారీ-లబార్, జర్మనీకి చెందిన 43వ ర్యాంకర్ లాంఫస్-సీడెల్ జోడీలు కూడా ఈ గ్రూప్‌లోనేఉన్నాయి. పారిస ఒలింపిక్స్‌లోని బ్యాడ్మింటన్ పురుషుల, మహిళల సింగిల్స్ డ్రాలను ఇప్పటికే ప్రకటించారు. కాగా డబుల్స్ జోడీల విషయంలో క్రీడల ఆర్బిట్రేషన్‌లో కేసు నడుస్తుండటంతో ఈ ఈవెంట్ డ్రా వాయిదా పడింది. ముందుగా డబుల్స్‌లో 16 జోడీలే ఒలింపిక్స్‌కు అర్హతసాధించగా, తాజా కోర్టు తీర్పుతో 17వ జంటగా కార్వీ-లబార్ జోడీని డ్రాలో చేర్చారు. దాంతో తాజాగా డబుల్స్ డ్రాలను ప్రకటించారు. ఇక బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో భారత్ షట్లర్లు పివి సింధు, హెచ్ఎస్ ప్రణయ్‌లకు కూడా సులువైన డ్రా లభించింది. గ్రూప్ దశను వీరిద్దరూ అధిగమించడం దాదాపు ఖాయమే. పారిస్ ఒలింపిక్స్‌లో పద సీడ్‌గా బరిలోకి దిగుతున్న సింధు గ్రూప్-ఎమ్‌లో రెండు మ్యాచ్‌లు ఆడ నుంది.

ప్రపంచ 75వ ర్యాంకర్, ఎస్తోనియాకు చెందిన క్రిస్టిన్ కుబాతో, ప్రపంచ 111వ ర్యాంకర్ మాల్దీవులకు చెందిన ఫాతిమాత్ సభాతో పివి సింధు తలపడనుంది. ఈ ప్రత్యర్థులు కంటే బల మైన సింధు గ్రూప్ దశను సునాయాసంగా దాటే అవకాశం ఉంది. అయితే ప్రీక్వార్టర్స్‌లో సింధు 9-11తో కాస్త వెనుకంజలో ఉన్నా గెలిచే అవకా శాలు ఉన్నాయి. ప్రీకార్టర్స్‌లో సింధు గెలిస్తే, క్వార్టర్స్‌లో ప్రపంచ 2వ ర్యాంకర్ చైనా క్రీడాకారిణి చెన్ యుఫైతో పోటీ పడాల్సి ఉంటుంది. ముఖాముఖీ రికార్డుల్లో ఇద్దరూ 6-6తో సమంగా ఉన్నారు. చక్కని ప్రదర్శన చేస్తే సింధు సెమీ ఫైనల్‌కు చేరుకోవడం ఖాయమవుతుంది. అయితే సెమీస్‌లో కఠిన ప్రత్యర్థి, స్పెయిన్‌కు చెందిన రియో ఒలింపిక్స్ విజేత కరోలినా మారిన్‌తో సింధు తలపడాల్సి ఉంటుంది.

## లంక పర్యటనకు స్టార్ ప్లేయర్ దూరం!

**న్యూఢిల్లీ:**శ్రీలంకపర్యటనకు ముందు టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. భారత్ స్టార్ ఆల్ రౌండర్ హార్థిక్ పాండ్య వ్యక్తిగత కారణాలతో లంక వన్డే సిరీస్‌కు దూరం కానున్నాడు. ఇప్పటికే ఈ విష యాన్ని భారత్ క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ)కి హార్థిక్ తెలియచేసినట్లు తెలియవచ్చింది. ఇందుకు భారత్ క్రికెట్ నియంత్రన మండలి కూడా అనుమతిని ఇచ్చినట్లు తెలుస్తోంది. వన్డే సిరీస్‌కు దూరమైన శ్రీలంకతో టి 20 సిరీస్‌కు హార్థిక్ పాండ్య అందుబాటులో ఉండే అవకాశాలూ ఉన్నట్లు బోర్డు వర్గాలు చెబుతు న్నాయి. మరోవైపు ఈ పర్యటనకు విరాట్ కోహ్లీతో పాటు, రోహిత్‌శర్మకూడా దూరంగా ఉండే అవకా శాలున్నాయి. దాంతో శ్రీలంకతో ఆడే టీమిండియా జట్టును కెఎల్ రాహుల్ నడిపించే ఛాన్స్ ఉంది. గౌతమ్ గంభీర్ ఈపర్యటనతోనే టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. అయితే రోహిత్‌తో పాటు,కోహ్లీ,బుమ్రా, హార్థిక్ పాండ్యలను శ్రీలంక పర్యటనకు ఎంపిక చేయాలని భారత్ క్రికెట్ బోర్డును గౌతమ్ కోరినట్లు తెలియవచ్చింది.

# వాణిజ్యం

## బడ్జెట్లో 'తుక్కు'కు మరింత ప్రాధాన్యం ఇవ్వాలి: సియామ్

**న్యూఢిల్లీ, జులై 16:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జులై 23న పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో వివిధ రంగాలు తమ విజ్ఞప్తుల చిట్టాను ప్రభుత్వం ముందు ఉంచుతున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం మరింతగా పెరిగేందుకు రాబోయే బడ్జెట్లో తగు చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆటోమొబైల్ పరిశ్రమ సమాఖ్య సియామ్ కోరింది. అలాగే వాహనాలను తుక్కు కింద మార్చే స్క్రాపింగ్ ప్రక్రియకు సంబంధించి అదనంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా సియామ్ ప్రెసిడెంట్ వినోద్ అగర్వాల్ మాట్లాడుతూ, 'ఎలక్ట్రిక్ వాహనాల కోసం కేంద్రం ఫేమ్ 3 వంటి పథకాన్ని ప్రకటించే అవకాశం ఉందని భావిస్తున్నాం. ఇప్పటికే అమలవుతున్న ఉత్పత్తి ఆధారిత ప్రోత్సా హక పథకం (పిఎల్ఐ) వంటి స్కీములు ఇకపైనా కొనసాగుతాయని ఆశిస్తు న్నాం. వాహనాల స్క్రాపేజీ పాలసీ అమల్లో ఉన్నప్పటికీ పెద్దగా ప్రభావం లేనందున, స్క్రాపింగ్ విషయంలో మరిన్ని ప్రోత్సా హకాలు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు ప్రకటించవచ్చని ఆశిస్తున్నాం. గ్రామీణ ఎకానమీకి ఊతమిచ్చేం దుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటే ఆటో మోటివ్, ఎఫ్ఎంసిజి వంటి రంగాలకు మేలు జరుగు తుంది' అని తెలిపారు. విద్యు త్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన ఫేమ్ 2 గడువు ముగిసినందుకు దాని స్థానంలో ఫేమ్ 3ని అమలు చేస్తే పరిశ్రమకు తోడ్పాటు లభిస్తుందనే ఆశలు నెలకొన్నాయి. ద్విచక్ర, త్రిచక్ర ఎలక్ట్రిక్ వాహనాల కోసం కేంద్రం రూ.10వేల కోట్లతో ఈ పథకాన్ని ప్రకటించవచ్చనే అంచనాలున్నాయి. వ్యక్తిగత ట్యాక్స్ ప్లేయర్లకు వాహనాల



తరుగుదలను క్లెయిమ్ చేసుకోవడానికి వెసులుబాటు కల్పించాలని ఆటోమొబైల్ డీలర్ల సమాఖ్య ఫాడా కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. పన్ను చెల్లింపుదార్ల సంఖ్య పెరగడంతో పాటు వాహనాలకు డిమాండ్ పెరిగేందుకు కూడా ఇది తోడ్పడుతుందని ఫాడా ప్రెసిడెంట్ మనీష్ రామ్ సింఘానియా తెలిపారు. మరోవైపు ఎల్ఎల్‌పి, ప్రొప్రైటరీ, భాగస్వామ్య సంస్థలకు కూడా కార్పొరేట్ ట్యాక్స్‌ను తగ్గించాలని కోరారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. గరిష్ట స్థాయిల వద్ద అమ్మకాల ఒత్తిడితో ఆఖర్లో స్వల్ప లాభాలతో జీవనకాల గరిష్టాల వద్ద సూచీలు ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 80,731.49 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,598.06- 80,898.30 పాయింట్ల వద్ద కదలాడింది. చివరికి సెన్సెక్స్ 51.69 పాయింట్లు పెరిగి 80,716.55 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 26.30 పాయింట్లు పెరిగి 24,613 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.58 రూపాయలుగా ఉంది. హిందుస్థాన్ యూనిలీవర్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, కోల్ ఇండియా, బిపిసిఎల్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్ షేర్లు ముఖ్యం గా లాభపడ్డాయి. కోటాక్ మహీంద్రా బ్యాంకు, రిల యన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి, అల్ట్రాటెక్‌సిమెంట్స్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 84.23 డాలర్లు, బంగారం 2446.70 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.





## బజాజ్ ఆటో లాభాల్లో 18% వృద్ధి

**న్యూఢిల్లీ, జులై 16:** ప్రముఖ ఆటోమొబైల్ తయారీ కంపెనీ బజాజ్ ఆటో మంగళవారం తన ఆర్థిక త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. కంపెనీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఏకీకృత నికర లాభం సంవత్సరానికి 18శాతం పెరిగి రూ.1,941.79 కోట్లకు చేరుకున్నట్లు నివేదించింది. దేశీయంగా స్థిరమైన డిమాండ్, బలమైన టూ వీలర్ అమ్మకాల కారణంగా లాభం పెరిగిందని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. అలాగే కార్యకలాపాల ద్వారా ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ఆదాయం 16శాతం పెరిగి రూ.11,932 కోట్లకు చేరుకుంది. ప్రీమియం వాహనాలు, ఉత్పత్తి, మెరుగైన విడి భాగాల వ్యాపారం కారణంగా ఆదాయం పెరగడానికి దోహదపడింది. అమ్మకాలపరంగా చూసినట్లయితే కంపెనీ జూన్ 2024 త్రైమాసికంలో 11,02,056 యూనిట్ల వాహనాలను విక్రయించింది. గత యేడాది ఇదే త్రైమాసికంలోవిక్రయించిన10,27,407 యూనిట్లతో పోలిస్తే ఇది 7శాతం వృద్ధిని సాధించింది. వడ్డీ,పన్ను, తరుగుదల ఆదాయం గత యేడాది ఇదేకాలంతో పోలిస్తే 24శాతం పెరిగి రూ.1,954కోట్ల నుంచి రూ.2,415 కోట్లకు చేరుకుంది. ఆరోగ్యకరమైన ఉత్పత్తులు, ఎగుమతి వృద్ధిని సాధించడంతో సంవత్సరానికి రెండంకెల ఆదాయం నమోదు చేసిందని, దేశీయ వ్యాపారం రెండంకెల వృద్ధిలో 9 వరుస త్రైమాసికాన్ని నమోదు చేస్తూ ఊపందుకుందని కంపెనీ తెలిపింది.





## యుఎస్‌ను వీడనున్న క్యాస్పర్‌స్కై

**వాషింగ్టన్, జులై 16:** రష్యాకు చెందిన ప్రముఖ యాంటీ వైరస్ సంస్థ క్యాస్పర్‌స్కై అమెరికాను వీడేందుకు సిద్ధమైంది. ఈ విషయాన్ని సంస్థే ధ్రువీకరించింది. తమ ఉత్పత్తుల విక్రయం, పంపిణీని బైడెన్ కార్యవర్గం బ్యాన్‌చేయడంతో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించింది. దీనిని విషాద కరమైన కఠిన నిర్ణయంగా ఆ సంస్థ వెల్లడించింది. అమెరికా వ్యాపార అవకాశాలు కరవైపోవడంతో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొంది. దాదాపు 20యేళ్ల నుంచి క్యాస్పర్‌స్కై కంపెనీ కార్యకలాపాలు అమెరికాలో జరుగుతున్నాయి. గత నెలలో అమెరికా కామర్స్ సెక్రటరీ గినా రైమాండో మాట్లాడుతూ, ఈ కంపెనీపై రష్యా ప్రభావం అమెరికా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సేవలకు ప్రమాదకరంగా మారిందని వ్యాఖ్యానించారు. అమెరికన్ల వ్యక్తిగత సమాచారం సేకరించే అవకాశం ఉండడంతో తాము చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని రైమాండో వెల్లడించారు. ఈ వ్యాఖ్యలను నాడు క్యాస్పర్‌స్కై కొట్టి పారేసింది. 2024 జులై 20 నుంచి క్యాస్పర్‌స్కై మెల్లగా అమెరికాలో కార్యకలాపాలు తగ్గించుకొంటుంది. అమెరికాలోని ఉద్యోగాలను తగ్గించేస్తుంది' అని ఆ సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. ఇప్పటికే అమెరికాలోని ఆ సంస్థ వెబ్‌సైట్ నుంచి యాంటీ వైరస్, సైబర్ సెక్యూరిటీ టూల్స్ విక్రయాలను నిలిపివేసింది. 'అమెరికా





వాసులు కొనుగోలుకు అందుబాటులో లేవు' అనే మెసేజ్‌ను దానిలో ఉంచింది. మరోవైపు అమెరికా కామర్స్ డిపార్ట్‌మెట్ కూడా ఈ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్లు అందుబాటులో ఉండబోవని పేర్కొంది. విక్రేతలు, పునః విక్రేతలు ఎవరైనా సరే తమ ఆదేశాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించింది. క్యాస్పర్‌స్కైకు 31దేశాల్లో ఆఫీసులు ఉన్నాయి. మాస్కో కేంద్రంగా ఇది పని చేస్తోంది. దీనికి ప్రపంచ వ్యాప్తంగా 40 కోట్ల మంది వినియోగదారులు ఉన్నారు. మొత్తం 200 దేశాల్లోని 2,70,000 కంపెనీలు ఈ సాఫ్ట్‌వేర్ వాడుతున్నాయి.

## జైప్రకాష్ సిమెంట్స్‌పై అదానీ నిఘా!

**న్యూఢిల్లీ, జులై 16:** దేశీయంగా సిమెంట్ పరి శ్రమలో వేగంగా దివాలా చర్యలను ఎదుర్కొం టున్న జైప్రకాష్(జెపి) అసోసియేట్స్‌కు చెందిన జెసి సిమెంట్స్‌ను అదానీ కొనుగోలు చేసే అవ కాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నా రు. అల్ట్రాటెక్ సిమెంట్స్, అదానీ గ్రూప్, దాల్మియా, జెఎస్‌డబ్ల్యూ సిమెంట్ రంగంలో ఇప్పటికే భారీ ప్రణాళికలు అమలుచేస్తున్నాయి. సిమెంట్ తయారీలో అదానీ గ్రూప్, దిగ్గజ కంపెనీలు ఎసిసి, అంబుజాలోని ప్రధాన వాటా ను కొనుగోలు చేసి దేశంలోనే రెండో పెద్ద సంస్థగా నిలిచింది. ఈ పరిశ్రమ అభి వృద్ధిపై అదానీ గ్రూప్ ఎంతో ఆసక్తిగా ఉందని నిపుణులు చెబుతున్నారు. జెపి సిమెంట్స్‌ను కూడా ఆ గ్రూప్ కొనుగోలు చేసే వీలుందని అభిప్రా యం వ్యక్తం చేస్తున్నారు. జెపి సిమెంట్స్ 9 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఒకవేళ ఈ కంపెనీని అదానీ కొను గోలు చేస్తే అదానీ గ్రూప్ సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం పెరిగే అవకాశం ఉంటుంది. జూన్ మొదటి వారంలో జెపి గ్రూప్‌పై దివాలా చట్టం పరంగా చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ నేప థ్యంలో అదానీ గ్రూప్ ప్రణాళికలకు ప్రాధాన్యత ఏర్పడింది. ఐసిఐసిఐ బ్యాంకు దరఖాస్తు చేయడంతో అలహాబాద్‌లోని జాతీయ కంపెనీ చట్ట ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) కోర్టు జెపి అసోసియేట్స్‌పై దివాలాచట్ట ప్రక్రియను ప్రారంభించింది. జెపి గ్రూప్ ఆధ్వర్యంలోని సిమెంట్ ఉత్పత్తికి ఉపయోగపడే లైమ్‌స్టోన్ గనులు, విద్యుత్ ప్లాంటు సహా సంస్థ ఆస్తులను పొందేందుకు అదానీ గ్రూప్ సన్నాహాలు మొదలు పెట్టే వీలున్నట్లు అంచనాలు వ్యక్తమవుతున్నాయి.



అయితే ఇప్పటి వరకూ జెపి ఆస్తుల విక్రయానికి ఎలాంటి ఆదేశాలుమాత్రం జారీ కాలేదని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. 2022, సెప్టెంబర్ 15 వరకు జెపి గ్రూప్ అప్పులు రూ.6,893 కోట్లుగా ఉన్నట్లు తేలింది.

## పేటీఎంకు సెబి హెచ్చరికలు..

**ముంబై, జులై 16:** ఫిన్‌టెక్ సంస్థ పేటీఎంకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి నుంచి హెచ్చరికలు అందాయి. 2021-22లో పేటీఎం పేమెంట్స్‌తో జపిరిన రెండు లావాదేవీలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని ఆరోపించింది. కంపెనీ ఆడిట్ కమిటీ, షేర్‌హోల్డర్ల నుంచి అనుమతి లేకుండానే వాటిని నిర్వహించినట్లు పేర్కొంది. సెబి నుంచి తమకు లేఖ అందినట్లు ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో పేటీఎం వెల్లడించింది. సెబి పేర్కొ న్న రెండు లావాదేవీల మొత్తం రూ.324 కోట్లు, రూ.36 కోట్లు ఉంటుందని అంచనా. ఈ ఉల్లంఘనలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు సెబి స్పష్టం చేసింది. దీనిపై వీలైనంత త్వరగా స్పందించాలని పేటీఎంను ఆదేశించింది. దిద్దుబాటు కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలియచేయాలని పేర్కొంది. సెబి హెచ్చరికలపై పేటీఎం స్పందించింది. తాము నిబంధనలు ఉల్లంఘించలేదని పేర్కొంది. అలాగే సెబి నోటీసుల వల్ల తమ కార్యకలాపాలు, ఆర్థిక వ్యవహారాలపై ఎలాంటి ప్రభావం ఉండబోదని తెలిపింది. సెబి ఇప్పటికే పేటీఎం పేమెంట్స్ బ్యాంకుపై ఆంక్షలు విధించిన విషయం విదితమే. తాజా పరిణామాల నేపథ్యంలో కంపెనీషేరు మంగళవారం నష్టాల్లో ట్రేడయింది.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.